మాఝలై గత వారం రోజుల్లో విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విజయవాడ

: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

5-8-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 185 పేజీలు: 12 వెల: 6.50

**శ్రీకృష్ణుడే మనకు తొలి మధ్యవర్తి: సుప్రీం** 9లో

**అమెరికాలో పెట్టుబడులకు భారతీయులు సై**



## వచ్చే నెల నుంచి
# కొత్త 'బార్ పాలసీ'

### ప్రజా ఆరోగ్యభద్రత లక్ష్యంగా ఈవిధానం రూపొందిస్తున్నాం
### గీత కార్మికులకు 10శాతం షాపులు
### ఐడి లిక్కర్ రహితంగా 20 జిల్లాలు
### ఆబ్కారీశాఖపై సమీక్ష జరిపిన సిఎం చంద్రబాబు

**విజయవాడ, ఆగస్టు 4,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యంపాలసీ అనగానే దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వాలైనా ఆదాయం గురించి చూస్తాయని, తమ ప్రభుత్వం అందుకు భిన్నంగా ఆలోచిస్తుందని సీఎం చంద్రబాబునాయుడు అన్నారు.మద్యం పాలసీ అంటే ఆదాయమే కాదన్నారు.ప్రజలఆరోగ్యమే ముఖ్యమనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని స్పష్టం చేశారు. ఆల్కహాల్ కంటెంట్ తక్కువ ఉన్న మద్యం ద్వారా మద్యం విని యోగదారుల ఆరోగ్యాన్ని చాలా వరకు కాపా డవచ్చు అని సీఎం అన్నారు. మద్యం పాలసీ అంటే ఆదాయం మాత్రమే అని భావించొదని ప్రజల ఆరోగ్యాలు ప్రధానమైన అంశమనే విషయాన్ని కూడాగుర్తుపెట్టుకోవాలని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాణ్యత లేని మద్యం కారణంగా కొన్ని లక్షల కుటుంబాలు నష్టపోయాయన్న విషయాన్ని సీఎం గుర్తు చేశారు. పేదల ఇల్లు, ఒల్లు గుల్ల కాకుండా చూడాల్సి న అవసరం ఉందని సీఎం స్పష్టం చేశారు.

సోమవారం సీఎం చంద్రబాబు సచివాలయంలో ఆబ్కారీ శాఖపై రివ్యూ చేశారు. మంత్రులు కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, అధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. ప్రస్తు తం ఉన్న బార్ పాలసీ గడువుతీరడంతో సెప్టెంబర్ 1నుంచి కొత్త పాలసీ రావాల్సి ఉంది. అధికారులు సీఎంకు కొత్త పాలసీపై ప్రతిపా దనలు వివరించారు. మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన నివేదిక, ప్రతిపా దనల ఆధారంగా కొత్త పాలసీకి రూపకల్పన చేసినట్లు సీఎం తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 840బార్లు ఉన్నాయి. కొత్త పాలసీలో లాటరీ పద్ధతి ద్వారా బార్లకు అనుమతులు ఇస్తారు. 50 వేల లోపు జనాభా ఉంటే రూ.35 లక్షలు, 5 లక్షల లోపు జనాభా ఉంటే రూ.55 లక్షలు, 5 లక్షల పైన జనాభా ఉంటే రూ.75 లక్షల చొప్పున లైసెన్స్ ఫీజు ఏడాదికి పెట్టాలనే సూచన మంత్రివర్గ ఉప సంఘం నుంచి వచ్చింది. కొత్త పాలసీలో అప్లికేషన్ ఫీజ్, లైసెన్స్ ఫీజు ద్వారా రూ.700 కోట్ల ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేశారు. ప్రతి బార్ కు కనీసం 4 అప్లికేషన్లు రావాలనే నిబంధనను పెట్టనున్నారు. బార్ పాలసీలో కూడా గీత కులాలకు 10 శాతం బార్లు దక్కేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. లిక్కర్ షాపుల్లో ఎలా అయితే 10 శాతం వారికి ఇచ్చారో అదే విధంగా బార్లలో కూడా ఆ వర్గాలకు బార్లు కేటాయించనున్నారు.

పొరుగు రాష్ట్రాల పరిధిలో సరిహద్దుల్లో లిక్కర్ సేల్స్ పెరగడానికి గల కారణాలు కూడా అధికారులు సీఎంకు వివరించారు. ఏపీలో రేట్లు తగ్గడం, అన్ని బ్రాండ్లు అందుబాటులో ఉండడం, నాణ్యమైన మద్యం దొరకడంతో మన రాష్ట్రానికి చెందిన మద్యం వినియోగదారులు ఇక్కడే మద్యం కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. దీంతో మన దగ్గర సరిహద్దు ప్రాంతాల్లోని లిక్కర్ షాపుల్లో సేల్స్ పెరగగా,పొరుగు రాష్ట్రాల్లో సేల్స్ తగ్గాయని అధికారులు తెలిపారు. గతంలో మన రాష్ట్రంలో నాణ్యమైన మద్యం లేకపోవడం, అధిక ధరలు, మంచి >>2

## జెఎంఎం అధినేత
# శిబు సోరెన్ కన్నుమూత 5లో



### గత జూన్ నుంచి మూత్రపిండాల వ్యాధితో ఆస్పత్రిలో చికిత్స
### కేంద్రమంత్రి, మూడు సార్లు ముఖ్యమంత్రిగా సేవలు
### లోక్‌సభకు 8 సార్లు ఎంపికైన నేత
### ప్రస్తుత సిఎం హేమంత్ సోరెన్ ఆయన కుమారుడే
### రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ సహా పలువురు ప్రముఖుల ప్రగాఢ సంతాపం



సోరెన్ భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న ప్రధాని మోడీ.. పక్కనే సిఎం హేమంత్ సోరెన్



## 15నుంచే మహిళలకు
# ఉచిత బస్సు
### ఆధార్, ఓటర్, రేషన్ కార్డులను ఐడి ప్రూఫ్‌లుగా చూపించాలి: మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**సచివాలయం,ఆగస్టు 4,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం 'సూపర్ సిక్స్'హామీల్లో భాగంగా మహిళలకు ఇచ్చిన ఉచిత బస్సు ప్రయాణం హామీని ఈనెల 15వ తేదీ నుండి రాష్ట్రంలో అమలుకు శ్రీకారంచుడుతున్నట్లు రాష్ట్ర రవాణా,యువజన,క్రీడా శాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.సోమవారం రాష్ట్ర సచివాలయంలోని ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ పథకం అమల్లో ఎటువంటి లోటుపాట్లు, విమర్శలకు అవకాశం లేకుండా రాష్ట్రంలో అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించడం జరిగిందన్నారు. ఇప్పటికే అమలు >>2



సోమవారం పలు సమస్యలపై మంత్రి నారా లోకేష్‌ను కలిసి వినతి పత్రం అందజేస్తున్న నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

## ఎపిని ఆదర్శ రాష్ట్రం చేయడంలో
# టీచర్లు కీలకం
### ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తానని మంత్రి లోకేష్ హామీ

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ విద్యలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ను మోడల్ స్టేట్ గా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ముఖ్యమైనదని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంత్రి లోకేష్ నివాసంలో మాజీ శాసనమండలి సభ్యులు ఏఎస్ రామకృష్ణ ఆధ్వర్యంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిశారు. ఎంఈవో పోస్టుల్లో జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు కూడా అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలుచేయాలని కోరారు. ఈ మేరకు మంత్రి నారా లోకేష్ కు వినతిపత్రం అందజేశారు. రాజకీయ జోక్యం లేకుండా ఇటీవల ఉపాధ్యాయుల బదిలీలు పూర్తి పారదర్శకంగా జరిగాయని, అదేవిధంగా రాష్ట్రంలో నూతనంగా మోడల్ ప్రైమరీ స్కూళ్లను ఏర్పాటుచేయడంపై ఉపాధ్యాయులు సంతోషంగా ఉన్నారని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. >>2

# చెత్తలేని రాష్ట్రంగా ఎపి
## స్వచ్ఛాంధ్ర కోసం ప్రజల్లో అవగాహన
### అమరావతి నిర్మాణంలో సింగపూర్ సాంకేతిక సహకారం: మంత్రి నారాయణ



స్వచ్ఛనగరాల సాధన కోసం ప్రజల్లో కల్పించాల్సిన అవగాహనపై సోమవారం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి నారాయణ తదితరులు

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని ఈ ఏడాది చివరకల్లా లెగసీ వేస్ట్ ఫ్రీ స్టేట్ గా మారుస్తామని పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. గత ప్రభుత్వం వదిలేసి వెళ్లిపోయిన చెత్తతో పాటు కొత్తగా వచ్చిన 20 లక్షల టన్నుల చెత్తను పూర్తిగా తొలగిస్తామన్నారు. రాష్ట్రంలోని మున్సిపాల్టీల్లో ఘన,ద్రవ వ్యర్థాల నిర్వహణకు కమిషనర్లు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.స్వచ్ఛ నగరాల సాధన కోసం ప్రజల్లో కల్పించాల్సి న అవగాహనపై స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఐఇసీ కెపాసిటీ బిల్డింగ్ పై రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ ను మంత్రి నారాయణ ప్రారంభించారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఆ తర్వాత మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాల్టీల కమిషనర్లు సాలిడ్ వేస్ట్, లిక్విడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి చెత్త రహిత నగరాలుగా మార్చేందుకు మున్సిపల్ కమిషనర్లు కీలక పాత్ర వహించాలని మంత్రి అన్నారు.స్వచ్ఛ భారత్ కింద స్వచ్ఛాంధ్ర సాధనకు అధికారులు,ప్రజలంతా కలిసి పనిచేయాలి ప్రతి నెలా మూడో శనివారం సీఎం చంద్రబాబు స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఏదో ఒక ప్రాంతంలో స్వయంగా పాల్గొంటూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. స్వచ్ఛాంధ్ర సాధనకు ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు వారి ల కావాలి...కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన స్వచ్ఛతా నాలెడ్జ్ పార్టనర్స్ తో కలిసి మున్సిపల్ కమిషనర్లు చర్చించుకుని వాటిని కింది స్థాయిలో అమలుచేసేలా చర్యలు చేపట్టాలి....రాష్ట్రంలోని 5 నగరాలకు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రావడం గర్వకారణంగా ఉంది. అవార్డులు సొందిన మున్సిపాల్టీల అధికారులు,సిబ్బందికి మంత్రి నారాయణ అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో గతప్రభుత్వం 85లక్షల >>2



## నదులు, కాలువలపై
# సరకు రవాణా
### కేరళ తరహాలో టూరిజం అభివృద్ధి

**రాజంపేట, ఆగస్టు4 ప్రభాతవార్త:** రాష్ట్రంలో జలమార్గంలో సరుకు రవాణా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే కేరళలోలాగా కాలువలు,సరస్సుల్లో పర్యాటక టూరిజం >>2

# మరో మూడు రోజులు భారీ వర్షాలు
### అక్కడక్కడా పిడుగులు పడే అవకాశం

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో మరో మూడు రోజుల పాటు ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. ఉత్తర తమిళనాడుకు నైరుతి దిశగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. దీని ప్రభావంతో మూడు రోజులు పల్నాడుతో పాటు రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆయన అన్నారు. వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మూడు రోజుల వాతావరణం పరిస్థితులను గమనిస్తేసోమవారం) అనంతపురం, శ్రీసత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, గుంటూరు, బాపట్ల, కర్నూలు, నంద్యాల, కడప, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు.మంగళవారం పల్నాడు, ప్రకాశం, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. బుధవారం పల్నాడు, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, >>2

## లారీ ఢీకొని
# ముగ్గురు మృతి

**కొమరాడ (పార్వతీపురం మన్యం జిల్లా), ఆగస్టు 4 ప్రభాతవార్త :** పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలంలో ఘోర ప్రమాదం జరిగింది. పార్వతీపురం కూనేరు అంతర్ రాష్ట్ర రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు.కొమరాడ ఎస్సై నీలకంఠం అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం మధ్యాహ్నం మూడున్నర గంటల ప్రాంతంలో కోరిసిల గ్రామం నుంచి గుమడ రైల్వే స్టేషన్‌కు స్కూటీపై ముగ్గురు యువకులు వెళుతుండగా గిరిజన సంక్షేమ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలకు దగ్గర వెనుక నుంచి వస్తున్న లారీ ఢీ కొనడంతో కార్తీక్(21), ఉదయ్ కిరణ్ (19), జగన్ (17) అక్కడక్కడే మృతి చెందారు. కార్తీక్ ఉదయ్ కిరణ్ అన్నదమ్ములు. కార్తీక్ హైదరాబాదులో ఒక ప్రైవేటు కర్మాగారంలో పనిచేస్తున్నాడు. హైదరాబాద్ వెళ్లేందుకు గాను కార్తీక్‌ను రాయగడ గుంటూరు ట్రైన్ ఎక్కించేందుకు అతని తమ్ముడు కిరణ్, వరసకుబావమరిది జగన్ వెళ్లారు. వీరు ముగ్గురు స్కూటీపై వెళ్తుండగా వెనుక నుంచి వచ్చిన లారీ బలంగా ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. దీనిపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నీలకంఠం తెలిపారు.

## ఏడుగురు ఐఎఎస్‌ల బదలీ

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఏడుగురు ఐఎఎస్ అధికారులు ప్రభుత్వం బదిలీ చేసింది.సోమవారం రాత్రి బదిలీలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేసారు. నెల్లూరు జిల్లా కందుకూరు సబ్‌కలెక్టర్‌గా దమీరా హిమవంశీ బదలీఅయ్యారు.మన్యం జిల్లా పాలకొండకు పవార్‌సప్నిల్, ఏలూరు జిల్లా నూజివీడుకు బొల్లిపల్లి వినూత, అన్నమయ్య మదనపల్లికి చల్లా కల్యాణి, రాజంపేటకు భావన బదిలీ అల్లూరి జిల్లా రంపచోడవరంశుభం నొక్వల్, పార్వతీపురం ఆర్ వైశాలి బదిలీ అయ్యారు.వీరంతా ఐఏఎస్‌క్యాడర్ తకలిగిన సబ్‌కలెక్టర్లుగా ఉన్నారు.

# తెలుగు పరిరక్షణలో ఎమ్వీఆర్ మేటి
### దివంగత విద్యామంత్రి మండలి వెంకటకృష్ణారావు శతజయంతి సభలో సిఎం చంద్రబాబు

**విజయవాడ.ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** ఒకప్పుడు విలువలతో కూడిన రాజకీయాలు చూశానని కానీ ప్రస్తుతం రాజకీయాలు చూస్తుంటే బాధేస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.మండలి వెంకట కృష్ణారావు జీవితాంతం సమాజ హితం కోసం శ్రమించారన్నారు.దివి సీమగాంధీగా ఆయనను శ్లాఘిస్తున్నారంటే ఆ వెనుక త్యాగాలు మరువలేనివన్నారు. గాంధీజీ ఆశయాలను తూచా తప్పకుండా ఆచరించిన వ్యక్తి మండల కృష్ణారావు అని ఆయన పేర్కొన్నారు. ఎందరో మహానుభావులకు నిలయం కృష్ణాజిల్లా అని చెప్పారు. సమాజానికి ఎక్కడఇబ్బంది వచ్చినా తనకు వచ్చిన ఇబ్బందిగా భావించి పనిచేసిన వ్యక్తి మండలి వెంకట కృష్ణారావు అని >>2



సోమవారం విజయవాడలో మండలి స్మృతిసంచిక లైట్ హౌస్ ఇన్ ది స్టార్మ్ పుస్తకాన్ని ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు



## దక్షిణ మధ్య రైల్వే ఎజిఎంగా బాధ్యతలు చేపట్టిన సత్యప్రకాష్

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 4,ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్‌గా సత్యప్రకాష్ బాధ్యతలు చేపట్టారు. సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో సత్యప్రకాష్ బాధ్యతలు స్వీకరించారు. ఇండియన్ రైల్వే సర్వీస్ ఆఫ్ ఇంజనీర్స్(ఐ.ఆర్.ఎస్.ఈ) క్యాడర్‌కు చెందిన ఆయన అంతకుముందు దక్షిణ మధ్య రైల్వేలో చీఫ్‌అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (కన్స్ట్రక్షన్స్)గా పనిచేశారు. ఇండియన్ ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐ.ఐ.టి), ఢిల్లీ నుండి సివిల్ ఇంజనీరింగ్‌లో బ్యాచిలర్ ఆఫ్ టెక్నాలజీని కలిగి ఉన్నారు. భారతీయ రైల్వేలలో 35సం॥ల విశిష్ట సేవలో అనేక ముఖ్యమైన పదవులను నిర్వహించారు. డైరెక్టర్/విజిలెన్స్/రైల్వే బోర్డు, ప్రాజెక్టు ఇంచార్జ్/ఐ.ఆర్.సి.ఓ.ఎన్/మలేషియా,డైరెక్టర్/ ట్రాక్/ఆర్.డి.ఎస్.ఓ మొదలైన వాటికలో కీలక బాధ్యతలను నిర్వహించారు. పశ్చిమ రైల్వేలో సురేందర్ నగర్‌లో అసిస్టెంట్ ఇంజనీర్‌గా తన ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన,నార్త్ సెంట్రల్ రైల్వేలో కూడా సేవలందించారు. నిర్వహించిన కొన్ని ఇతర ముఖ్యమైన పదవులలో అలహాబాద్‌లోని సెంట్రల్ ఆర్గనైజేషన్ ఫర్ రైల్వే ఎలక్ట్రిఫికేషన్(కోర్)కు ప్రిన్సిపల్ చీఫ్ ఇంజనీర్‌గా, పూణేలోని ఇండియన్ రైల్వేస్ ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ సివిల్ ఇంజనీరింగ్(ఇరికెన్)కు డీన్‌గా సేవలను అందించారు. సింగపూర్‌లోని ఐ.ఎన్.ఎస్.ఈ.ఎ.డి,మలేషియాలోని ఐ.సి.ఎల్.ఐ.ఎఫ్‌లలో శిక్షణ పొందారు. అలహాబాద్‌లోని సెంట్రల్ ఆర్గనైజేషన్ ఫర్ రైల్వే ఎలక్ట్రిఫికేషన్‌లో ప్రిన్సిపల్ చీఫ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నప్పుడు ప్రతిష్టాత్మక రైల్వే మంత్రి అవార్డు లభించింది. గిర్డర్ వంతెనలపై లాంగ్ వెల్డెడ్ రైల్స్‌పై మూడు సాంకేతిక పత్రాలను ప్రచురించారు.

# చెత్తలేని రాష్ట్రంగా ఏపి

>> టన్నుల చెత్తను వదిలేసి వెళ్లిపోయిందన్నారు మంత్రి నారాయణ..ఈచెత్తనంతా వచ్చే అక్టోబర్ రెండో తేదీ నాటికి పూర్తిగా తొలగిస్తామన్నారు..మరోవైపు కొత్తగా వచ్చిన 20 లక్షల టన్నుల చెత్తను కూడా డిసెంబర్ నాటికి పూర్తిగా తొలగించి లెగసీ వేస్ట్ ఫ్రీ స్టేట్ గా మారుస్తామన్నారు...రాష్ట్రంలోని ప్రతిరోజూ వచ్చే ఘన వ్యర్థాలను వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ లకు తరలిస్తున్నామన్నారు..రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న విశాఖపట్నం,గుంటూరు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌లతో పాటు కొత్తగా కడప, కర్నూలు,నెల్లూరు,రాజమండ్రి,తిరుపతిలో కూడా ప్లాంట్ లు ఏర్పాటుచేస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారుఈ ప్లాంట్‌లన్నీ అందుబాటులోకి వస్తే రాష్ట్రం డంపింగ్‌యార్డ్ రహితంగా మారుతుందన్నారు.అలాగే ద్రవవ్యర్థాల నిర్వహణకోసం సీవరేజి ట్రీట్‌మెంట్ ప్లాంట్లు రెండేళ్లలో ఏర్పాటు చేస్తామన్నారు. అమృత్ పథకం నిధులతో డ్రింకింగ్ వాటర్ పైప్ లైన్లు పూర్తిచేస్తామని చెప్పారు.

**గత ప్రభుత్వ నిర్వాకంతో సింగపూర్ కు ఏపీకి మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి: నారాయణ..**

2014- 19 మధ్య కాలంలో సింగపూర్ లోని మెజారిటీ షేర్ ఉన్న కంపెనీలతో అగ్రిమెంట్ చేసుకున్నామని....గత ప్రభుత్వం ఆ అగ్రిమెంట్ ను రద్దు చేయడంతో పాటు సీఐడీ అధికారులను పంపి విచారణ జరిపించారని అన్నారు..దీంతో ఆ ప్రభుత్వంతో ఏపీకి ఉన్న సంబంధాలు దెబ్బతాన్నాయన్న మంత్రి...తిరిగి ఆ సంబంధాలు పునరుద్ధరించడానికే సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనకు వెళ్లారని అన్నారు...సింగపూర్ ప్రభుత్వాధికారులు ఎంతో పాజిటివ్ గా స్పందించారని అన్నారు.సింగపూర్ ప్రభుత్వానికి సీఎం చంద్రబాబు అంటే ఎంతో గౌరవం ఉందన్నారు...అయితే ప్రపంచ బ్యాంకుతో కలిసి అమరావతికి సహకారం అందించేందుకు సింగపూర్ ప్రభుత్వం ముందుకొచ్చిందన్నారు...అలాగే సింగపూర్ కంపెనీలను విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సుకు రావాలని సీఎం ఆహ్వానించినట్లు తెలిపారు...తర్వాత సింగపూర్ ప్రభుత్వంతో సీఆర్డీఏ కమిషనర్ అధికారికంగా లెటర్ రాసిన తర్వాత సంప్రదింపులు చేస్తారని మంత్రి నారాయణ అన్నారు.

## బనకచర్లపై తెలంగాణ అభ్యంతరాలు సబబుకాదు..

### సముద్రంలో కలిసే నీటిని మాత్రమే మళ్లింపు: మంత్రి ఎన్ఎండి ఫరూక్

**విజయవాడ,ఆగస్టు 4 ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణలోని కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, సమ్మక్క సాగర్, గౌరవెల్లి, సంగమేశ్వర బసవేశ్వర ఎత్తిపోతల ప్రాజెక్టులకు ఎలాంటి అనుమతులూ లేవని వీటిపై ఏపీ ఎప్పుడూ అభ్యంతరాలు పెట్టకున్నా ఏపీ బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణా అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండటం సబబు కాదని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.గోదావరి నీటిని సద్వినియోగం చేసుకునే విషయంలో తెలంగాణాకి ఓ న్యాయం, ఏపీకి ఓ న్యాయమా అని, ద్వంద ప్రమాణాలు ఎంతవరకు సమంజసమన్నది తెలంగాణ ఆలోచించాలని సోమవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి ఫరూక్ పేర్కొన్నారు..గోదావరి నుంచి ఏటా సగటున 3000 టీఎంసీల వరద నీరు సముద్రంలో కలుస్తోందన్నారు. 2025 సీజన్ ఆరంభంలోనే ఇప్పటి వరకూ 813 టీఎంసీల నీరు దిగువన సముద్రంలో కలిసిపోయిందని వెల్లడించారు. ప్రపంచంలోనే 50 లక్షల క్యూసెక్కుల వరద నీరు ప్రవహించే అవకాశం ఉన్న నదిగా గోదావరి విశిష్టమైన ప్రాముఖ్యత కలిగి ఉందన్నారు.గోదావరి నదికి దిగువ రాష్ట్రంగా సముద్రంలో కలిసే నీటిని వినియోగించుకునేందుకు ఏపీ సర్వహక్కులూ కలిగి ఉందని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు. పోలవరం బనకచర్ల లింకు ప్రాజెక్టుతో సముద్రంలోకి వృథాగా కలిసే జలాలను మాత్రమే రాయలసీమకు తరలించాలని ఏపీ ప్రభుత్వం ప్రణాళికకు శ్రీకారం చుట్టిందన్నారు.సాగునీటి అవసరాలకు కూడా ఆ నీటిని వినియోగించుకునే అవకాశం ఉందన్నారు.తెలంగాణా సరిహద్దు తర్వాత భద్రాచలం దిగువన ఆంధ్రప్రదేశ్ భూభాగంలో ఉన్న శబరి, సీలేరు, తాలిపేరు నుంచి పెద్ద ఎత్తున నీటి ప్రవాహాలు ప్రధాన నదిలో కలుస్తున్నాయన్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు.ముఖ్యంగా రుతుపవనాల సీజన్ లో నవంబరు వరకూ 100 రోజుల పాటు డిస్టిబ్యూటరీస్ నుంచి గోదావరిలోకి వరద ప్రవాహాలు కొనసాగుతాయని అన్నారు. ఒడిశా నుంచి శబరీ నది కూనవరం వద్ద గోదావరిలో కలుస్తోందని,సీలేరు, పొట్టేరుల నుంచి శబరి ఉపనదికి వచ్చే ప్రవాహాలు భారీగానే ఉంటాయన్నారు.శబరి నుంచి ఏటా దాదాపు 270 టీఎంసీల నీటి ప్రవాహం గోదావరిలో కలుస్తోందని తెలిపారు.సీలేరు నుంచి వచ్చే వరద నీటి ప్రవాహం కూడా భారీగానే ఉంటుందన్న విషయం తెలిసిందేనని పేర్కొన్నారుగోదావరి నదిపై కాళేశ్వరం ప్రాజెక్టును కట్టుకున్న తెలంగాణా పూర్తిగా ప్రాణహిత నుంచి వచ్చే నీటిని మళ్లించుకుంటోందని మంత్రి ఫరూక్ అన్నారు.కేంద్రం నుంచి ఎలాంటి అనుమతి లేకుండా కాళేశ్వరం, సీతారామ సాగర్, ఇతర ఎత్తిపోతల పథకాల ద్వారా 296 టీఎంసీలను తెలంగాణా తన అవసరాల కోసం తరలించుకుంటోందని మంత్రి విమర్శించారు.గోదావరి నుంచి సముద్రంలోకి వృథాగా కలుస్తున్న నీటిని సద్వినియోగం చేసుకునేందుకే పోలవరంబనకచర్ల లింకు ప్రాజెక్టును ఏపీ ప్రతిపాదించిందని ఈ విషయంపై తెలంగాణ విమర్శలు సరికాదన్నారు. సముద్రంలో కలిసే నీటిని వరద కాలంలో మాత్రమే రోజుకు 2 టీఎంసీల చొప్పు 200 టీఎంసీల వరకూ నీటిని కరవుపీడిత ప్రాంతాలకు తరలిస్తే ఎగువ రాష్ట్రానికి వచ్చే ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు.నీటి వనరుల సద్వినియోగం చేసేందుకు, రాయలసీమ లాంటి కరవు ప్రాంతాల దాహార్తిని, సాగునీటి అవసరాలను తీర్చేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టుపై అనవసరపు రాద్ధాంతం చేస్తున్నారని మంత్రి ఫరూక్ ధ్వజమెత్తారు.లోవర్ రైపేరియన్ రైట్స్ అనేది నదీ జలాల చట్టంలో ఓ ముఖ్యమైన అంశమని దిగువ పరివాహక ప్రాంతాల్లో ఉన్న రాష్ట్రాలకు ప్రత్యేక హక్కులు ఉన్నాయని మంత్రి స్పష్టం చేశారు.సముద్రంలోకి కలిసే 3000 టీఎంసీల నీటిలో 200 టీఎంసీలను మాత్రమే పోలవరం బనకచర్ల ప్రాజెక్టుద్వారా వినియోగించుకోవాలని భావిస్తున్నామని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. జీడబ్ల్యూడిటి అవార్డులోని క్లాజ్ 4 ప్రకారం రాష్ట్రాలకు, గోదావరి నుండి ఇతర రివర్ బేసిన్లకు నీటిని తరలించే హక్కు ఉందని మంత్రి వెల్లడించారు. ఆ ప్రకారమే తెలంగాణ రాష్ట్రం కాలేశ్వరం, సీతారామ లిఫ్టు ప్రాజెక్టులు చేపట్టిందని, కొన్ని అనుమతులు ఈ క్లాజు ప్రకారమే వారికి కేంద్ర జలసంఘం ఇచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్ కూడా ఈ హక్కుతోనే బనకచర్ల ప్రాజెక్టును చేపడుతోందని అన్నారు. తెలంగాణ ప్రాజెక్టులకు సానుకూలమేనని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారని,రెండు తెలుగు రాష్ట్రాల రైతులు, ప్రజలు గోదావరి నీటిని సద్వినియోగం చేసుకోవాలన్నదే చంద్రబాబు లక్ష్యమని మంత్రి ఫరూక్ అన్నారు. నీటి వనరుల్ని వినియోగించుకుని రెండు రాష్ట్రాల ప్రయోజనాలనూ కాపాడుకుందామని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు.

## కర్తవ్యభవన్‌లోకి కేంద్ర ప్రభుత్వ శాఖల తరలింపు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** దేశరాజధాని నగరంలో కేంద్ర మంత్రిత్వశాఖల చిరునామాలు మారిపోతున్నాయి. పాతభవనాలను వదిలేసి కొత్త భవనాల్లోకి మంత్రుల శాఖలు మారుతున్నాయి. కేంద్ర ప్రభుత్వానికి కొత్త సచివాలయం రెడీ అయింది. సెంట్రల్ విస్టాప్రాజెక్టులోభాగంగా టాటాసంస్థ కొత్తపార్లమెంట్‌తోపాటు సచివాలయాన్ని కూడా నిర్మించింది. ఇప్పటికే పార్లమెంట్ ప్రారంబం పూర్తిగా ఆగస్టు 6వ తేదీ కేంద్ర ప్రభుత్వ సచివాలయం కూడా ప్రారంభం అవుతోంది. ఇండియాగేట్‌నుంచి రాష్ట్రపతిభవన్ మధ్యలో ఉన్న కర్తవ్యపథ్‌కుపక్కనే నిర్మించిన సచివాలయానికి కర్తవ్యభవన్‌గా నామకరణంచేసినసంగతి తెలిసిందే. ప్రస్తుతం కేంద్ర మంత్రిత్వశాఖలన్నీ కూడా 1950, 1970లమధ్య నిర్మించిన శాస్త్రిభవన్, కృషిభవన్, ఉద్యోగ్‌భవన్; నిర్మాణ్‌భవన్‌లలో కొనసాగుతున్నాయి. ఈపుడు ఈనిర్మాణాలన్నీ కూడా పాతబడిపోయాయి. కొన్ని భవనాలకు పెచ్చులూడుతున్నాయి. మంత్రులు మంత్రిత్వశాఖలు ఇబ్బందుల్లో కొనసాగుతున్నారు. అక్కడక్కడ వేరువేరుగా భవనాలుండటంతో మంత్రిత్వశాఖలమధ్య సమన్వయం సైతం గందరగోళంగా ఉంది. పైగా పార్కింగ్ సమస్యలుకూడా ఉన్నాయి. మొత్తానికి అన్ని సమస్యలకు చెక్‌పెడుతూ సెంట్రల్ సెక్రటేరియట్‌నిర్మాణం పూర్తిచేసారు.

## హైకోర్టు అదనపు జడ్జిగా జస్టిస్ తుహిన్ కుమార్ ప్రమాణం

**విజయవాడ,ఆగస్టు 4,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ హైకోర్టు అదనపు జడ్జిగా జస్టిస్ తుహిన్ కుమార్ గేదెల ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ తీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రమాణస్వీకారం చేయించారు. తుహిన్ నియామకంతో హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 30కి చేరింది. తుహిన్‌కుమార్ సన్వలం ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా కత్తుల కవిటి గ్రామం. 1994 మార్చి 9న బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా ఆయన పేరు నమోదైంది. 2000-2004 మధ్య హైకోర్టులో ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా సేవలందించారు. 2010-14 మధ్య జీఎంసీ తరపున హైకోర్టులో స్టాండింగ్ కౌన్సిల్‌గా భాధ్యతలు నిర్వర్తించారు. 2016-17లో ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. హైకోర్టు మొదటి కోర్టు హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, ఏపీ బార్ కౌన్సిల్ అధ్యక్షులు ద్వారకానాథ్ రెడ్డి, హైకోర్టు న్యాయ వాదుల సంఘం అధ్యక్షులు కె.చిదంబరం, అదనపు సొలిసిటర్ జనరల్ ధనంజయ అదనపు అడ్వకేట్ జనరల్ పి.సాంబశివ ప్రతాప్,పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీనారాయణ, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ పార్థసారథి, పలువురు ఇతర రిజిస్ట్రార్లు,సీనియర్ న్యాయవాదులు,బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు,ఎపి లీగల్ సర్వీసెస్ అథారిటీ,ఎపి జుడీషియల్ అకాడమీ ప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలుగు పరిరక్షణలో ఎమ్వీఆర్ మేటి

>> తెలిపారు. విద్యశాఖ మంత్రిగా పని చేసే సమయంలో అనేక సంస్కరణలకు మండలి కృష్ణారావు ఆద్యుడని పేర్కొన్నారు. ప్రపంచ తెలుగు మహాసభలను తెలుగు వారికి పరిచయం చేసిన వ్యక్తి కూడా మండల కృష్ణారావేనని పేర్కొన్నారు. సోమవారం విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు శతజయంతి ఉత్సవాలను జ్యోతి ప్రజ్వలనతో ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మండలి వెంకట కృష్ణారావు స్మృతిసంచికగా వెలువరించిన లైట్ హౌస్ ఇన్ ది స్ట్రామ్ పుస్తకాన్ని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. అనంతరం విజయవాడ కేంద్రీయ నియోజకవర్గ శాసనసభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ నేను ఈ కార్యక్రమానికి రావడానికి ఓ ముఖ్య కారణం ఉంది. నేటి తరానికి విలువలతో కూడిన రాజకీయాలు ఎలా ఉంటాయో తెలియాలి. 1978- 1983 మధ్య కాలంలో మండలి వెంకట కృష్ణారావుతో ఎమ్మెల్యేగా కలిసి పనిచేసే అవకాశం నాకు వచ్చింది. విలువలతో కూడిన రాజకీయాలు, సేవాభావంతో పనిచేసిన నాయకత్వాన్ని ఒకప్పుడు చూశాం. ఇప్పుడు పూర్తిగా విలువలు పడిపోయాయి. అడ్డదారుల్లో డబ్బు సంపాదించడమే ధ్యేయంగా ఉంటున్నారు. గాంధీజీ ఆశయాలను తూచా తప్పకుండా పాటించిన మండలి వెంకట కృష్ణారావు మహాత్మునికి నిజమైన వారసుడు అని సీఎం చంద్రబాబు అన్నారు. సాహితీ, సాంస్కృతిక, రాజకీయ, సినీ రంగాలకు ఈ కృష్ణా తీరం వేదిక. దేశానికి మహామహులను అందించిన గడ్డ ఇది. భోగరాజు పట్టాభి సీతారామయ్య, గొట్టిపాటి బ్రహ్మయ్య, చంద్ర రాజేశ్వరావు, కెఎల్ రావు వంటి రాజకీయ ఉద్దండులు ఇక్కడ పుట్టిన వారే. కృష్ణా పత్రిక వ్యవస్థాపకులు ముట్నూరు కృష్ణారావు, ఆంధ్ర పత్రిక కాశీనాథుని నాగేశ్వరరావు, పత్రికా ప్రముఖులు నార్ల వెంకటేశ్వరావు,ఈనాడు రామోజీరావు, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత విశ్వనాథ సత్యనారాయణ, బ్రిటిష్ కాలంలో ఇండియా క్రికెట్ టీం కెప్టెన్ గా ఆడిన సికె నాయుడు ఈ జిల్లాలోనే జన్మించారు. అలాగే సంఘ సంస్కర్త త్రిపురనేని రామస్వామి, జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య, అయ్యదేవర కాళేశ్వరావు, గోరా వంటి మహనీయులు ఈ గడ్డపైనే పుట్టారు. వీరంతా నేటి తరానికి స్ఫూర్తిగా నిలిచారని సీఎం చంద్రబాబు అన్నారు.

**ఉప్పెనను మించిన సాయం** "1977 నవంబర్ 19వ తేదీన దివిసీమలో వచ్చిన ఉప్పెన 12 వేల మంది ప్రాణాలు తీసింది. లక్షల మందిని నిరాశ్రయులను చేసింది. దేశ చరిత్రలోనే ఇలాంటి ఉప్పెన చూడలేదు. నాటి ప్రళయంలో ప్రజలను ఆదుకోవడంతో పాటు, ఆ తరువాత కాలంలో ప్రజలకు కనీస అవసరాలు అందించడంలో వెంకట కృష్ణారావు అందించిన సేవలను సమాజం ఎప్పటికీ మరిపోలేదు. నేను కూడా ముఖ్యమంత్రిగా 1996లో సూపర్ సైక్లోన్ చూశాను. ఆ రోజు ఉభయ గోదావరి జిల్లాలు, అతలాకుతలం అయ్యాయి. విశాఖలో హుద్ హుద్ సమయంలోనైతే పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే వరకూ అక్కడే ఉండి పనిచేశాను.

**మండలి జీవితం పేదలకు అంకితం** మచిలీపట్నం హిందూ కాలేజీలో బీఏ చదివిన కృష్ణారావు విద్యార్థి దశలోనే ఖద్దరు ధరించి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడడమే కాకుండా.. నిరుపేద విద్యార్థులకు సాయం చేసేవారు. 1945లో జిల్లా విద్యార్థి కాంగ్రెస్ కార్య నిర్వాహక కార్యదర్శిగా ఎన్నికయ్యారు. అదే ఏడాది ముంబైలో మహాత్మా గాంధీని కలిశారు. 1948-52 మధ్య కృష్ణా జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడిగా పనిచేశారు. 1952లో నాడు రాయలసీమ కరవులో విరాళాలు సేకరించి సాయం చేశారు. కృష్ణాజిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా పని చేశారు. అంతే కాదు సముద్రపు ఒడ్డునున్న భూమిని సాగులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. దీంట్లో భాగంగా 15 వేల ఎకరాలను సాగులోకి తెచ్చి పేదలకు అందేలా చేశారు.

**తెలుగు భాషాభివృద్ధికి ఎనలేని కృషి:** తెలుగు భాష అభివృద్ధికి మండలి ఎంతో పాటుపడ్డారు. 1957లో ఏప్రిల్లో ప్రథమ ప్రపంచ తెలుగు మహా సభలను హైదరాబాదులో అద్భుతంగా నిర్వహించారు. ప్రపంచ తెలుగు సంఘాల ప్రతినిధులను ఒక వేదిక మీదకు తెచ్చిన ఘనత మండలిదే. **తండ్రి బాటలోనే తనయుడు..** మండలి వెంకట కృష్ణారావు తనయుడు బుద్ధ ప్రసాద్ కూడా తండ్రి అడుగు జాడల్లోనే నడుస్తున్నారు. ఆదర్శవంతమైన రాజకీయాలు చేస్తున్నారు. వివాదాలకు దూరంగా ఉంటూ నిరంతరం నియోజకవర్గ అభివృద్ధి గురించే ఆలోచన చేస్తున్నారు. తండ్రిలాగే తెలుగు భాషోద్యమానికి తన వంతు సేవ చేస్తున్నారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం మా బాధ్యత. దీంతో పాటు నేటి తరానికి విలువలు తెలియాలి. అందుకోసమే గరికపాటి నరసింహారావుని ప్రభుత్వ సలహాదారులు ఉండమని కోరాను. కానీ ఆయన సున్నితంగా తిరస్కరిస్తున్నారు. ఈ సందర్భంగా మరోసారి దీనిపై ఆయన ఆలోచన చేయాలని కోరుతున్నాం. మండలి వెంకట కృష్ణారావు స్ఫూర్తితో మనందరం ముందుకు సాగుదాం అని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రభుత్వ మాజీ విప్ సామినేని ఉదయభాను.,మాజీ డిప్యూటీ స్పీకరు బూరగడ్డ వేదవ్యాస్, ఆధ్యాత్మిక ప్రవచకులు గరికపాటి నరసింహారావు. ప్రభుత్వవిప్ వెంకట్రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు

# లూపిన్ ఫార్మాలో విష వాయువులు లీక్

# ఆరుగురు ఉద్యోగులకు అస్వస్థత

### ప్రమాదం పై సమగ్ర విచారణ జరిపించాలని

### కార్మిక సంఘాల నాయకులు డిమాండ్

**అనకాపల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త :** పరవాడ జెన్ ఫార్మాసిటీలో లుపిన్ ఫార్మాలో సోమవారం తెల్లవారుజామున మూడున్నర గంటలకు పరిశ్రమలో ఒక రకమైన విష వాయువు విడుదల కావడంతో 6 గురు కార్మికులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గత నెల 8వ తేదీన కూడా ఈ పరిశ్రమలో ఒక ప్రమాదం జరిగిఉంది. ఈ పరిశ్రమలో ఘటన జరిగిన కొద్దిరోజుల సమయంలోనే మరో మారు ప్రమాదం జరగడం కంపెనీ ప్రతినిధుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా చెప్పవచ్చు. విషవాయివులు లీక్ అయినప్పుడు ఫార్మా పరిశ్రమంలో పనిచేస్తున్న కార్మికులు ఉద్యోగులకు సరైన భద్రతా పరికరాలు లేకపోవడం వలన ఈ ప్రమాదం సంభవించింది. విష వాయువులు విడుదల కావడంతో ఆరుగురు కార్మికులు అస్వస్థతకి గురికావడం ఆసుపత్రికి తరలించారు. పరిశ్రమలలో సరైన భద్రతా ప్రమాణాలు పాటించడం లేదనే ఈ సంఘటనతో స్పష్టం అయింది. దీనిపై ఇన్స్పెక్టర్ ఫ్యాక్టరీ,రెవెన్యూ, పోలీస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు సమగ్ర విచారణ చేసి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

విష వాయువులు పీల్చి అస్వస్థతకు గురైన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వాళ్లు కోలుకునే వరకు పూర్తిస్థాయి వేతనాలు చెల్లించాలని యాజమాన్యానికి నోటీసులు జారీ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. లుపిన్ ఫార్మాలో విష వాయువులు పీల్చి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులను ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పరామర్శించారు. ప్రాణాలను ఫణంగా పెట్టి వ్యాపారాలు చేస్తే సహించం ప్రాణాలను ఫణంగా పెట్టి వ్యాపారాలు చేస్తే సహించం అని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు స్పష్టం చేశారు. క్షతగాత్రులను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇప్పటికే ఫార్మా యాజమాన్యాలతో సమావేశమై భద్రత చర్యలు తీసుకోవాలని చెప్పాం అని అన్నారు. విచారణ జరుపుతున్నామని, మానవ తప్పిదం వుంటే కఠిన శిక్ష తప్పదని హెచ్చరించారు.

మనుషుల ప్రాణాలు ఫణంగా పెట్టి వ్యాపారం చేసేవాళ్ళను క్షమించేది లేదని అన్నారు. త్వరలో అన్ని ఫార్మా కంపెనీ యజమానులతో సమావేశం పెడతామని, భద్రత చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని గట్టిగా చెబుతామని అన్నారు.



సోమవారం అదనపు జడ్జిగా జస్టిస్ తుహిన్ కుమార్ చేత ప్రమాణం చేయిస్తున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ తీరజ్‌సింగ్ ఠాకూర్

## నదులు, కాలువలపై సరకు రవాణా

>> అభివృద్ధి చేసేందుకు కూడా అవకాశాలు ఉన్నాయని భావించింది. అందుకే ప్రత్యేకంగా ఈ విభాగాన్ని అభివృద్ధి చేసేందుకు ఏపీ ఇంగ్లాండ్ వాటర్ వేస్ అథారిటీ ఏర్పాటు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది ప్రాంతాల్లో జలమార్గం ద్వారా సరుకు రవాణా తో పాటు పర్యాటకులను తీసుకువెళ్లేలా అభివృద్ధి చేసేందుకు ఆసక్తి వ్యక్తీకరణ టెండర్లను సోమవారం జారీ చేసింది. కృష్ణా నదిలో ముక్త్యాల, విజయవాడ, వెంకటపాలెం ఇబ్రహీంపట్నం, రాయపూడి ఇబ్రహీంపట్నం, కృష్ణ కాలువలో కాకినాడ రాజమండ్రి, ఏలూరు కెనాల్ లో రాజమండ్రి విజయవాడ, గోదావరి నదిలో రాజమండ్రి భద్రాచలం, కొమ్మనూరు కాలువలో విజయవాడపెద్దగంజాం, ఉత్తర బకింగ్ హామ్ కాలువలో పెద్దగంజాం తడ మార్గంలో అటు సరకు రవాణా, ఇటు ప్రయాణికులను పర్యాటకంగా తీసుకువెళ్లేలా రెండు వేరువేరు ప్రాజెక్టులను సిద్ధం చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఏపీ ఇన్లాండ్ వాటర్ వేస్ అథారిటీ సిఇఓ ఆసక్తి వ్యక్తీకరణ ఆహ్వానించారు.

# టీచర్లు కీలకం

>> ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు చర్చల ద్వారా పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఎవరూ ఆందోళన పడాల్సిన పనిలేదన్నారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, ఇకపై ఆయా జిల్లాల్లో జరిగే క్లస్టర్ సమావేశాలకు తప్పనిసరిగా హాజరవుతానని చెప్పారు. విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలతో పాటు నైతిక విలువలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు. ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులుగా ఉండాలని, అంకితభావంతో పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోండూరు శ్రీనివాసరాజు, బొనిగెల హైమా రావు, రాష్ట్ర క్రమశిక్షణా సంఘం ఛైర్మన్ చెరుకూరి సుభాష్ చంద్రబోస్, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి జె.శ్రీనివాసరావు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎమ్.రెడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మరో మూడు రోజులు భారీ వర్షాలు

>> అల్లూరి సీతారామరాజు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆయన వివరించారు.

## 18 పట్టణాభివృద్ధి సంస్థల్లో 92,323 చదరపు కిలోమీటర్లకు మాస్టర్‌ప్లాను

**విజయవాడ,ఆగస్టు 4,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో 18 పట్టణాభివృద్ధి సంస్థల్లో మాస్టర్ ప్లాను రూపకల్పనకు ప్రభుత్వం నిర్ణయించింది. ఎపిసిఆర్‌డిఎ, విఎంఆర్‌డిఎ, వికెపిసిఐఆర్ ప్రాంతాలను దీన్నుండి మినహాయించారు. దీనిపై పట్టణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి సురేష్‌కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్‌ను దీనికి నోడల్ అధికారిగా నియమించారు. ప్రస్తుతం పట్టణాభివృద్ధి సంస్థలు ఉన్నప్పటికీ వాటి పరిధిలో జోన్ ప్లానింగ్, రెగ్యులేటరీ విధి విధానాలకు సంబంధించిన మాస్టర్‌ప్లాను లేదు. దీంతో 18 అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల పరిధిలోని 92,323 (2,30,80,750 ఎకరాలు) చదరపు కిలోమీటర్లకు ప్రతిపాదిత, మాస్టర్‌ప్లాను రూపొందించనున్నారు. రాష్ట్రంలో పట్టణాభివృద్ధి పేరుతో అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలు ఏర్పాటుచేశారు. వాటిల్లోకి పట్టణాల చుట్టుపక్కల గ్రామాలను విలీనం చేశారు. అయితే పట్టణాలకు మినహా మిగిలిన ప్రాంతాలకు మాస్టర్‌ప్లాను లేదు. ప్రతిపాదిత ప్లాను కూడా రూపొందించలేదు. దీంతో పన్నుల రూపంలో వచ్చే ఆదాయం తక్కువగా ఉంటోంది. మాస్టర్‌ప్లాను రూపకల్పనతో పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలో ఉన్న గ్రామాల్లోనూ ఇక ప్లాను ఆధారంగా నిర్మాణాలు జరగాల్సి ఉంటుంది. దీని ఆస్తి, ఇతర పన్నుల రూపంలోనూ, నిర్మాణ ఛార్జీల రూపంలోనూ ఆయా సంస్థలకు ఆదాయం పెరుగుతుంది. భూముల విలువల్లోనూ మార్పులు జరుగుతాయి.ఈ నేపథ్యంలో వీలైనంత త్వరగా మాస్టర్ ప్లాను రూపకల్పన చేయాలని నిర్ణయించారు.

# 15నుంచే మహిళలకు ఉచిత బస్సు

>> చేస్తున్న కర్ణాటక,తమిళనాడు,తెలంగాణా రాష్ట్రాల్లో అమలు తీరును పరిశీలించేందుకు ముగ్గురు మంత్రులతో కూడిన బృందం ఆయా రాష్ట్రాల్లో పర్యటించి సమగ్ర నివేదిక ప్రభుత్వానికి అందజేయడం జరిగిందన్నారు.6వ తేదన జరిగే క్యాబినెట్ సమావేశంలో దీనికి ఆమోదముద్ర లభించనుందని మంత్రి తెలిపారు. ఈ పథకం క్రింద రాష్ట్రానికి చెందిన మహిళలు,ట్రాన్స్‌జెండర్లు ఎక్కడి నుండి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకాశాన్ని కల్పించడం జరిగిందన్నారు.పల్లెవెలుగు,అల్ట్రా పల్లె వెలుగు,సిటి ఆర్డినరీ,ఎక్స్ ప్రెస్,మెట్రో ఎక్స్‌ప్రెస్ లలో ప్రయాణించేందుకు అవకాశం కల్పించడం జరిగిందని,అయితే ఆధార్.ఓటర్,రేషన్‌కార్డులను ఐడి ప్రూఫులుగా చూపించాల్సి ఉంటుందన్నారు.రాష్ట్రంలో ఉన్న బస్సుల్లో 74శాతం బస్సులు అంటే 6,700బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు అవకాశం కల్పించడం జరిగిందన్నారు.తద్వారా ఏడాదికి దాదాపు రూ.1,950కోట్ల వ్యయం అవుతుందన్నారు.ఈ ఏడాది అదనంగా 3వేల విద్యుత్ బస్సుల కొనుగోలుకు చర్యలు చేపట్టడం జరిగిందని,వచ్చే రెండేళ్ళలో మరో 1,400ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. డిమాండుకు తగ్గట్లుగా డ్రైవర్లు, మెకానికల నియామకాలను కూడా చేపడతామన్నారు.

## కొత్త 'బార్‌పాలసీ'

>> బ్రాండ్లు దొరక్క పోవడం వల్ల పొరుగు రాష్ట్రాలకు వెళ్లి మద్యం తాగేవాళ్లని గుర్తు చేశారు. మరోవైపు దీన్ని సొమ్ము చేసుకోవడానికి అక్రమంగా ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తెచ్చే వాళ్లని ఇప్పుడుఆసమస్య లేకుండా పోయిందని అధికారులు చెప్పారు. అయితే ఇప్పుడు 12 జిల్లాల్లో పూర్తి స్థాయిలో ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటించామని, ఈ నెలలో మరో 8 జిల్లాలను ఇల్లిసిట్లీ డిస్టిల్డ్ లిక్కర్ (ఐడి లిక్కర్) ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామని చెప్పారు. సెప్టెంబర్ నాటికి మిగిలిన 6 జిల్లాలను కూడా ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామని అధికారులు సీఎంకు తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 05-08-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
ఏకాదశి మ.1.09
జ్యేష్ఠ ఉ.11.20
వర్జ్యం రా.12.23-2.06
దు.ఉ.8.24-9.15, 2) రా.11.47-12.38
శుభసమయం:ఉ.6.45-7.15
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. బంధువులనుండి శుభవార్తలు.

**వృషభం :** చేపట్టిన పనులు సాఫీగా పూర్తిచేస్తారు. ఆర్థికలావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**మిథునం:**ఎంతటివారినైనా మాటల చాతుర్యంతో ఆకట్టుకుని పనులు పూర్తిచేస్తారు.

**కర్కాటకం:**గృహనిర్మాణ ఆలోచనలు సాగిస్తారు. సాంకేతిక పరిశోధన విషయంపై దృష్టి సారిస్తారు.

**సింహం:** ఋణాలు తీరుస్తారు. నూతన పెట్టుబడులకు తగిన సమయం. వాహనాల విషయంలో మెలుకువను పాటించండి.

**కన్య :** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. అప్రయత్న కార్యసిద్ధి.

**తుల :**పలుకుబడి హోదాలో ఉన్న వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. వస్తువులు కొనుగోలుచేస్తారు.

**వృశ్చికం:** ఇతరులకు సైతం మీరు సహాయం అందిస్తారు. బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తిస్తారు.

**ధనుస్సు:** అందరిలోనూ ప్రత్యేకాకర్షణగా నిలుస్తారు. నూతన కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా పూర్తిచేస్తారు.

**మకరం:** సమస్యల నుండి బయట పడతారు. భూములకు సంబంధించి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**కుంభం:** వ్యాపారాలలో అభివృద్ధిని సాధిస్తారు. ఆరోగ్యంపట్ల మెలుకువ అవసరం.

**మీనం :** రాజకీయ రంగాలలోని వారికి విదేశీ పర్యటనలు. విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలుచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# జైళ్ల ఆధునీకరణ దిశగా కీలక నిర్ణయాలు

హోంమంత్రి అనిత జైళ్లశాఖపై సమీక్ష.. సిసి కెమెరాల ఏర్పాటు పటిష్ఠ నిఘా..



జైళ్లశాఖపై సమీక్షిస్తున్న హోంమంత్రి అనిత

**విజయవాడ ఆగస్ట్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో జైళ్ల ఆధునీకరణ, ఖైదీల సంక్షేమం దిశలో కీలక చర్యలు తీసుకుంటున్నామని హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు.రాష్ట్ర సచివాలయంలో హోం మంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన జైళ్లశాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా జైళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటు, సత్ప్రవర్తన కలిగిన ఖైదీల విడుదల, మౌలిక వసతుల కల్పన, పోస్టుల భర్తీ తదితర అంశాలపై సమగ్ర చర్చించారు. హోం మంత్రి అనిత మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే జైళ్లశాఖలో అనేక సంస్కరణలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలోని 122 జైళ్లకు అవసరమైన వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని వెల్లడించారు జైళ్లశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెలతా మన్నారు. ఇప్పటికే ఇద్దరు డిప్యూటీ సూపరింటెండెంట్లు నియమితులైనట్లు, మరో వ్యక్తిని నియమించే ప్రక్రియ కొనసాగుతోందని, 2025 జాబ్ కేలండర్‌లో మరికొ పోస్టు భర్తీకి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కడప సెంట్రల్ జైల్లో ఫ్యాక్టరీ బ్యారక్ విజయనగరం బోర్స్టల్ స్కూల్లో లివింగ్ బ్యారక్ రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో ఒక్కో బ్లాక్‌లో 120 ఖైదీల సామర్థ్యం గల రెండు కొత్త బ్లాక్‌లు నెల్లూరు పరిధిలో జైలు వార్డర్లకు 36 క్వార్టర్లు, రూ.1.16 కోట్లతో అనంతపురం అగ్రికల్చర్ కాలనీలో డిప్యూటీ జైలర్ల భవనాల నిర్మాణం, కడప సెంట్రల్ జైల్లో ఎలక్ట్రికల్ వసతులు చేపట్టినట్లు తెలిపారు.విస్తరణ పనులకు రూ.101కోట్లు అవసరమన్నారు.ఇప్పటివరకు రూ.54 కోట్లు విడు దల.. రాజ మహేంద్ర వరం, విశాఖపట్నం, రేపల్లె, కడప ప్రత్యేక మహిళా జైళ్లలో విస్తరణ పనుల కోసం రూ.101 కోట్లు అవసరం ఉందని, ఇప్పటికే రూ.54 కోట్లు విడుదల చేసినట్లు మంత్రి వెల్లడించారు వాల్మీకిపురం కొత్త సబ్ జైల్ పూర్తికి రూ.2.10 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. కోస్తాంధ్ర, గుంటూరు, కడప రేంజ్‌లలోని సెంట్రల్ జైళ్లలో మొత్తం 1740 సీసీ కెమెరాల ద్వారా పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అధికారుల కోసం 12 వాహనాలు, బెటాలియన్ల వద్ద గస్తీ కోసం 25 టూ వీలర్లు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. పెరోల్ నిబంధనలు, క్షమాభిక్ష నియమాలపై సమీక్షలో చర్చించారు. పెరోల్ కూడా ఆన్ లైన్ చేసేదిశగా చర్చించారు. ముఖ్యంగా, ఖైదీలకు మంచి వసతులు కల్పించడం, జైళ్లను సమర్థంగా నిర్వహించడం, భద్రతా ప్రమాణాలు పెంపొందించడం ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యమని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు.

# తిరుమల సమాచారం

## పవిత్రోత్సవాలకు అంకురార్పణ



**తిరుమల,ఆగస్ట్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తెలిసీ తెలియకో భక్తులు, ఆలయ సిబ్బందిచేత కలిగే దోషాల వల్ల ఆలయ పవిత్రతకు ఎటువంటి భంగం వాటిల్లకుండా జరిపించే పవిత్రోత్సవాలకు సోమవారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. ఆలయ అర్చకులు, అధికారులు సాయంత్రం విశ్వక్సేనులతో కలసి ఆలయానికి నైరుతిమూల ఉన్న వసంతోత్సవ మండపంలో ఈ అంకురార్పణ నిర్వహించారు. నేటినుండి మూడురోజులు పవిత్రోత్సవాలు అత్యంత శాస్త్రోక్తంగా జరిపిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## టిటిడి ఆలయాలకు చేరిన సౌభాగ్యం పూజాసామాగ్రి

### - 8న వరలక్ష్మీవ్రతంరోజు మహిళలకు పంపిణీ

**తిరుమల,ఆగస్ట్ 4ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రావణమాసంలో పవిత్ర మైన వరలక్ష్మీపర్వదినాన్ని "సౌభాగ్యం"పేరుతో మహిళలకు సారె అందించేందుకు టిటిడి ఏర్పాట్లు చేసింది. ఇందులో భాగంగా సౌభాగ్యవతులకు గాజులు, పసుపు, కుంకుమ, కంకణాలు, పసుపుదారాలు, అక్షింతలు, పుస్తకప్రసాదాలను తిరుపతి పరిపాలన భవనం నుండి టిటిడి పరిధిలోని తెలుగురాష్ట్రాల్లోని 51 ఆలయాలకు సోమవారం పంపించారు. వరలక్ష్మీవ్రతం సందర్భంగా టిటిడి,హిందూ ధర్మప్రచారపరిషత్ సంయుక్తంగా సౌభాగ్యం నిర్వహిస్తోంది. వీటిని ఓ దాత సహకారంతో టిటిడికి విరాళంగా అందించారు. అన్ని ఆలయాల్లో అధికారులు ఇందుకు ఏర్పాట్లుచేస్తున్నారు.

## భక్తులకు మెరుగైన సౌకర్యాలు - శ్రీవారి దర్శనంతో అంతా సుభిక్షం - ఒడిశా, కర్ణాటక గవర్నర్లు

**తిరుమల,ఆగస్ట్ 4ప్రభాతవార్తప్రతినిధి:** సామాన్యభక్తులకు తిరుమలలో మెరుగైన సౌకర్యాలు కల్పించారని, స్వామివారి దర్శనం కూడా సులభతరం చేసి సంతృప్తికరంగా చేయిస్తున్నారని కర్నాటకరాష్ట్ర గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్, ఒడిశ్శా గవర్నర్ కంభంపాటి హరిబాబు తెలిపారు. శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటే అంతా సుభిక్షంగా ఉంటుందని, అందరికీ మంచి జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల ప్రారంభసమయంలో కుటుంబసభ్యులతో కలసి ఆలయం వద్దకు చేరుకున్న ఇరురాష్ట్రాల గవర్నర్లకు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం స్వాగతం పలికారు. ఆలయ అధికారులు స్వామివారం దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు వసతికల్పన ఒఎస్‌డి సత్రానాయక్ శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అన్నప్రసాదం రుచి నాణ్యతపై భక్తులు సంతోషం

**తిరుమల,ఆగస్ట్ 4ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వస్తున్న భక్తులకు ఆకలి అనేది తెలియకుండా రుచిగా శుచిగా అన్నప్రసాదాలు అందిస్తున్న ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్‌కు టిటిడి ఇఒ జె.శ్యామలరావు తనవంతుగా విరాళాలిచ్చారు. దాతగా మారిన ఇఒ తన చరవాణినుండి కియోస్క్‌ద్వారా విరాళం ఇచ్చి మిగిలిన దాతలకు స్ఫూర్తిగా నిలిచారు. సోమవారం మధ్యాహ్నం టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, అన్నప్రసాదం డిప్యూటీ ఇఒ రాజేంద్రతో కలసి అన్న ప్రసాద భవనాన్ని తనిఖీ చేశారు.

## మహిళల ఉచిత బస్సు ప్రయాణంపై నేడు ఆర్టీసి ఉద్యోగసంఘాలతో యాజమాన్యం సమావేశం

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ నెల 15 నుంచి ఆర్‌టిసిలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించనున్న నేపథ్యంలో ఈ నెల 5న విజయవాడ ఆర్‌టిసి భవన్‌లో ఎమ్‌డి ద్వారకా తిరుమలరావు నేతృత్వంలో ఆర్‌టిసి ఉద్యోగ సంఘాలతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ మేరకు ఆర్‌టిసి అధికారులు ఉద్యోగ సంఘాలకు సమాచారాన్ని అందించారు. ఈ సమావేశానికి ఒక్కో సంఘం నుంచి ఇద్దరు సభ్యులు హాజరుకావాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉచిత బస్సు ప్రయాణం, డ్రైవర్లు, కండక్టర్లు, టిమ్ ఆపరేటింగ్, టిమ్ ఛార్జింగ్, బస్సుల్లో సిట్టింగ్, బస్సుల నిర్వహణ, ప్రయాణికులతో ఎలా వ్యవహరించాలి? సిబ్బంది కొరతను ఎలా అధిగమించాలనే అంశాలపై ఆర్‌టిసి ఉద్యోగ సంఘాలతో ఆర్‌టిసి యాజమాన్యం చర్చించనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఆర్‌టిసి పాలకవర్గం, ఉన్నతాధికారులు జిల్లాలు, జోన్‌లు వారీ పర్యటించారు. పర్యటనల నేపథ్యంలో ఆయా జిల్లాల నుంచి సేకరించిన సమాచారంతో పాటు ఆర్‌టిసి ఉద్యోగ సంఘాల సూచనలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ముందుకు వెళ్లనున్నట్లు సమాచారం.

## సామాజిక జీవనంలో సమస్యలను స్వయంగా అనుభవించిన వారు చెక్కుచెదరని పోరుసాగిస్తారు

### సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులు



**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక జీవనంలో సమస్యలను స్వయంగా అనుభవించిన వారు,వాటిని నిర్మూలించే దిశలో చెక్కుచెదరని పోరుసాగిస్తారని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు.ప్రజా ఉద్యమాల్లో ముందుండి ప్రజల కోసం అలసట లేకుండా పోరాడిన యోధుడు విఎస్ అచ్యుతానందన్ ప్రజల మనిషి అని అన్నారు.. సిపిఎం అగ్రనేత, కేరళ మాజీ ముఖ్యమంత్రి విఎస్ అచ్యుతానందన్ సంస్మరణ సభ సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యాన విజయవాడలోని ఎంబి విజ్ఞాన కేంద్రంలో గత రాత్రి పొద్దుపోయే వరకు జరిగింది. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాస రావు అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో రాఘవులు మాట్లాడారు. అచ్యుతానందన్ 99 ఏళ్లపాటు కమ్యూనిస్టు ఉద్యమంలో చురుగ్గా, క్రియాశీలకంగా, ఉద్యమకారునిగా, పోరాట యోధుడిగా జీవించారని తెలిపారు. పట్టుదల, క్రమశిక్షణతో ప్రజలను అంటిపెట్టుకొని ఉన్నారని చెప్పారు. చిన్న అవకాశం దొరికినా, శక్తి కొంచెమే ఉన్నా ప్రజల కోసం పోరాటం చేశారని తెలిపారు. వర్గదృక్పథాన్ని ఆయన ఎప్పుడూ వదిలిపెట్ట లేదని, కష్టజీవుల పక్షాన నిలబడ్డారని చెప్పారు. పోరాట యోధత్వం ఆయన జీవితంలో మిళితమైం దన్నారు. కేరళలోనే అసాధారమైన అభిమానం చూరగొన్న వ్యక్తి అని కొనియాడారు. ప్రజల మనస్సు, హృదయాల్లో గాఢంగా నాటుకు పోయారని చెప్పారు. పరిపాలన సంస్కరణల కమిషన్‌కు ఛైర్మన్‌గా పనిచేసిన ఆయన ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతిని అరికట్టేందుకు అనేక ప్రతిపాదనలు చేశారని వివరించారు. నమ్మిన సిద్ధాంతాన్ని, అనుకున్న విషయాన్ని ఎప్పుడూ వదిలిపెట్టలేదన్నారు. ప్రతి అంశాన్ని ప్రజల ముందే ఉంచి వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవడంతోపాటు వారిని అందులో భాగస్వాములను చేశారని వివరించారు. దేశంలో జాతీయోద్యమం వల్ల అభ్యుదయ, సెక్యులర్, ప్రజాస్వామిక, సమానత్వ భావాలు ప్రజల్లో నాటుకు పోయాయని తెలిపారు. కానీ 1990 తరువాత ఈ భావాలకు చిల్లుపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. మతతత్వం, నిరంకుశత్వ భావాలు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం తన పెత్తనం కోసం రాష్ట్రాలకు హక్కులు లేకుండా చేసేందుకు ఫెడరలిజానికి తూట్లు పొడుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రంప్ వైఖరి చూస్తుంటే బ్రిటీష్ వాళ్లు దేశంలోకి మళ్లీ వస్తున్నారా అనే పరిస్థితి నెలకొందన్నారు. బీహార్‌లో 65 లక్షల ఓటర్లను తీసేశారని, ఇదే పరిస్థితి అన్ని రాష్ట్రాలకు వచ్చే అవకాశం ఉందన్నారు. విఎస్ లాంటి వ్యక్తిత్వం కలిగిన వాళ్లు ప్రస్తుత పరిస్థితుల్లో చాలా అవసరం అని ఆకాంక్షించారు. ఆయన చూపిన పోరాటం, తెగువ, త్యాగం, స్ఫూర్తి ఒరవడిని రాజీలేకుండా ఉద్యమాలను నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.

## పాపవినాశనం తరహాలో 'తుంబురుతీర్థం' పుణ్యస్నానాలకు త్వరలో అనుమతి!



**తిరుమల,ఆగస్ట్ 4ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం కొండల్లో వెలసిన కలియుగవైకుంఠం తిరుమల పవిత్రపుణ్యక్షేత్రంలో మూడున్నరకోట్ల పుణ్య తీర్థాల్లో తుంబురుతీర్థం పుణ్యస్నానాలకు సాధారణ రోజుల్లోనూ భక్తులను అనుమతించే విషయంపై చర్చ మొదలైంది. ఈ పుణ్యతీర్థం తిరుమల రిజర్వ్‌ఫారెస్ట్ పరిధిలో ఉండటంతో సాధారణ రోజుల్లో భక్తులను అనుమతించడం లేదు. సప్తగిరులపై ప్రకృతి సిద్దంగా వెలసిన తీర్థాలలో ఏడుతీర్థాలు అత్యంత పవిత్రమైనవిగా ధర్మ,జ్ఞాన, భక్తి,వైరాగ్య ముక్తి ప్రదాయాన్ని కలిగిస్తాయని ప్రగాఢ విశ్వాసం. శ్రీవారి పుష్కరిణి, రామకృష్ణతీర్థం, ఆకాశగంగ, పాపవినాశనం, కుమారధార, తుంబురుతీర్థం, పాండవతీర్థం ఈ పుణ్యతీర్థాల్లో ఏడాదికోసారి మాత్రమే కొన్ని పుణ్యఘడియలు ప్రవేశిస్తాయి. ఈ సమయాల్లో ఆయా తీర్థాల్లో ముక్కోటి ఉత్సవాలు నిర్వహించి ,భక్తులు స్నానాలాచరించేలా టిటిడి అధికారులు ఏర్పాట్లు చేస్తారు. తుంబురుతీర్థంలో స్నానమాచరిస్తే సకల పాపాలు తొలగి ముక్తికలుగుతుందని భక్తుల విశ్వాసం. ఇదే ప్రగాఢనమ్మకంతో తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అటవీశాఖ అధికారులతో కలసి ఆదివారం తుంబురుతీర్థం పర్యటించారు. ఈ తీర్థంలో ఉన్న సదుపాయాలు, సాధారణ రోజుల్లోనూ భక్తులను అనుమతించి పుణ్యస్నానాలాచరించేలా చూస్తే ఎలా ఉంటుందనే కోణంలో ఆరా తీశారు. తుంబురుతీర్థ ముక్కోటి మార్చి,ఏప్రిల్ నెలల్లో పాల్గుణ పౌర్ణమి, చైత్ర పౌర్ణమి రోజుల్లోమాత్రమే అనుమతించడం వల్ల చాలామంది భక్తులు తుంబుతీర్థంను సందర్శించలేకపోతున్నారని తెలుసుకున్నారు.

ఆ రెండుప్రత్యేక రోజుల్లో సుమారుగా 25వేల మంది వరకు భక్తులు ఈ తీర్థంలో పవిత్ర స్నానాలాచరిస్తారు. రిజర్వు ఫారెస్ట్‌లో ఉండటంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా టిటిడి పెద్దఎత్తున ఏర్పాట్లుచేస్తుంది. నిరంతరాయంగా అన్న ప్రసాదాలు, మజ్జిగ,తాగునీరు, వైద్య శిబిరాలు వంటివి సౌకర్యాలు కల్పిస్తారు.

## రాష్ట్రంలో విద్వేషాలు ప్రబలకుండా చూడాలి

**తిరుమల,ఆగస్ట్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 2047 విజన్ దిశగా పథకం ప్రకారం ముందుకు వెళుతోందని, ఇందుకు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకు అన్ని విధాలా శక్తిసామర్థ్యాలు ప్రసాదించాలని ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు రాష్ట్రసమాచార గృహనిర్మాణశాఖల మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా కూడా విద్వేషాలు ప్రబలకుండా చూడాలని, ఎవరైనా విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేసినా అటువంటి ప్రయత్నాలను భగవంతుడు అణగదొక్కేలా వుండాలని కోరుకున్నానన్నారు.

## నవ వధువు, శ్రీ చైతన్య లెక్చరర్ ఆత్మహత్య

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** కుటుంబ కలహాల కారణంగా నవ వధువు ఆత్మహత్య చేసుకున్న ఘటన కృష్ణాజిల్లాలో చోటు చేసుకుంది. వివాహం జరిగిన ఐదు నెలలకే తమ బిడ్డ చనిపోవడంతో వధువు కుటుంబ సభ్యులుకన్నీటి పర్యంటమవుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.వివరాల ప్రకారం...ఉయ్యూరుకు చెందిన వద్రే శ్రీవిద్యతో అరుణ్‌కుమార్ వివాహం జరిగింది. ఐదు నెలల క్రితమే ఘనంగా వీరి పెళ్ళి వేడుక జరిగింది. శ్రీవిద్య(24) ఉయ్యూరు లోని శ్రీ చైతన్య కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తోంది. అరుణ్‌కుమార్ కలవపాముల గ్రామంలో విలేజ్ సర్వేయర్‌గా ఉన్నారు. అయితే వీరికి వివాహం జరిగిన నాటి నుంచే అత్తారింట్లో కుటుంబ కలహాలు జరుగుతున్నాయి. ఈ కారణంగా ఆమె...ఆదివారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనపై సమాచారం అందడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆమె మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ఉయ్యూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు చెప్పారు. ఇక,వివాహం జరిగిన ఐదు నెలలకే ఇలా తమ కూతురు చనిపోవడంతో కుటుంబ సభ్యులు...కన్నీటి పర్యంతమవుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో పీలేరు మాజీ సర్పంచ్, అతని సోదరుడు మృతి

**పీలేరు ఆగస్టు 4 ప్రభాతవార్త :** తమిళనాడులో జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో పీలేరు మాజీ సర్పంచ్ ఏఎస్ హుమయూన్, అతని సోదరుడు షాజహాన్ మృతి చెందారు. ఇదే ప్రమాదంలో మాజీ సర్పంచ్ కుమారుడు హబీబ్ బాష తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బంధువుల కథనం మేరకు సోమవారం జరిగిన ఘటనా వివరాలు ఎలా ఉన్నాయి. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ సర్పంచ్ హుమయూన్ వైద్యం కోసం సోమవారం తెల్లవారుజామున పీలేరు నుంచి కారులో చెన్నైకు బయలుదేరారని తెలిసింది. వీరి వాహనం తిరుపతి చెన్నై రహదారిలోని తిరువళ్లూరు జిల్లా, తిరుత్తణి సమీపంలోని ఆర్కాడ్ కుప్పం దగ్గర రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని ఢీకొన్నట్లు సమాచారం. ఈ ఘటనలో కారు ముందు పదం నుజ్జు నుజ్జు అయ్యిందని, కారులో ప్రయాణిస్తున్న మాజీ సర్పంచ్ సోదరుడు షాజహాన్ ఘటనా స్థలంలోనే మృతి చెందాడిని, తీవ్రంగా గాయపడిన మాజీ సర్పంచ్, ఆయన కుమారుడిని అంబులెన్స్‌లో తిరుత్తణి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. చికిత్స పొందుతూ హుమయూన్ మృతి చెందారు. హబీబ్ కు ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం చెన్నై అపోలో ఆసుపత్రికి తరలించినట్లు తెలియవచ్చింది. హుమయూన్, షాజహాన్ సోదరుల మృతదేహాలకు పంచనామా నిర్వహించి బంధువులకు అప్పగించినట్లు సమాచారం. ప్రమాదం జరిగిన సంఘటన పీలేరు పట్టణంలో దావానలంలా అల్లుకుంది. మృతుల పూర్తి సమాచారం సమయానికి అందకపోవడంతో పట్టణంలో రకరకాల పుకార్లు షికార్లు చేశాయి. ఆ ఘటనలో ఐదుగురు వ్యక్తులు మృతి చెందినట్లుగా కూడా జోరుగా ప్రచారం సాగింది. పీలేరు మేజర్ గ్రామ పంచాయతీకి హుమాయూన్ 2001, 2010లో రెండు పర్యాయాలు సర్పంచ్ గాను, ఒక పర్యాయం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులుగా, సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శిగా కూడా పనిచేశారు. ఇతనికి భార్య, ముగ్గురు కుమారులు, కోడళ్ళు ఉన్నారు.


BEFORE DEBTS RECOVERY TRIBUNAL ( DRT-2)
1st Floor, Triveni complex Abids, Hyderabad 500001

Case No. O.A. No. 521/2025
Summons under sub section (4) of Section 19 of the Act, read with sub- Rule (2A) of rule 5 Of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993
KARNATAKA BANK Ltd.,
Vs
Smt. TELAPOLU VYDEHI AND ANOTHER

To,1.Smt. TELAPOLU VYDEHI, W/o. Late.Telapolu Ram Prasad, aged about 53 years, Occ: Business, R/o. 76-8-2-2, Bhavanipuram, Manavamandir Road, Kamakotinagar, Vijayawada, Andhra Pradesh -520012.
2.Sri. TELAPOLU PAVAN CHARITA AKHIL, S/o. Late. Telapolu Ramprasad, aged about 30 years, Occ: Business, R/o. 7 6-8-2-2, Bhavanipuram,Manavamandir Road, Kamakotinagar, Vijayawada,Andka Pradesh -520012.
3.Sri.TELAPOLU NIHAR, S/o.Late. Telapolu Ram Prasad, aged about 26 years, Occ: Business, R/o. 76-8-2-2, Bhavanipuram Manavamandir Road, Kamakotinagar, Vijayawada, Andhra Pradesh -520012.
Whereas O.A.No:521/2025 was listed before Hon'ble Registrar/Presiding Officer on 28.05.2025.
Whereas, this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Applicant under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs. 1,10,32,205.66ps (Rupees One Crore Ten Lakhs Thirty Two Thousand Two Hundred Five and Sixty Six paise only) (Paper Book Follow the following Url: https://cis.drt.gov.in/drtlive/paperbook.php?n =20254060523
In accordance with Sub-section (4) of Section 19 of the Act, you, the defendants are directed are under :-
i. To show cause within thirty days of the serve of summons as to why relief prayed for should not be granted.
ii. To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original applicant.
iii. You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3 A of the original application, pending hearing and disposal of the application for attachment of properties.
iv. You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and /or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval the Tribunal.
v. You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy there of furnished to the applicant and to appear before REGISTRAR on 29.08.2025 at 10.30 A.M., Failing which the application shall be heard and decided in your absence.
(BY ORDER OF THE HON'BEL DEBTS RECOVERY TRIBUNAL)

N.RAMA RAO
Advocate,
"Umamaheswara Nilayam" Flat No. 104,Gayatri Towers,
H.No.2-2-1109/1/3, Sharada Nagar,Bagh Amberpet, Hyderabad-500 013
COUNSEL FOR APPLICANT



దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in
[illegible]

ఇ-టెండర్ ప్రకటన నం. GNT/E/09, 10 & 11/TrD/2025-26
PUB/0938

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ట్రాక్షన్/గుంటూరు వారు క్రింది పనులకు కాంట్రాక్టర్ల నుండి 29.08.2025న 15:30గం. వరకు ఇ-టెండర్‌లు కోరుతున్నారు.

క్ర.సం.01. టెండర్ టైటిల్ : GNT డివిజన్: డివిజన్‌లో G జంపర్ యొక్క స్థాయిపెంపును 105చ.మిమీ నుంచి 160చ.మిమీకు పెంపుచేయుట. టెండర్ రిఫరెన్స్ నం: GNT/E.09/TrD/2025-26 తేదీ: 01.08.2025. సుమారు విలువ రూ.లలో: 1,85,88,561.00 (GST కలిపి). బయానా రూ.లలో: 2,43,000.00, టెండర్ ఫారం ధర (తిరిగి చెల్లింపబడనిది) రూ.లలో: నిల్.

క్ర.సం.02. టెండర్ టైటిల్ : GNT డివిజన్-35 వంతెనలకు PSC స్లాబ్‌లతో ప్రస్తుతం వున్న స్టీల్ గర్డర్ల యొక్క రిప్లేస్‌మెంట్-OHE యొక్క సవరింపు. టెండర్ రిఫరెన్స్ నం: GNT/E.10/TrD/2025-26 తేదీ: 01.08.2025. సుమారు విలువ రూ.లలో: 1,62,89,712.91 (GST కలిపి). బయానా రూ.లలో: 2,31,500.00, టెండర్ ఫారం ధర (నాన్-రిఫండబుల్) రూ.లలో: నిల్.

క్ర.సం.03. టెండర్ టైటిల్ : 1) తెనాలి-గుంటూరు సెక్షన్ యొక్క వేజెండ్ల-మణిపురం బ్లాక్ కేబిన్ స్టేషన్ మధ్య 20/2-3 కిమీ రైల్వే వద్ద 3 లేన్ RoB తో 2 లేన్ RoB యొక్క పునర్నిర్మాణం. 2) నడికూడి-మాచెర్ల సెక్షన్ మధ్య 128/3-4 కిమీ వద్ద కొత్త RoB యొక్క నిర్మాణం. 3) నడికూడి-మాచెర్ల సెక్షన్ మధ్య 120/14-15 కిమీ వద్ద కొత్త RoB నిర్మాణం- OHE సవరింపు. టెండర్ రిఫరెన్స్ నం: GNT/E.11/TrD/2025-26 తేదీ: 01.08.2025. సుమారు విలువ రూ.లలో: 14,72,280.16 (GST కలిపి). బయానా రూ.లలో: 29,500.00, టెండర్ ఫారం ధర (నాన్-రిఫండబుల్) రూ.లలో: నిల్.

ఇ-బిడ్స్ ఆన్‌లైన్ దాఖలు కొరకు చివరి తేదీ మరియు సమయం: 29.08.2025, 15.30గం. వరకు.

టెండర్ తెరిచే గడువు తేదీ ఒకవేళ సెలవు దినంగా ప్రకటింపబడితే తర్వాత తేదీ వద్ద, మర్నాడు పని రోజున టెండర్ తెరువబడును.

ఏ సవివర సమాచారానికైనా వెబ్‌సైట్ www.ireps.gov.in కు లాగాన్ అవ్వండి లేదా తర్వాత 01.08.2025న 15.30గం. వరకు 29.08.2025న. ఏ తదుపరి కమ్యూనికేషన్/సవరణ ఇ-పోర్టల్ www.ireps.gov.in ద్వారా మాత్రమే తెలుపబడతాయి.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ట్రాక్షన్/గుంటూరు.
A1157

తదుపరి టెండరు నిబంధనలు /వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in చూడవచ్చును.



కెనరా బ్యాంక్ Canara Bank
ఏ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీస్, డి.నెం.54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మీ అవెన్యూ, శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్: 8331011695, ఇ-మెయిల్ : armvij@canarabank.com

ఋణగ్రహీత / హామీదారు / తనఖాదారులకు సెక్షన్ 13 (8) క్రింద
REDEMPTION NOTICE

టు :
ఋణగ్రహీత: మెస్సర్స్ ఉజ్వల హార్వెస్టర్స్ కార్పొరేషన్, 4/343/6, గాదిరెడ్డి నగర్, లాలాచెరువు, రాజమండ్రి - 533106. శ్రీ సూరపనేని సురేంద్ర బాబు (మేనేజింగ్ పార్టనర్), తండ్రి : శ్రీ రాంబాబు, 1-41, పెదపారుపూడి, కృష్ణాజిల్లా - 521263. శ్రీమతి సూరపనేని వెంకట లక్ష్మీ తార (పార్టనర్), భర్త : సురేంద్ర బాబు, డి.నెం. 1-41, పెదపారుపూడి, కృష్ణాజిల్లా - 521263. శ్రీమతి సూరపనేని రాజ్యలక్ష్మి (పార్టనర్), 1-74/7/19, ఫేజ్-2, కావూరి హిల్స్, హైదరాబాద్, తెలంగాణ - 500033. హామీదారు: శ్రీ సూరపనేని వెంకట రమణ బాబు (హామీదారు), డి.నెం.1-74/7/19, వసంత ఎమరాల్డ్ గార్డెన్, మాదాపూర్, శేరిలింగంపల్లి, రంగారెడ్డి - 500032.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని రూల్ 8 (6) తో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం" గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, ఎఆర్‌ఎమ్ బ్రాంచ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్"గా రిఫర్ చేయబడును), సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకపై "డి యాక్ట్" గా రిఫర్ చేయబడును) లోని రూల్ 8 (6) తో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత మెస్సర్స్ ఉజ్వల హార్వెస్టర్స్ కార్పొరేషన్, 4/343/6, గాదిరెడ్డి నగర్, లాలాచెరువు, రాజమండ్రి - 533106, తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) వారిని బకాయి రూ.1,80,11,191.18 పై (అక్షరాల ఒక కోటి ఎనభై లక్షల పదకొండు వేల నూట తొంభై ఒక్క రూపాయల పద్దెనిమిది పైసలు మాత్రమే) + వడ్డీతో కలిపి మెస్సర్స్ ఉజ్వల హార్వెస్టర్స్ కార్పొరేషన్, 4/343/6, గాదిరెడ్డి నగర్, లాలాచెరువు, రాజమండ్రి - 533106 వారి లోను ఖాతా యొక్క బకాయి నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి చట్టంలోని సెక్షన్ 13 (2) క్రింద 04.04.2024 తేదీన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీతలు/సంస్థ, తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది.04.07.2024న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక/భౌతికంగా స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు లాంఛనాత్మక/భౌతిక స్వాధీనత నోటీసును రెండు స్థానిక వార్తా పత్రికలలో ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది.30.06.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.2,12,48,811.64 పై (అక్షరాల రెండు కోట్ల పన్నెండు లక్షల నలభై ఎనిమిది వేల ఎనిమిది వందల పదకొండు రూపాయల అరవై నాలుగు పైసలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసి చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారి నుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారి నుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజల నుండి టెండరు ఆహ్వానించుట లేదా (సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటి. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తనఖా పెట్టిన ఆస్తి వివరములు

కృష్ణాజిల్లా, పెదపారుపూడి గ్రామం & మండలం, ఆర్.ఎస్.నెం.257/1. 239/2ఎ, 249 లోని 2886.88 చ॥గ॥లు విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం (సిఆర్‌డిఏ ఆమోదం పొందిన లే అవుట్ లోని) యావత్తు ఆస్తి. హద్దులు: ఐటమ్ నెం.1 : ప్లాట్ నెం.8 విస్తీర్ణం 203.19 చ॥గ॥లు: ఉత్తరం : ప్లాట్ నెం.9 లోని స్థలం, దక్షిణం : ఇతరుల భూమి, తూర్పు: ప్లాట్ నెం.19 లోని స్థలం, పడమర : 40 అ॥ల వెడల్పు రోడ్డు. ఐటమ్ నెం.2 : ప్లాట్ నెం.9 విస్తీర్ణం 201.66 చ॥గ॥లు: ఉత్తరం : ప్లాట్ నెం.10 లోని స్థలం, దక్షిణం : ప్లాట్ నెం.8 లోని స్థలం, తూర్పు: ప్లాట్ నెం.18 లోని స్థలం, పడమర : 40 అ॥ల వెడల్పు రోడ్డు. ఐటమ్ నెం.3 : ప్లాట్ నెం.10 విస్తీర్ణం 201.66 చ॥గ॥లు: ఉత్తరం : ప్లాట్ నెం.11 లోని స్థలం, దక్షిణం : ప్లాట్ నెం.9 లోని స్థలం, తూర్పు: ప్లాట్ నెం.17 లోని స్థలం, పడమర : 40 అ॥ల వెడల్పు రోడ్డు. ఐటమ్ నెం.4 : ప్లాట్ నెం.11 విస్తీర్ణం 201.66 చ॥గ॥లు: ఉత్తరం : ప్లాట్ నెం.12 లోని స్థలం, దక్షిణం : ప్లాట్ నెం.10 లోని స్థలం, తూర్పు: ప్లాట్ నెం.16 లోని స్థలం, పడమర : 40 అ॥ల వెడల్పు రోడ్డు. ఐటమ్ నెం.5 : ప్లాట్ నెం.12 విస్తీర్ణం 201.66 చ॥గ॥లు: ఉత్తరం : ప్లాట్ నెం.13 లోని స్థలం, దక్షిణం : ప్లాట్ నెం.11 లోని స్థలం, తూర్పు: ప్లాట్ నెం.15 లోని స్థలం, పడమర : 40 అ॥ల వెడల్పు రోడ్డు. ఐటమ్ నెం.6 : ప్లాట్ నెం.13 విస్తీర్ణం 235.76 చ॥గ॥లు: ఉత్తరం : 40 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం.12 లోని స్థలం, తూర్పు: ప్లాట్ నెం.14 లోని స్థలం, పడమర : 40 అ॥ల వెడల్పు రోడ్డు. ఐటమ్ నెం.7 : ప్లాట్ నెం.14 విస్తీర్ణం 214.80 చ॥గ॥లు: ఉత్తరం : 40 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం.15 లోని స్థలం, తూర్పు: 40 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర : ప్లాట్ నెం.13 లోని స్థలం. ఐటమ్ నెం.8 : ప్లాట్ నెం.15 విస్తీర్ణం 201.66 చ॥గ॥లు: ఉత్తరం : ప్లాట్ నెం.14 లోని స్థలం, దక్షిణం : ప్లాట్ నెం.16 లోని స్థలం, తూర్పు: 40 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర : ప్లాట్ నెం.12 లోని స్థలం. ఐటమ్ నెం.9 : ప్లాట్ నెం.16 విస్తీర్ణం 201.66 చ॥గ॥లు: ఉత్తరం : ప్లాట్ నెం.15 లోని స్థలం, దక్షిణం : ప్లాట్ నెం.17 లోని స్థలం, తూర్పు: 40 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర : ప్లాట్ నెం.11 లోని స్థలం. ఐటమ్ నెం.10 : ప్లాట్ నెం.17 విస్తీర్ణం 201.66 చ॥గ॥లు: ఉత్తరం : ప్లాట్ నెం.16 లోని స్థలం, దక్షిణం : ప్లాట్ నెం.18 లోని స్థలం, తూర్పు: 40 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర : ప్లాట్ నెం.10 లోని స్థలం. ఐటమ్ నెం.11 : ప్లాట్ నెం.18 విస్తీర్ణం 201.66 చ॥గ॥లు: ఉత్తరం : ప్లాట్ నెం.17 లోని స్థలం, దక్షిణం : ప్లాట్ నెం.19 లోని స్థలం, తూర్పు: 40 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర : ప్లాట్ నెం.9 లోని స్థలం. ఐటమ్ నెం.12 : ప్లాట్ నెం.19 విస్తీర్ణం 201.66 చ॥గ॥లు: ఉత్తరం : ప్లాట్ నెం.18 లోని స్థలం, దక్షిణం : ఇతరుల భూమి, తూర్పు: 40 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర : ప్లాట్ నెం.8 లోని స్థలం. ఐటమ్ నెం.13 : ప్లాట్ నెం.20 విస్తీర్ణం 217.25 చ॥గ॥లు: ఉత్తరం : ప్లాట్ నెం.29 లోని స్థలం, దక్షిణం : ఇతరుల భూమి, తూర్పు: ప్లాట్ నెం.21 లోని స్థలం, పడమర : 40 అ॥ల వెడల్పు రోడ్డు. ఐటమ్ నెం.14 : ప్లాట్ నెం.21 విస్తీర్ణం 201.66 చ॥గ॥లు: ఉత్తరం : ప్లాట్ నెం.22 లోని స్థలం, దక్షిణం : ప్లాట్ నెం.20 లోని స్థలం, తూర్పు: ప్లాట్ నెం.28 లోని స్థలం, పడమర : 40 అ॥ల వెడల్పు రోడ్డు.
టైటిల్ హోల్డర్ : శ్రీ సూరపనేని సురేంద్రబాబు, తండ్రి : శ్రీ రాంబాబు

తేది : 29-07-2025, స్థలం : విజయవాడ    సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

వార్త


సలహా ఇచ్చేటప్పుడు విచక్షణ పాటించాలి,
స్వీకరించేటప్పుడు వినమ్రంగా ఉండాలి.

- స్వామి వివేకానంద

# కష్టాల సాగులో తిప్పలెన్నో!

'ఉత్తమ్ కేతీ, మధ్యం వ్యాపారి, అధమ్ ఉద్యోగి' అన్నారు వెనుకటికి పెద్దలు. ఏ కుటుంబంలో ముగ్గురు పిల్లలు ఉంటే అందులో తెలివిగల ఉత్తముడైన వాడిని వ్యవసాయానికి, మధ్యమంగా ఉన్నవాడిని వ్యాపారంలోకి, ఈ రెండు పనులూచేతకాని వాడిని అధమంగా ఉద్యోగంలోకి పంపాలని పాతకాలం పెద్దలుభావించేవారు. అలాగే చేసేవారు. కానీ ఈనాటి పరిస్థితులు అందుకు పూర్తి విరుద్ధంగా మారిపోయాయి. ఏ అవకాశం లేక, జీవనోపాధి లేక, మరోదారి లేక, విధిలేని పరిస్థితుల్లోనే అధికశాతం యువత వ్యవసాయంలో మిగిలిపోతున్నారు. స్వాతంత్ర్యం సాధించి ఎనిమిది దశాబ్దాలు పూర్తికావస్తున్నా సాంకేతికంగా ఎంతో అభివృద్ధి సాధించామని చెప్పుకుంటున్నా రైతుల జీవనం రోజురోజుకు దినదినగండంగా మారిపోతున్నది. ఎన్ని ప్రాజెక్టులు కట్టినా, మరెంతగా సాగునీటి సౌకర్యాలను పెంపొందించినా నేటికీ వ్యవసాయం దైవాధీనంగానే కొనసాగుతున్నది. వరుణదేవుడు దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన పరిస్థితుల నుంచి అధిక శాతం రైతులు నేటికీ బయటపడలేకపోతున్నారు. ప్రధానంగా పర్యావరణంలో సంభవిస్తున్న మార్పుల కారణంగా రుతుపవనాలు గతులు తప్పుతున్నాయి. అయితే అనావృష్టి, లేకుంటే అతివృష్టిగా అన్నట్లుగా ప్రకృతి వ్యవహరిస్తున్నది. అయితే ఈయేడాది రోహిణికార్తె కంటేముందే వర్షాలు ఆరంభం కావడంతో రైతులు ఉత్సాహంతో ఖరీఫ్ సాగుకు ముందుకు సాగారు. అంతేకాదు అటువాతావరణ శాస్త్రజ్ఞులు కానీ, ఇటు పంచాంగ పండితులు కానీఈసారి సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని సెలవివ్వడంతో రైతుల్లో నూతనోత్సాహం రేకెత్తించింది. మొత్తంమీద ఈ యేడాది సాగు ఆశాజనకంగా ఉంటుందని ఆశించారు. దీంతో రైతులు జొన్న, మొక్కజొన్న, రాగి, పెసర లాంటి మెట్ట పంటలతోపాటు పత్తి, మిర్చి వంటి వాణిజ్యపంటలు విత్తడమేకాక వరినారు కూడా పెద్దఎత్తున పోశారు. ప్రభుత్వపరంగా రైతులకు రుణసహాయం అంతంత మాత్రమే అయినా తలతాకట్టుపెట్టి, ప్రైవేట్‌వ్యక్తుల నుండి అప్పులు తెచ్చి సాగు చేశారు. ఎరువులు, క్రిమిసంహారక మందుల కొరత లేకుండా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలన్నీ తీసుకుంటామని పాలకపెద్దలు హామీలిచ్చారు. కాంప్లెక్స్ ఎరువుల కొరత లేకపోయినా యూరియా కొరత తీవ్రంగానే ఉంది. రైతులు లైన్లల్లో గంటల తరబడి నిలబడి పరిమితంగా యూరియా బస్తాలు తీసుకోవాల్సి వస్తున్నది. అవసరం మేరకు సరఫరా జరగడం లేదనే చెప్పొచ్చు. అది రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతారాహిత్యమని కేంద్రం. లేదు రాష్ట్ర ప్రభుత్వం కోరినంత యూరియా పంపినట్లుకేంద్రం చెబుతున్నది. ఈ పరిస్థితుల్లో గంపెడు ఆశతో ఎదురు చూస్తున్న వర్షాలు కన్పించకుండాపోయాయి. అయినా రైతులు ఆశతో ఈ రోజుకాకపోతే రేపు వర్షాలు వస్తాయి, కాలం మళ్లీ వెనక్కురాదనే ఉద్దేశ్యంతో వ్యవసాయ కార్యక్రమాలు కొనసాగిస్తూనే ఉన్నారు. ఇంకొకపక్క శ్రీశైలం, జూరాల, నాగార్జున సాగర్ లాంటి ప్రాజెక్టులు నిండి నీటి కళతో కళకళలాడుతున్నాయి. ఆ ఆయకట్టు రైతులకునీటి విషయంలో ఇబ్బందులు లేవు. కానీ మెట్టపంటల రైతుల పరిస్థితి ఏమిటి? లక్షలాది ఎకరాల్లో కోట్లాది రూపాయల వ్యయంతో విత్తినపంటల మొక్కలు వాడుమొఖం పడుతున్నాయి. నీటి చినుకు కోసం అర్రులు చాస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో కుండలతో నీరుతెచ్చి పోసి మొలకలను కాపాడుకుంటున్నారు. ముఖ్యంగా పత్తి, మిర్చి రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో మెట్టపంటలు మాడుబారిపోతున్నట్లు వార్తలు అందుతున్నాయి. కానీ రోజూ మబ్బులు కన్పిస్తున్నాయి. ఆశలు పెంచుతున్నాయి. ఆకాశంవైపు రైతులు ఎదురు చూస్తూనే ఉన్నారు. కానీవర్షాలు మాత్రం ఇతర రాష్ట్రాల్లో భారీగా కురుస్తున్నాయి. ఉత్తరాది రాష్ట్రాలతోపాటు విదేశాల్లో కూడా ఈవర్షాలతో వస్తున్న వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. అయితే సోమవారం నుండి తెలుగురాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలు కొన్ని ప్రాంతాల రైతులకు ఊరటనిస్తున్నాయి. ఈ వర్షాలు కుంభవృష్టిగా కురిస్తే మెట్టపంటలకు మళ్లీ ఇబ్బందులే. ప్రకృతి సహకరిస్తేనే అన్నదాతలు బయటపడతారు. ఇదంతా ఒక ఎత్తు అయితే మరోపక్క తోటి మనిషి చేస్తున్న దోపిడీతో రైతులు కుదేలైపోవడం సర్వసాధారణమైంది. విత్తేదగ్గర నుంచి విక్రయించే దాకా అనేక మోసాలకు లోనవుతున్నారు. మరో జీవనోపాధి లేక, రాక, ఏ అవకాశం లేకనే గ్రామాల్లోనే ఉంటున్నారు. ఈ పరిస్థితికి విధానాలనే కారణమనే విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా సంస్కరణలు ప్రారంభించినప్పటి నుంచి వ్యవసాయం మరింత క్షీణిస్తుందనే వాదనలు వినిపిస్తున్నాయి. అలాని పాలకులు వ్యవసాయం పట్ల ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. అటు కేంద్రం కానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు కానీ రైతు సంక్షేమమే తమ ధ్యేయమని చెప్పుకుంటూ ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి లక్షలాది కోట్లు వెచ్చించారు, వెచ్చిస్తున్నారు. సబ్సిడీలతో వ్యవసాయ పరికరాలు అందించే కార్యక్రమం ఏనాటి నుంచో కొనసాగుతున్నది. ఉచిత విద్యుత్, రైతు భరోసా, రుణమాఫీ లాంటి పథకాలు ప్రవేశపెట్టి రైతులను ఆదుకునేందుకు తెలుగు రాష్ట్రాల్లో కూడా ఎన్నోప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇంతచేస్తున్నా, ఇన్ని ప్రోత్సాహకాలు ఇస్తున్నా రైతుల పరిస్థితి ఏమాత్రం ఆశాజనకంగా లేదు. రోజురోజుకు అన్నదాత కృంగిపోతున్నాడు. ఆత్మహత్యలు జోరందుకుంటున్నాయి. ఇప్పటికైనా పాలకులు మూలాల్లోకి వెళ్లి ఆలోచించాలి. రైతులకు కావాల్సింది వాచా వాత్సల్యం కాదు. రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవడం దేశానికి ఏమాత్రం క్షేమంకాదు.

సంకల్ప బలం ఉన్నవారు అన్నిటినీ తనకు అనుకూలంగా మలచుకోగలరు. సంకోచించే మనస్సుతో పనిచేసే వాడికి కార్యనాశనం తప్పదు.



సోక్రటీస్

భయం వల్ల పొందే ఆధిపత్యం కంటే, అభిమానంతో లభించే ఆధిపత్యం ఎన్నో రెట్లు ఉత్తమమైనది.



మహాత్మా గాంధీ

## ప్రజావాక్కు



### పంట పొలాల్లో కరెంట్ పోల్స్

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని గ్రామాలలో పంట పొలాల్లో మధ్యలోమెయిన్ లైన్ కరెంటుపోల్స్ ప్రమాదకరంగా వుండి వంగి ఉన్నాయి. అసలే ఇది వానాకాలం. ఈ సమయంలో ప్రమాదవశాత్తు భారీ వర్షానికి గాని, ఈదురు గాలులకు గాని వైర్లు తెగి, నేల మీద పడితే మనుషుల, పశువుల ప్రాణాలుపోయే ప్రమాదంలేకపోలేదు. గతంలో ఎంతోమంది మృత్యువాత పడ్డారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత ట్రాన్స్‌కో అధికారులు తక్షణమే స్పందించాలని రైతులు కోరుతున్నారు. ఇందులో భాగంగా ప్రమాదాలు జరగకుండా వెంటనే అధికారులు ఫీల్డ్ విజిట్ చేసివంగి ఉన్న కరెంటుస్థంభాలను గుర్తించి సరిచేయాలి.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్‌పల్లి జిల్లా

### జూనియర్లకు తక్కువ జీతం ఉండాలి

పంతొమ్మిదివందల తొంభైఆరు డీఎస్సీ ద్వారా నవంబర్ ఒకటవ తారీఖున సెకండరీ టీచర్లుగా జాయిన్ అయ్యి 2002 నవంబర్ 1న స్కూల్ అసిస్టెంట్లుగా ప్రమోషన్ పొందిన టీచర్లు తమ జూనియర్ల కంటే తక్కువ వేతనం పొందుతూ ఉన్నారు. దానికి ప్రధాన కారణాల్లో ఒక కారణం అప్రెంటిస్ టీచర్లకు రెండు సంవత్సరాల అప్రెంటిస్ కాలానికి ఇచ్చిన రెండునోషనల్ ఇంక్రిమెంట్లు రెండు సంవత్సరాల అప్రెంటిస్ కాలం పూర్తిఅయిన తర్వాత వారికి ఇవ్వబడిన తొలి జీతానికి ఒకేసారి రెండు ఇంక్రిమెంట్లు నోషనల్‌గా కలపడంవల్ల జరిగింది. పిఆర్సి వలన లోపాలు ఏర్పడినప్పుడు కమిటీవేస్తారు. ఆ కమిటీ అధికారులు కూడా సరిగా వివరణ ఇవ్వకపోవడం వల్ల ఇలాంటి ఇబ్బందులుజరుగుతున్నాయి. ఏదిఏమైనప్పటికీ సీనియర్లకు ఎక్కువ జీతం జూనియర్లకు తక్కువ జీతం ఉండాలి.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### చమురు నిల్వలపై ఆధిపత్యం

పశ్చిమాసియా మంటలు వచ్చే కాలంలో కూడా ఆరే సూచనలు కనిపించడం లేవు. ఒకవైపు అస్తిత్వ కాంక్ష, ఒకవైపు బలమైనశక్తిగా నిలవాలని ఇరాన్ కోరుకుంటుండగా మరోవైపు ఆధిపత్యంచేజారిపోతుంది అని అమెరికా లాంటి దేశాలు భయపడుతున్నాయి. వాటికి కావలసింది ఇరాన్ బలపడడం కాదు ఆ దేశంలో ఉన్న ఖనిజ ,చమురు నిల్వల పైన ఆధిపత్యం అని గమనించాలి.

- భారత అవినాష్, జనగామ

### లోపభూయిష్టం

పరిపాలనా సౌలభ్యం కోసం, రక్షణ కోసం, సంపద కోసం ఏ దేశమైనా కొన్ని అవసర చర్యలు తీసుకోకతప్పదు. అటువంటిది అమెరికన్ ట్రంప్ పాలన పదవిలోకి వచ్చినప్పటి నుండి తీసుకునే ప్రతి నిర్ణయం ప్రతీకార ధోరణిలోనే సాగుతోంది. కాని ప్రజాభీష్టానికి అనుగుణంగా మాత్రం లేదు. తప్పని సరిగా కొన్ని దేశాలు తమ సుంకాలు పెంచితే అత్యవసరం లేకపోయినా తానూ అధిక సుంకాలను ఇతర దేశాల మీద వడ్డించడం కక్ష సాధించినట్లుంది. భారత్ తనకు దగ్గర స్నేహితుడంటూనే 25 శాతం తన ఎగుమతుల మీద సుంకం విధిస్తూ తను ప్రేమించే పాకిస్థాన్‌మీద 19శాతం మాత్రమే వసూలు చేస్తాడట. ఇదెక్కడి న్యాయం? భారత్ రష్యా నుంచి చమురునుకొంటే పెనాల్టీ కట్టాలట. ఇది మరో వింత నిర్ణయం. అమెరికా మీదఆధారపడే చిన్న దేశాలు సైతం ట్రంప్ మీద విరుచుకుపడుతున్నాయి. భారత్ లాంటి పేరెన్నికగన్న పెద్ద ప్రజాస్వామ్యం అణిగిమణిగి ఉండటానికి కారణం ఏమిటి?

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### ఇది ఒక మిథ్య

8వ వేతన సంఘ సిఫార్సులు వాటి అమలుకు సంబంధించిన విషయాలు ఎవరికి తోచిన విధంగా దానిపై విశ్లేషణలు ఇస్తూ వీడియోలు, ఇంస్టాగ్రామ్‌లు పెట్టేస్తూ ఏదో అక్కడికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు ఆకాశాన్ని తాకుతున్నాయి అంటూ విపరీత పనికి రాని జ్యోష్యాలు చెప్పుతూ ధరల పెరుగుదలకు, రాష్ట్ర ఉద్యోగులను రెచ్చ గొట్టే విధంగా ఉంటున్నాయి. ఏదో సామెత 'ఆలు లేదుచూలు లేదు'అన్నట్లుగా ఉంటోంది. కమిటీ వేస్తే కమిటీ సభ్యులకు తీరిక ఉండదు. వారు ఉంటే కాబినెట్ సభ్యులు ఉండరు, వీరు ఉంటే యూనియన్ లీడర్ ఉండరు.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

### ముదురుతున్న బనకచర్ల వివాదం

ఈ మధ్యకాలంలో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య బనకచర్ల ప్రాజెక్టువివాదంతీవ్రమవుతూ, ప్రజల్లో ఆందోళన పెరుగుతోంది. గోదావరి నదిలో వృథాగా సముద్రంలో కలిసిపోతున్న నీటిని వినియోగించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి బనకచర్ల ప్రాజెక్టును ప్రతిపాదించింది. ఇదే సమయంలో, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గోదావరిలో మిగిలిన నీటిని రెండు రాష్ట్రాలు వినియోగించుకోవచ్చని, కూర్చుని చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చని సూచిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# డిజిటల్ విద్య సాధ్యమేనా?

**సాంకేతిక విప్లవం ఇంకా వెనుకబడి ఉన్న అనేక పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో ప్రధాన సవాళ్లు ఉన్నాయి. ఉపాధ్యాయులు తరగతి గదిలో ఆధునిక విద్యా సాధనాలను ఉపయోగించడానికి వెనుకాడ తారు. అలా వెనకాడకుండా ఉండడానికి, సాంకేతిక పరిజ్ఞా నాలను ఉపయోగించడానికి, వారికి సరైన శిక్షణ ఇస్తున్నారు. గతంలో వనరులు, మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ లేకపోవడం వల్ల తరగతి గదులకు ఇంత సుసంపన్నమైన సాంకేతికత అందుబాటులో లేకుండా పోయింది. కానీ ప్రస్తుతం అలాంటి ఇబ్బంది ఏమీ లేదు. భారతదేశం డిజిటల్ మయమైంది. వేగవంతమైన సాంకేతిక పురోగతి యుగంలో మన పట్టణ కేంద్రాలు అభివృద్ధి చెందుతున్నందున, నగరాలు, గ్రామీణ ప్రాంతాల మధ్య ఉన్న విస్తారమైన విద్యా అంతరాన్ని తగ్గించడంపై మనం దృష్టి పెట్టవలసిన సమయం ఆసన్నమైంది.**



డాక్టర్ మోటె చిరంజీవి

కాలం మారుతుంది, కాలానికి అనుకూలంగా విద్యలో కూడా అనేక మార్పులు వస్తున్నాయి. రోజు రోజుకు విద్యార్థుల్లో కూడా కాంపిటీషన్ పెరుగుతుంది. దాన్ని అధిగమించడానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు అధ్యాపకులు. ఇలా పట్టణ ప్రాంతాల్లో ఉన్నటువంటి పాఠశాలలు మొదలుకొని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి పాఠశాలలకు కూడా డిజిటల్ తరగతులతో బోధన చేపట్టి, విద్యార్థుల్లో నైపుణ్యాలను అలవరుస్తున్నారు. కరోనా సమయంలో కూడా ఈ డిజిటల్ తరగతుల కీలకంగా పని చేశాయి. గూగుల్, జూమ్ యాప్ ద్వారా ఇంటిదగ్గర ఉన్నటువంటి పిల్లలకు సైతం పాఠాలు బోధించారు. ఈ విధంగా ఆన్‌లైన్ క్లాసులకు ఆజ్యం పోయడం జరిగింది. ఇలా పాఠశాల, కళాశాల విద్యార్థులకు ఇంట్లోనే పాటలు వినేటువంటి పరిస్థితి కలిగింది. ప్రైవేటు పాఠశాలలే కాకుండా ప్రభుత్వ, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో కూడా విద్యార్థులకు సులభతరంగా విద్యా బోధనలు అందించడానికి పలు రకాలుగా పాఠాలను బోధిస్తున్నారు. అందులో సులభతరంగా విద్యాబోధన చేయడానికి ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డులు ఏర్పాటు చేయడంతో ప్రభుత్వ పాఠశాల తరగతి గదుల్లో డిజిటల్ విప్లవం వచ్చింది అనడంలో అతిశయోక్తి లేదు. విద్యార్థులకు సులభతరంగా పాఠ్యాంశాలు బోధించడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. విద్యలో సాంకేతిక పురోగతి కోసం పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు ఐక్యంగా నిలబడి, అధ్యాపకులు సైతం అండగా ఉన్నప్పుడు మాత్రమే ఇది సాధ్యమవుతుంది. అందుకోసం అధ్యాపకులకు నూతన టెక్నాలజీని కూడా బోధిస్తున్నారు. సాంకేతిక విప్లవం ఇంకా వెనుకబడి ఉన్న అనేక పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో ప్రధాన సవాళ్లు ఉన్నాయి. ఉపాధ్యాయులు తరగతి గదిలో ఆధునిక విద్యా సాధనాలను ఉపయోగించడానికి వెనుకాడతారు. అలా వెనకాడకుండా ఉండడానికి, సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించడానికి, వారికి సరైన శిక్షణ ఇస్తున్నారు. గతంలో వనరులు, మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ లేకపోవడం వల్ల తరగతి గదులకు ఇంత సుసంపన్నమైన సాంకేతికత అందుబాటులో లేకుండా పోయింది. కానీ ప్రస్తుతం అలాంటి ఇబ్బంది ఏమీ లేదు. భారతదేశం డిజిటల్ మయమైంది. వేగవంతమైన సాంకేతిక పురోగతి యుగంలో మన పట్టణ కేంద్రాలు అభివృద్ధి చెందుతున్నందున, నగరాలు, గ్రామీణ ప్రాంతాల మధ్య ఉన్న విస్తారమైన విద్యా అంతరాన్ని తగ్గించడంపై మనం దృష్టి పెట్టవలసిన సమయం ఆసన్నమైంది. ప్రపంచీకరణ ద్వారా గుర్తించబడిన యుగంలో, ఏ బిడ్డ అయినా, వారి భౌగోళిక అంశాలతో సంబంధం లేకుండా, నాణ్యమైన విద్యకు దూరంగా ఉండకూడదనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యపై ఎక్కువ నిధులు కేటాయిస్తూ, అందులో చదువుతున్నటువంటి విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంతో కూడినటువంటి విద్యను అందుబాటులోకి తెచ్చింది. ప్రభుత్వ పాఠశాలల్లో స్మార్ట్ తరగతి గదుల పరిచయం ఆశాకిరణంగా ఉద్భవించింది. ఈ వినూత్న సెటప్‌లు మన దేశంలోని మారుమూల



ప్రాంతాలలోని విద్యార్థులకు సాధికారతను కల్పిస్తాయి. దృశ్య, అభ్యాస అనుభవాలు, ఇంటరాక్టివ్ వాతావరణాల ద్వారా మెరుగైన అవగాహనను అందిస్తాయి. గ్రామీణ విద్యలో సాంకేతికతను సమగ్రపరిచే మార్గంలో సవాళ్లు లేకుండా లేవు. పరిమిత మౌలిక సదుపాయాలు, నిరంతర విద్యుత్ సరఫరా నుండి డిజిటల్ అక్షరాస్యతకుఅడ్డంకులను అధిగమిస్తూ విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, బ్యాగులు ఇలా అన్ని సమకూర్చుతూ మరోపక్క బోధన పద్ధతుల్లో కూడా వినూత్న పద్ధతులు పాటించేలా అనేక విద్యా ప్రమాణాలను పాటిస్తూ, గురుకులాలలో విద్యార్థుల సంఖ్యను పెంచుతుంది. కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ స్కూళ్లను తీర్చిదిద్దడం జరిగింది. కంప్యూటర్ ల్యాబ్‌తో పాటు, ట్యాబ్ ద్వారా, బై జ్యూస్ కంటెంట్ విద్యార్థులకు బోధించేందుకు ప్రతి తరగతిగదిలో ఐఎఫ్ ప్యానల్, స్మార్ట్‌టీవీలను ఏర్పాటు చేసి విద్యను అందిస్తున్నారు. ప్రొజెక్టర్ ద్వారా లైవ్ క్లాస్‌లను కూడా అందుబాటులోకి తేవడం జరిగింది. విద్యార్థికి ఏదైనా అర్థంకానప్పుడు అడిగే విధంగా కూడా ఉండి, వారికి వచ్చిన డౌటును క్లారిఫై చేసుకోవడం జరుగుతుంది. విద్యార్థుల ఆదరణ సైతం డిజిటల్ పద్ధతుల ద్వారానే తీసుకోవడం జరుగుతుంది. ఈ విధంగా పాఠశాల విద్యార్థుల్లో మెరుగైన ర్యాంకులు రావడం, కళాశాల విద్యార్థులు నీట్, ఐఐటి వంటి పోటీ పరీక్షలలో మంచి ర్యాంకులు సాధించడం, విశ్వవిద్యాలయాలలో చదువుకునేటువంటి డిగ్రీ, పిజి, పిహెచ్‌డి విద్యార్థులు సైతం వారికి తెలియని విషయాలను సైతం తెలుసుకుంటూ వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకుంటున్నారు. ఈ విధంగా కరోనా సమయంలో ఇంట్లోనే ఉండి విద్యను నేర్చుకోవడం జరిగింది. ఇప్పుడు విశ్వవిద్యాలయాల్లో సైతం ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ ద్వారా విద్యార్థులకు ఆన్‌లైన్ పాఠాలు బోధిస్తున్నారు. 20వ శతాబ్దపు 3వ పారిశ్రామిక విప్లవం ఇంటర్నెట్ ఆటోమేషన్ టెక్నాలజీలను తీసుకువచ్చింది. డిజిటల్ టెక్నాలజీల విస్తృత వినియోగం కారణంగా, దీనిని డిజిటల్ విప్లవం అని కూడా పిలుస్తారు. కొత్త డిజిటల్ టెక్నాలజీల సహాయంతో ప్రస్తుత వ్యాపార ప్రక్రియలను మెరుగుపరిచే ప్రక్రియను డిజిటలైజేషన్ అంటారు. 20వ శతాబ్దంలో కంప్యూటర్లు విస్తృతంగా వాడుకలోకి వచ్చిన తర్వాత ఇది ప్రారంభమైంది. ఇంతకు ముందు భారత్‌లో ఎంతోమంది విద్యార్థులు పలు రకాల కారణాలతో అర్ధాంతరంగా చదువుకు దూరం అయ్యేవారు. వారికోసం వారు చదువు కొనసాగించడానికి విశ్వవిద్యాలయంలో ఈ డిజిటల్ ఆన్‌లైన్ తరగతులు ఎంతగానో తోడ్పడుతుంది. ఇవే కాకుండా సీట్లు పొందినటువంటివిద్యార్థులు డిజిటల్ ద్వారా తమకు నచ్చిన విశ్వవిద్యాలయంలో గాని, విద్యాలయాలలో గాని, సంక్షేమ గురుకులాల్లో సీట్లు పొందుతున్నారు. ఈ విధంగా విద్యార్థులకు ఆన్‌లైన్ కోర్సులు విస్తృతంగా అందుబాటులోకి రావడం, ఆన్‌లైన్ కోర్సులను అందించడానికి కేంద్రం ఆధ్వర్యంలో 2016లో మాసీవ్ ఓపెన్ ఆన్లైన్ కోర్సెస్ వేదిక ఏర్పాటు చేశారు. రాబోయే రోజులలో అంతర్జాతీయ విద్యా సంస్థలతో డిజిటల్ పాఠాలను అందించినట్లయితే ఎంతగానో ఉపయోగపడుతుంది. అటువంటి పరిస్థితిని కరోనా సమయంలో చూసాం. ఇప్పుడు మళ్లీ వాడడం జరుగుతుంది. ఏది ఏమైనాప్పటికీ డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానం ప్రతి ఒక్కరికి ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇలా ఇంటర్నెట్ సౌకర్యం కలిగి ఉండి, విద్యార్థులకు మెరుగైన సేవలు అందిస్తున్నటువంటి గురుకులాలు, పాఠశాలలు ఉన్నత ప్రమాణాలు పాటించడమే కాకుండా వారిని సమాజంలో ఒక ప్రత్యేకమైన వ్యక్తిగా తీర్చిదిద్దుతున్నారు అధ్యాపకులు. వివిధ రంగాలలో ప్రభుత్వం చేపట్టిన అనేక కార్యక్రమాలు సమాజంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడమే కాకుండా, అణగారిన వర్గాలను ఉన్నతీకరించడానికి వివిధ సామాజిక వర్గాల మధ్య అంతరాన్ని తగ్గించడానికి డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంపై దృష్టి సారించాయి. ఈవిధంగా విద్యార్థులు, అధ్యాపకులు, డిజిటల్ వ్యవస్థలను ఉపయోగించి, వాటితో బోధించి, ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శప్రాయులుగా నిలుస్తున్నారు. •

# గాజా నరమేధానికి సహకరిస్తున్నదెవరు?

ఫిరోజ్ ఖాన్

గాజాలో ఇజ్రాయెల్ నరమేధానికి పాల్పడుతున్నది. వృద్ధులు, చిన్నారులు, మహిళలు అనే తేడా లేకుండా ప్రజలను హత్య చేస్తున్నది. ఇరవై నెలల కాలంలోనే 60 వేల మందిని పొట్టనబెట్టుకున్నది. అయితే ఇజ్రాయెల్ చేస్తున్న నరమేధానికి భారతదేశానికి చెందిన పలు కార్పొరేట్ కంపెనీల సహకారం ఉందనే తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. జేఎన్‌యూ, ఏఎంయూ, హైదరాబాద్ యూనివర్సిటీలతో పాటు బెంగుళూరు, ముంబైలోని చాలా విద్యాసంస్థల్లో, అనేక ప్రధాన నగరాల్లో ఈ కంపెనీలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఆయా కంపెనీల ఆఫీసుల ఎదుట సైతం ప్రొటెస్ట్స్ సైతం చేస్తున్నారు. ఆయా కంపెనీల ఉత్పత్తులను బాయ్ కాట్ చేయాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. అయితే ఇలాంటి ఆరోపణలపై ఆయా కంపెనీలు స్పందించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తున్నది. సైలెన్స్ దేనికి సంకేతం అనే ప్రశ్న ఉత్పన్నమవుతున్నది. మౌనం అర్థాంగీకారమేనా? అనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఇజ్రాయెల్, అక్కడి కంపెనీలతో వ్యాపార సంబంధాలు కలిగి, గాజా నరమేధానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకారమందిస్తున్నారని భారతదేశానికి చెందిన కొన్ని కార్పొరేట్ కంపెనీలపై ప్రధానంగా ఇలాంటి ఆరోపణలు వస్తున్నాయి. ఆయా కంపెనీలు ఇజ్రాయెల్, అక్కడి స్థానికత కలిగిన కంపెనీలతో వ్యాపార సంబంధాలు కలిగి ఉన్నాయి. ఈ కంపెనీలు ఇజ్రాయెల్ కు గాజాలో నరమేధానికి వాహనాలు, డ్రోన్స్, డిఫెన్స్ పరికరాలు వంటి వాటిని సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా సాంకేతిక, సైబర్ సెక్యూరిటీ సేవలు సైతం అందిస్తున్నట్లు సైతం విమర్శలు ఉన్నాయి. గాజా నరమేధంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకారమందిస్తున్నట్లు తీవ్రమైన ఆరోపణలు ఉన్నా ఆయా కంపెనీలు స్పందించడం లేదు. కనీస స్పష్టత ఇవ్వడం లేదు. తాము గ్లోబల్ మార్కెట్‌లో ఉంటున్నందున ఇజ్రాయెల్‌తో, అక్కడి కంపెనీలతో తమ వ్యాపార




సంబంధాలుసాధారణ వాణిజ్య కార్యకలాపాల్లో భాగమేనని ఆయా కంపెనీలు భావిస్తూ ఉండవచ్చు. అయితే ఈ అంశంపై బహిరంగంగా స్పందించడం ద్వారా వ్యాపార ఒప్పందా లకు ఆటంకం కలుగుతుందని ఆయా కంపెనీలు భయపడు తున్నాయనే విమర్శలు వస్తున్నాయి. జెనోసైడ్‌లో ఇజ్రా యెల్‌కు సహకారమందిస్తున్నారనే ఆరోపణలు వచ్చిన వాటి ల్లో భారత్‌కు చెందిన టాప్ కంపెనీలు ఉన్నాయి. ఆయా కంపెనీల్లో కోట్లాది మంది తమ నగదును పెట్టుబడిగా పెట్టి ఇన్వెస్టర్లుగా మారారు. అంతేకాకుండా కోట్లాది మందిఆయా కంపెనీల ఉత్పత్తులను వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయా కంపెనీలు తమ ఇన్వెస్టర్లు, వినియోగదారులకు జవాబు చెప్పాల్సిన అవసరం లేదా అనే ప్రశ్న ఉత్పన్న మవుతున్నది. అయితే బహిరంగంగా ట్రేడ్ చేయబడే సంస్థ లు పారదర్శకతను పాటించాల్సి ఉంటుంది. అంతేకాకుండా బాధ్యత కలిగిన వ్యాపార సంస్థలుగా తమను తాము చెప్పు కునే ఈ కంపెనీలు తమపై వచ్చిన ఆరోపణలకు కచ్చితంగా జవాబు చెప్పాల్సి ఉంటుంది. తద్వారా ఇన్వెస్టర్ల నమ్మకాన్ని కాపాడుకోవాలి. మరోవైపు ఈ ఆరోపణలు చట్టపరమైన ఫిర్యాదులుగా మారితే, ఆయా కంపెనీలు తమ వ్యాపార కార్యకలాపాలను బహిరంగంగా లేదా చట్టపరమైన వేది కలపై చెప్పాల్సిన అనివార్య పరిస్థితి నెలకొంటుంది. ఇజ్రా యెల్ సైనిక చర్యలను నరమేధంగా ఆరోపిస్తూ బాయ్‌కాట్, డైవెస్ట్‌మెంట్, శాంక్షన్స్ (బీడీఎస్) ఉద్యమం ప్రపంచ వ్యాప్తంగా బలపడుతున్నది. భారత కంపెనీలకు సంబంధించి కూడా దేశంలో నిరసనలు జరుగుతున్నాయి. బాయ్‌కాట్ మూవ్‌మెంట్ అనేది ప్రస్తుతం ఆయా కంపెనీలపై ఆర్థికంగా అంతగా ప్రభావం చూపెట్టడం లేదు. అయితే రిటైల్ స్టోర్‌ల వద్ద క్రమంగా నిరసనలు పెరిగితే వినియోగదారుల విశ్వాసం దెబ్బతినొచ్చు. ఆయా ప్రాంతాల్లో స్థానికంగా వ్యాపారంపై ప్రభావపడొచ్చు. అంతే కాకుండా సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రతికూల ప్రచారం కంపెనీల బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీయొచ్చు. మధ్యప్రాచ్య దేశాల్లో ఆయా కంపెనీలకు ఉన్న వ్యాపార సంబంధాలు, ఒప్పందాలపైనా ఎఫెక్ట్‌పడొచ్చు. ఫలితంగా భవిష్యత్తులో ఆయా కంపెనీలు నష్ట పోయే ప్రమాదమున్నది. ఇందుకోసం ఇన్వెస్టర్ల నమ్మకాన్ని కాపాడేలా ఆయా కార్పొరేట్ కంపెనీలు తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్‌ఆర్), ఎన్విరాన్మెంటల్ సోషల్ గవర్నెన్స్ప్రమాణాలకు అనుగుణంగా పారదర్శకంగా వ్యవహరించాలి. మానవతా విలువలకు అనుగుణంగా ఈ ఆరోపణలపై స్పష్టతనివ్వాలి. •

# కొత్త పుంతలు తొక్కుతున్న మానవ అక్రమ రవాణా

హరి వెంకటరమణ

దేశంలో ఆంధ్రప్రదేశ్ మానవ అక్రమ రవాణాల గణాంకాలలో ఆంధ్రప్రదేశ్ ఏడవ స్థానంలోనూ, లైంగికత కోసం జరిగే అక్రమ రవాణా విషయంలో మూడవ స్థానంలోనూ వుంది. మానవ అక్రమ రవాణా నిరంతరం కొత్త రూపాలు తీసుకుంటోంది. అయితే కొన్ని రంగాలలో కొంత మంది అక్రమ రవాణాకి గురి అవుతున్నారని గుర్తించారు. అవి ప్రధానంగా వెట్టి కార్మికులుగా ఉండటం, ప్రధానంగా మన చుట్టూ ఇటువంటి కేసులు బయటపడుతూ ఇంకా సభ్య సమాజం ఉలిక్కిపడేట్లు చేస్తున్నాయి. వలసలు, పేదరికం, రుణభారం, స్థానిక అస్థిరతల కారణంగా స్వచ్ఛందంగానే వెట్టికార్మికులుగా తయారవుతున్నారు. ఆ తర్వాత యజమానుల నిర్బంధంలో హాహాకారాలు చేస్తున్నారు. రెండోది లైంగిక దోపిడీ మహిళలను, టీనేజీ అమ్మాయిలను వ్యభిచార గృహాలకు తరలించడం, నిర్బంధించడం, మసాజ్ పార్లర్లలో పనిచేయించడం, హోటళ్లు, ప్రేవేటు రిసార్టులలో వారిని ఇందుకు వినియోగించడం జరుగుతోంది. ఇందులో బాధితుల అసలు పేరును, గుర్తింపును కూడా నేరగాళ్లు చెరిపివేస్తున్నారు. ఒకవేళ ఈ చట్రం నుంచి వారు బయట పడినా తిరిగి తమ ఇళ్లకు వెళ్లడానికి వారికి కుదరడంలేదు. మానవ అక్రమ రవాణా బాధిత మహిళలు ఉండే వసతి గృహాలు వారికే నచ్చక వాటి నుంచి కూడా విముక్తం కావాలని వారు తప్పించుకుపోతున్నారు. బాల్యవివాహాలు, బలవంతపు వివాహాలు, ప్రేమ వివాహాలలోని మహిళలు, అమ్మాయిలు కూడా అక్రమరవాణాకు గురవుతున్నారు. వివాహ వ్యవస్థలో స్త్రీకి భద్రత ఉంటుందని ఆదాయ వనరులు తక్కువగా ఉన్న కుటుంబాలు అమ్మాయిలకు పెళ్లిచేస్తే ఆ పెళ్లి అనే బహుమతితో వారిని అక్రమ రవాణా చేస్తున్నారు. ఇక పట్టణ, గ్రామీణ, ఆదివాసీ ప్రాంతాలలో టీనేజ్ అమ్మాయిలను ప్రేమ పేరుతో ఆకర్షించి మెల్లిగా వ్యభిచారంలోకి, లేదా వ్యభిచార గృహాలకు తరలిస్తున్న కేసులు పోలీసులకు, స్వచ్ఛంద సంస్థల దృష్టికి వస్తున్నాయి. చాలా మురికివాడలు, గ్రామాలలో ఆ కేసును లేచిపోవడంగా చూస్తున్నారు. కానీ అది అక్రమరవాణా కోణంలో చూడవలసిన అవసరం ఉంది. బాలికలకు హార్మోన్ ఇంజక్షన్లు ఇచ్చి వారిని వ్యభిచార రొంపిలోకిదించుతున్నారు. పిల్లల అవయవాలు తొలగించి వారిని యాచకులుగా మారుస్తున్నారు. ఇంకా గృహసేవలకు, భిక్షాటన చేయడానికి పిల్లలను, అవయవ వ్యాపారం కోసం అమాయకులను సైతం అక్రమ రవాణాకు ఉపయోగిస్తున్నారు. ఇంకా రొయ్యల పరిశ్రమలలో సైతం వెట్టి కార్మికులు, అక్రమరవా



ణా బాధితులు అడపాదడపా బయట పడుతున్నారు. అలాగే ఇటీవల సైబర్ మోసాలకోసం విదేశాలకు రవాణా చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ యువతను కాంబోడియా, మయన్మార్, లావోస్, థాయిలాండ్ దేశాలకు తప్పుడు ఉద్యోగాల పేరుతో రవాణా చేసి తీరా వారిని అక్కడకు తీసుకు వెళ్లిన తరువాత సైబర్ మోసాలు చేయడానికి వారిని వినియోగిస్తున్నారు. ఒకవేళ వారు ఆ పనిలో నైపుణ్యత ప్రదర్శించకపోతే వారిని చిత్రహింసలు పెడుతున్నట్లు ఇటీవల ఈ సంఘటనల్లో బయటపడిన బాధితులు పేర్కొనడం గమనార్హం. నిరంతరం తప్పిపోతున్న పిల్లలు, యువతుల సంఖ్య ఏటికేడు ఎక్కువవుతోందే తప్ప తగ్గుముఖం పట్టడం లేదు. 2022లో ఆంధ్రప్రదేశ్‌లో 2,250 మానవ అక్రమ రవాణా కేసులు నమోదయ్యాయి. మొత్తం బాధితుల సంఖ్య 6,036 కాగా ఇందులో పిల్లలు 2,878 మంది, మహిళలు 3,158 మంది. విపత్తులు, రోడ్డుప్రమాదాల కన్నా అత్యంత ప్రమాదకరమైనదీ మనుషుల అక్రమ రవాణా లేదా అపహరణ. ఇది మనదేశంలోనే కాదు, ప్రపంచంలోని అనేక చోట్లఎన్నో ఏళ్లుగా వేళ్లూనుకుంది. దీని వెనుక అత్యంత కిరాతకమైన మాఫియా ముఠాలు పనిచేస్తున్నాయి. ఇది ఒక ప్రాంతానికో, రాష్ట్రానికో, అంతరాష్ట్రానికో పరిమితం కాదు. దేశాలు, ఖండాంతరాలే దాటుతున్నది. మనుషుల అక్రమ రవాణాకు సంబంధించిన వారి జాడ తెలియనప్పుడు ఆ తల్లిదండ్రుల గుండెకోత వర్ణనాతీతం. ఇలా ఎన్నో కుటుంబాలు, ఎందరో తల్లిదండ్రులు కన్నీటి గాథలు ఏటా ప్రతిధ్వనిస్తున్నా. మన ప్రభుత్వాలు ఈ విపత్తుపై దృష్టి పెట్టినదీ, కృషి చేసినదీ నామమాత్రమే. ఈ రాక్షసకాండను నిరోధించి, నేరగాళ్లను కఠినంగా శిక్షించేందుకు అనువైన చట్టాలు తీసుకురావాలని ఐక్యరాజ్యసమితి ఎప్పుడో తీర్మానించింది. ఈ ఒడంబడిక పైన మన దేశం సంతకం చేసింది. 1976నాటి వెట్టి చాకిరీ వ్యవస్థ (నిర్మూలన చట్టం), 1956 నాటి అనైతిక తరలింపు (నిరోధక) చట్టం. భారతీయ న్యాయ సంహితలోని పలు సెక్షన్లు అక్రమరవాణాపై కఠిన శిక్షలను ఖరారు చేసాయి. ఒకసారి అక్రమ రవాణా చట్రంలో ఇరుక్కున్న బాధితులు ఆ ట్రామా నుంచి బయటపడటం చాలా కష్టం, వారి పునరావాసం, పరిహారం వంటి అంశాలలో మన కృషి చాలా పేలవంగా వుంది. బాధితులకు పునరావాసం కల్పించే విషయంలోనూ మనం వెనుకబడి వున్నాం, కేవలం నాలుగు శాతం మంది మాత్రమే ఆర్థిక సహాయం అందుకున్నారు. మరో ఐదుశాతం మంది న్యాయ సహాయం అందుకున్నారు. సుమారు 12 కోట్లు ఇందుకోసం కేటాయించినా కేవలం ఇరవై లక్షలు మాత్రమే వినియోగించినట్లు గణాంకాలు వివరిస్తున్నాయి. సామాజిక చైతన్యం వున్న వ్యక్తులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వంతో కలిసి ఈ అంశంపై పనిచేయడం ఒక పరిష్కారం. మనకు ఇప్పుడు వున్న పదమూడుయాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్లతో పాటు మరికొన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. జిల్లా స్థాయిలో బాలల సంరక్షణ కమిటీలు, రాష్ట్ర బాలలహక్కుల కమిషన్లు, ఈ అంశంపై పూర్తి దృష్టి పెట్టి అక్రమరవాణా పట్ల జాగ్రత కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం ఉంది. లేదంటే బాలలు, యువత నిరంతరం ప్రమాదం అంచుల్లోనే తమ జీవితాలు కొనసాగించవలసిన దుస్థితి ఏర్పడుతుంది. •

# విజయవాడ వార్త

## ప్రజలకు ఎటువంటి సమస్య తలెత్తనివ్వకూడదు : అదనపు కమిషనర్

**విజయవాడ కార్పొరేషన్,ఆగస్టు 4,ప్రభాతవార్త:** ప్రజలకు ఎటువంటి సమస్య తలెత్తనివ్వకూడదని అదనపు కమీషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను,ప్రధాన కార్యాలయం లోని కమాండ్ కంట్రోల్ రూంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను అదనపు కమీషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ నిర్వహించారు. ఈ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 17 ఫిర్యాదులు అధికారులు అందుకున్నారు. ఇందులో పట్టణ ప్రణాళికకు




సంబంధించినవి-7,ఇంజనీరింగ్-3, రెవిన్యూ-1,ఎస్టేట్-4,హౌసింగ్-2 అందుకున్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్,చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి,చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు,డిప్యూటీ కమీషనర్(రెవిన్యూ)జి.సృజన,జాయింట్ డైరెక్టర్ అమృత్ డాక్టర్ లత,పర్యవేక్షణ ఇంజనీర్ పి.సత్యకుమారి,పి.సత్యన్నారాయణ,డిప్యూటీ డైరెక్టర్ (హార్టికల్చర్) చంద్రశేఖర్,ఎస్టేట్ ఆఫీసర్ ఎ.శ్రీధర్,బయాలజిస్ట్ కామేశ్వరరావు,వెటరనరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బిఎస్ఎస్ సోమశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు కాంప్లెక్స్‌లో మరుగుదొడ్లు లేకపోతే ట్రేడ్ లైసెన్సులు కాన్సిల్ చేయండి : కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,ఆగస్టు4,ప్రభాతవార్త:** ప్రైవేటు కాంప్లెక్స్‌ల వారు కూడ ఖచ్చితంగా మరుగుదొడ్లు నిర్మించుకోవాలని,అధికారులు అన్ని కాంప్లెక్స్‌లు పరిశీలించి ప్రైవేటు కాంప్లెక్స్‌లో



మరుగుదొడ్లు లేకపోతే వారి ట్రేడ్ లైసెన్స్‌లను రద్దు చేయాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా ఆయన సోమవారం ఉదయం బీసెంట్ రోడ్,ఏలూరు రోడ్,లెనిన్ సెంటర్,జింఖానా గ్రౌండ్,అల్లూరి సీతారామరాజు పార్క్ ప్రాంతాలను పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలోని ప్రతి కాంప్లెక్స్‌కి ఖచ్చితంగా మరుగుదొడ్లు ఉండేటట్లు అధికారులు నిర్ధారించాలన్నారు. నగరపాలక సంస్థవైతే సరిపడా మరుగుదొడ్లు ఉండాల్సిందేనన్నారు. నగర పపరిధిలో కనీసం సర్కిల్‌కి ఒకటి ఉండేటట్లు పింక్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం సర్కిల్-3 పరిధిలో గల బెంజి సర్కిల్‌లో ఉన్న పింక్ టాయిలెట్‌లో మహిళలకు అవసరమైన వసతులు ఏమైనా ఉంటే వాటిని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్ రెడ్డి,చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు,చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్,పర్యవేక్షణ ఇంజనీర్లు పి.సత్యన్నారాయణ,పి.సత్యకుమారి,ప్రాజెక్ట్ ఆఫీసర్ (యుసిడి) పి.వెంకటనారాయణ,ఎస్టేట్ ఆఫీసర్ ఎ.శ్రీధర్,డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి,టిపిఓ గిరి,అసిస్టెంట్ సిటీ ప్లానర్లు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## దోమల నివారణకు పొగమందు పిచికారి

**ఎ కొండూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త :** ఎ కొండూరు మండలం కుమ్మరికుంట్ల తండా గ్రామంలో



సర్పంచ్ లావూరి గీతా మహాలక్ష్మి సోమవారం దోమల నివారణకు దోమలమందు ఫాగింగ్ నిర్వహించారు. అలాగే సీజనల్ వ్యాధులు అంటువ్యాధులు నివారణకు పారిశుధ్య చర్యలు తీసుకున్నట్లు సర్పంచ్ గీతా మహాలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ డి.చక్రవర్తి ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఉప సిఎం భట్టివిక్రమార్కను కలిసిన శ్రీరాం తాతయ్య

**వత్సవాయి, ఆగస్టు 4, ప్రభాతవార్త :** మండలంలోని పోలంపల్లి ఆనకట్ట తెలంగాణ రాష్ట్ర పరిధిలో ఉండుట వల్ల ఆ ప్రాంత రైతులు బూములు కోతకు గురై మునేరులో కలిసిపోవడం వల్ల ఆనకట్ట



తాత్కాలిక మరమ్మత్తులు చేయుటకు తెలంగాన రైతులు అడ్డుపడుతుండటం ఆనకట్ట తాత్కాలిక మరమ్మత్తులకు అనుమతి మంజూరు చేయించమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) కలసి కోరారు. కార్యక్రమంలో వీరితో ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పొన్నం బాలాజీ, కొటారు సత్యనారాయణ ప్రసాద్, తోట నాగమల్లేశ్వరరావు (బుజ్జి) యార్లగడ్డ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాజిల్లాలో ఐసిఐసిఐ బ్యాంకు కొత్త శాఖ ప్రారంభం


**విజయవాడ, ఆగస్టు 4, ప్రభాతవార్త :** కృష్ణాజిల్లా విజయవాడలోని కానూరులో ఐసిఐసిఐ 18వ శాఖను రిజర్వ్‌బ్యాంక్ ఆఫిండియా రీజనల్ డైరెక్టర్ ఏఐ బషీర్ ప్రారంభించారు. సోమవారం నుండి శుక్రవారం వరకు సేవింగ్స్, కరెంట్ అకౌంట్లు, ఎఫ్‌డి, ఆర్‌డి మరియు గృహ, వ్యక్తిగత, వాహన, విద్యా రుణాలు, కార్డు సర్వీసులు అందిస్తామన్నారు. ప్రతినెలా మొదటి మూడో, ఐయిదవ శనివారాల్లో ఉదయం 9.30 నుండి సా.3గం.ల వరకు పనిచేస్తుందని నిర్వహకులు తెలిపారు. 24/7 ఏటిఎం వుందన్నారు.

## ట్రిపుల్ శాండల్ శక్తితో సంతూర్‌కు మీనాక్షి చౌదరి మద్దతు

**విజయవాడ, ఆగస్టు 4, ప్రభాతవార్త :** సంతూర్ రాయల్ విప్రో తో సంరక్షణ, కాంతి అందిస్తుందని, ఇపుడు ఈ సంరక్షణ రేంజ్‌ను కొత్తగా ట్రిపుల్ సాన్డిల్‌ప్యాక్‌తో రూపొందించగా దానిని సినీనటి మీనాక్షి చౌదరి టివి యాడ్లో ప్రచారం చేస్తారని సంతూర్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. మూడు ఉత్పత్తులైన సోప్, స్యాన్డిల వుడ్‌ఫేస్‌ప్యాక్, సాన్డిల ఫేస్‌క్రీం లు మూడు దశల్లో చర్మ సంరక్షణ చేస్తాయన్నారు.

## పల్నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్‌ను ప్రారంభించిన ఐజీ,కలెక్టర్‌లు

నరసరావుపేట క్రైం, ఆగస్టు 4 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నూతన కాన్ఫరెన్స్ హాల్‌ను ఐజిసర్వశ్రేష్ఠ త్రిపాఠి, జిల్లా కలెక్టర్ పి అరుణ్‌బాబు, ఎస్పీ కె.శ్రీనివాసరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐజి మాట్లాడుతూ పోలీస్ శాఖకు హాల్ ఎంతో ఉపయోగమన్నారు. ముఖ్యంగా క్రైం రివ్యూలు, శాఖపరమైన అంతర్గత సమావేశాలు , శిక్షణా



కార్యక్రమాలఅవగాహన, తదితర కార్యక్ర మాలకు వేదికగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులతో కలిసి ఐజీ త్రిపాఠి ప్రథమ క్రైం రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. కలెక్టర్ అరుణ్‌బాబు మాట్లాడుతూ పోలీస్ అధికారులలకు శుభ:కాంక్షలు తెలిపారు. తొలుత వేద మంత్రోఛ్చారణ నడుమ ప్రారంభోత్సవం కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా పోలీస్ అధికారుల గౌరవ వందనం ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, కలెక్టర్ అరుణ్ బాబు, ఎస్పీ కె శ్రీనివాసరావులు స్వీకరించారు.



## ఆగస్టు15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

**గుంటూరు ఆగస్టు 4,ప్రభాతవార్త ప్రతినిధి**

> పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ ప్రయాణించేందుకు అవకాశం
>
> ఐడి ప్రూఫులుగా ఆధార్, ఓటర్, రేషన్ కార్డు.
>
> రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

కూటమి ప్రభుత్వం "సూపర్ సిక్స్" హామీల్లో భాగంగా మహిళలకు ఇచ్చిన ఉచిత బస్సు ప్రయాణం హామీని ఈ నెల 15 న తేదీ నుండి రాష్ట్రంలో అమలుకు శ్రీకారం చుడుతున్నట్లు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ పథకం అమల్లో ఎటు వంటి లోటుపాట్లు, విమర్శలకు అవకాశం లేకుండా రాష్ట్రంలో అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశించడం జరిగిందన్నారు. వారి ఆదేశాల మేరకు ఇటువంటి పథకాన్ని ఇప్పటికే అమలు చేస్తున్న కర్ణాటక, తమిళనాడు మరియు తెలంగాణా రాష్ట్రాలో అమలు తీరును పరిశీలించేందుకు ముగ్గురు మంత్రులతో కూడిన బృందం ఆయా రాష్ట్రాల్లో పర్యటించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందజేయడం జరిగిందన్నారు. ఈ నెల 6 వ తేదీన జరిగే క్యాబినెట్ సమావేశంలో దీనికి ఆమోదముద్ర లబించనుందని మంత్రి తెలిపారు. ఈ పథకాన్ని రాష్ట్రంలో సమర్థ వంతంగా అమలు పర్చేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగరిదన్నారు. ఈ పథకం క్రింద రాష్ట్రానికి చెందిన మహిళలు, ట్రాన్స్‌జెండర్లు ఎక్కడి నుండి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకశాన్ని కల్పించడం జరిగిందన్నారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ ప్రయాణించేందుకు అవకాశం కల్పించడం జరిగిందని, అయితే ఆధార్, ఓటర్, రేషన్ కార్డులను ఐ.డి. ప్రూఫులుగా చూపించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రంలో ఉన్న బస్సుల్లో 74 శాతం బస్సులు అంటే 6,700 బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. తద్వారా ఏడాదికి దాదాపు రూ.1,950 కోట్ల వ్యయం అవుతుందన్నారు. ఈ ఏడాది అదనంగా 3 వేల విద్యుత్ బస్సుల కొనుగోలుకు చర్యలు చేపట్టడం జరిగిందని, వచ్చే రెండెళ్లలో మరో 1,400 ఎలక్ట్రిక్ బస్సులో కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. డిమాండుకు తగ్గట్టుగా డ్రైవర్లు, మెకానిక్‌ల నియామకాలను కూడా చేపడతామన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 84 ఫిర్యాదులు

**విజయవాడ క్రైం,ఆగస్టు 4,ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం పోలీసు కమీషనరేట్‌లో నిర్వహించే వేదికలో సిపి రాజశేఖరబాబు ఆదేశాల మేరకు డిసిపి ఏబిటిఎస్ ఉదయరాణి సోమవారం వేదికను నిర్వహించారు. ఈ వేదికలో ఆమె భాధితులు,దివ్యాంగుల వద్దకు నేరుగా వెళ్ళి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకొని వాటిని త్వరగా పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీసు స్టేషన్ ఎస్‌హెచ్‌ఓలతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సోమవారం అందిన ఫిర్యాదుల్లో భూవివాదాలు,నగదు లావాదేవీలకు సంబంధించి-45, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించి-7, కొట్లాటలకు సంబంధించి-2,వివిధ మోసాలకు సంబంధించి-3,మహిళా సంబంధిత నేరాలకు సంబంధించి-5,చోరీలకు సంబంధించి-5, ఇతర చిన్న చిన్న వివాదాలు,సమస్యలు సంఘటనలకు సంబంధించి-17 ఫిర్యాదులను భాధితుల నుండి అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డిసిపితో పాటు పలువురు అధికారులు,సిబ్బంది పాల్గొని ఫిర్యాదులను పరిష్కరించడంలో సహకారాన్ని అందించారు.

## స్మార్ట్ మీటర్లు తక్షణమే నిలుపుదల చేయాలి

### సిపిఎం సిపిఐ కాంగ్రెస్ పార్టీలు

**తిరువూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త :** సిపిఎం సిపిఐ కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో జంట సినిమా సెంటర్‌లో గ్రూప్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఆ క్రమంలో సిపిఎం సిపిఐ కాంగ్రెస్ బాదుడే బాదుడు పేరుతో ట్రూఅప్ చార్జీలు రద్దు చెప్పి, అధికారంలోకి వచ్చాక మరిన్ని సుంకాల పేరుతో ప్రజలపై మరో 1150 కోట్ల భారం మోపిందన్నారు. ఈ స్మార్ట్ మీటర్‌ల వలన పీక్



పార్టీ నాయకులు మేకల నాగేంద్ర ప్రసాద్, పల్లెపాటి శ్రీనివాసరావు, మాలపాటి ఉదయ్ మాట్లాడుతూ ఆనాడు ప్రత్యక్షంగా ఉన్నప్పుడు ఆనాడు ప్రతిపక్షంగా ఉన్నప్పుడు టిడిపి మంత్రి నారా లోకేష్ స్మార్ట్ మీటర్లు పగులగొట్టమని చెప్పి, నేడు అదే ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు బిగించడం చాలా దుర్మార్గ చర్య అని గతంలో స్టేజ్ ఒక విధమైన చార్జీలు వసూలు చేస్తారని అంతేగాకుండా మీటర్ రేటు 8000 నుండి 13000 వాయిదా పద్దతిలో ప్రతి నెలా చెల్లించాల్సి ఉంటుందని ఇకపై ప్రజలు సెల్‌ఫోన్‌లాగా రీచార్జ్ చేసుకోవాల్సి ఉంటుంది కావున ప్రజలందరూ వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు.

## గ్రామ వార్డు సచివాలయాల ఉద్యోగుల సాధారణ బదిలీలలో అవినీతి అక్రమాలు

**ఎ కొండూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఎన్‌టిఆర్ జిల్లాలో వార్డు గ్రామ సచివాలయాల ఉద్యోగులకు నిర్వహించిన సాధారణ బదిల్లీలో పెద్దఎత్తున అవినీతి అక్రమాలు చోటు చేసుకోవడంతో పాటు కనీసం వార్డు గ్రామ సచివాలయాల సెక్రటరీలకు ఎటువంటి కౌన్సిలింగ్ ఎటువంటి ఆప్షన్‌లు ఇవ్వకుండానే అధికారులు ఇష్టానుసారంగా బదిలీ చేయడం పట్ల ఈ ఉద్యోగుల అధికారుల వైఖరిని తీవ్రంగా ఆక్షేపించారు. ఈ గ్రామ వార్డు సచివాలయాల ఉద్యోగులకు మ్యూచ్‌వల్ సీనియార్టీ మెరిట్‌కు ప్రాధాన్య ఇవ్వకుండా కనీసం వికలాంగ ఉద్యోగులకు కూడా పై నిబంధనలను వర్తింప చేయకుండా ఇష్టానుసారంగా బదిలీ చేయడంతో వికలాంగ ఉద్యోగులు ఆందోళన చేసిన అనంతరం కొంతమేర బదిలీల ప్రక్రియలో స్వల్ప మార్పులు చేసి కొంత ఊరట కల్పించారు. ఈ గ్రామ వార్డు ఉద్యోగుల జనరల్ ట్రాన్స్‌ఫర్స్‌లో మహిళా పోలీస్, హెల్త్ సెక్రటరీలకు మాత్రం కౌన్సిలింగ్ నిర్వహించారు. రాష్ట్రంలో గత వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామ వార్డు సచివాలయాల ఉద్యోగుల నియామకంపై ప్రస్తుత టిడిపి బిజెపి జెఎస్‌పి కూటమి ప్రభుత్వం వివక్ష చూపుతుందని అనేకమంది గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో ఎన్‌టిఆర్ జిల్లాలో ఈ ఉద్యోగుల బదిలీల ప్రక్రియలో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడి బదిలీల్లో నిబంధనలను పాతరేసి అవినీతి అక్రమాల జాతరకు తెరలేపి ఈ ఉద్యోగుల మనోభావాలను దెబ్బతీసి అభద్రతా భావాన్ని పాదుకొల్పారని పలువురు ఉద్యోగులు అధికారుల వైఖరిని దుయ్యబట్టారు. ఇకనైనా ఈ గ్రామ వార్డు సచివాలయాల సాధారణ బదిలీ ప్రక్రియలో జరిగిన అవినీతి అక్రమాలపై వెంటనే విచారణ జరిపి తగు న్యాయం చేసి ఆదుకోవాలని ఈ ఉద్యోగులు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పోచవరంలో సుపరిపాలన తొలిఅడుగు

**వత్సవాయి, ఆగస్టు 4, ప్రభాతవార్త :** వత్సవాయి మండలం పోచవరం గ్రామంలో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏసి సిఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంను టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు పార్టీ రాజకీయ కార్యదర్శి తొండపు దశరథ జనార్ధన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆయన గ్రామంలో ప్రతి ఇంటిని సందర్శించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఒక ఏడాది వ్యవధిలో ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ రూ.4వేలకు పెంపుదల, రైతులకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్‌లు పంపిణీ, అన్నా క్యాంటీన్‌లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఆగష్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.



## గుండెపోటుతో భూక్యా నాగరాజు మృతి

**ఎ కొండూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త :** ఎ కొండూరు మండలం మత్రియా తండా ఎస్టీ మహిళ గ్రామ పంచాయతీ సర్పంచ్ భూక్యా ఝాన్సీ భర్త భూక్యా నాగరాజు నాయక్ సోమవారం గుండెపోటుకు గురై పంటచేలో మృతి చెందాడు. గత సార్వత్రిక ఎన్నికల్లో మండలంలో 5 తండా గ్రామాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటుచేస్తూ గత వైసిపి ప్రభుత్వంలో భూక్యా నాగరాజు భార్య ఝాన్సీ ఇండిపెండెంట్‌గా పోటీచేసి గెలుపొందారు. భార్య సర్పంచ్‌గా ఎన్నికైన నాటి నుండి గత నాలుగేళ్లుగా సర్పంచ్‌కు చేదోడు వాదోడుగా ఉంటూ



గిరిజన తండా నూతన గ్రామ పంచాయతీ అభివృద్ధికి వివిధ శాఖల అధికారులకు ప్రజా ప్రతినిధులను కలుసుకుంటూ వారి దృష్టికి తీసుకుని సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ భార్య సర్పంచ్ ఝాన్సీకి వెన్నుదన్నుగా ఉన్న నేడు సర్పంచ్ భర్త నాగరాజు నాయక్ అకాల మృతి పట్ల గిరిజన తండా ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నాను. నాగరాజు నాయక్ మరణం పట్ల స్థానిక సర్పంచ్‌లు తదితరులు ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేస్తున్నారు.

## మంగోలులో శ్రీసీతారామస్వామి ఆలయ జీర్ణోదరణ పనులు

వత్సవాయి, ఆగస్టు 4, ప్రభాతవార్త : మంగోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సీతారామస్వామి దేవస్థానం జీర్ణోధరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి కోటి రూపాయలు నిధులు మంజూరు



కావడంతో జీర్ణోద్ధరణ పనులు ప్రారంభించారు. కార్యక్రమ పర్యవేక్షణ అధికారిగా మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ దుడకా జనార్ధనరావు, గ్రామ పెద్దలు మన్నె నారాయణరావు, పూజలురు వైదిక సాంప్రదాయంలో పూజా క్రతువులు నిర్వహించడమైనది.

## అలుపెరుగని పోరాట యోధుడికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ప్రశంసలు

**ఎ కొండూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త :** నాయకత్వం వహించేటప్పుడు సేవకుడిగా నిస్వార్ధంగా ఉండాలని అనంత సహనం కలిగి ఉండాలని అప్పుడు విజయం మీదే అన్న స్వామి వివేకానంద మాటలను నిజం చేస్తున్నాడు. రేపూడి తండాకు చెందిన బాణావతు గోపిరాజు గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలు చేసి తిరువూరు నియోజకవర్గ స్థాయిలో గిరిజన తండా గ్రామాల్లో గిరిజన లంబాడాలు ఎదుర్కొంటున్న కిడ్నీ మహమ్మారి వ్యాధి సమస్యపై గోపిరాజు సమరశీల పోరాటాలు చేశారు. తిరువూరులో కిడ్నీ ఆసుపత్రి ఏర్పాటులో తనవంతు పాత్రను పోషించి మండలంలో కిడ్నీ ప్రభావిత తండా ప్రాంతాల్లో అమాయక గిరిజనులు కిడ్నీ మహమ్మారి వ్యాధికి గురై పిట్టల్లా రాలిపోతుండడాన్ని జీర్ణించుకోలేని గోపిరాజు కిడ్నీ వ్యాధికి మూలాలను తెలుసుకునేలా అధికార యంత్రాంగాన్ని కదిలించి ప్రజా ప్రతినిధులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి శక్తివంచన లేకుండా తనవంత కృషిని ఈ ప్రాంత గిరిజనులు ప్రశంసిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా కిడ్నీ రంగంలో నిపుణులైన వైద్యాధికారులను ఎ కొండూరు మండలంలో కిడ్నీ ప్రభావిత గ్రామాల్లో పర్యటించేలా విశేష కృషి చేశారు. ఈ కిడ్నీ వ్యాధిని శాశ్వితంగా నిర్మూలించే విధంగా ప్రభుత్వాలు అమలు చేయాల్సిన పథకాలు కర్తవ్య నిర్వాహణ ఆరోగ్యపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల వంటి పలు అంశాల గురించి పెద్ద ఎత్తున రీసెర్చ్ చేశారు. గిరిజనులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై సమగ్ర అధ్యయనం చేసిన నేతగా పోరాట పటిమలో ధీశాలిగా ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటుగా జాతీయ స్థాయి గిరిజన నేతగా మంచి గుర్తింపు పొందారు. 2006 స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపిటిసి మెంబర్‌గా పోటీ చేసి గెలుపొంది 2013 వరకు ప్రజా సేవకుడిగా పనిచేశారు. వివిధ ప్రజా సంఘాల్లో పనిచేసిన గోపిరాజు శక్తివంచన లేకుండా పనిచేస్తూ అధికారుల ప్రజా ప్రతినిధుల మన్ననలను పొందారు. గిరిజనుల హక్కుల కోసం వారి సంస్కృతి సాంప్రదాయాల కోసం నికరంగా నిలబడి నిస్వార్ధంగా పనిచేసిన గోపిరాజు సేవలను గుర్తించి పలు వేదికలపై పలువురు కలెక్టర్లు ఆర్డీవోలు మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపిలు ఘనంగా సన్మానించి వివిధ సందర్భాల్లో సత్కరించడం గోపిరాజు సేవా భావానికి గీటురాయి. ప్రస్తుతం తిరువూరు నియోజకవర్గంలో అధికార తెలుగుదేశం పార్టీలో కీలక నేతగా గోపిరాజు నాయక్ పనిచేస్తున్నారు. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)ల ఆశీస్సులతో ప్రజా సంక్షేమం కోసం



పాటుపడుతున్నారు. ఈ నియోజకవర్గంలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతున్న గోపిరాజుకు కూటమి ప్రభుత్వం తరపున ఎస్టీ కమీషన్ మెంబర్‌గా నామినేట్ చేయడానికి టిడిపి శ్రేణులు నాయకులు ప్రతిపాదించారు. విజనరీ సిఎం చంద్రబాబు, డైనమిక్ యువ మంత్రి సిఎం తనయుడు నారా లోకేష్ బాబు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావులు గోపిరాజు సేవలను పలువేదికల్లో ప్రస్తావించిన విషయం గమనార్హం. గత ప్రభుత్వంలో ఉన్న కేంద్ర మంత్రి నారాయణ స్వామి కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి భారతీ పవర్‌ను అప్పట్లో కలుసుకోగా గోపిరాజు ఇంకా ఎన్నో సేవలు గిరిజనుల అభివృద్ధికి సంక్షేమానికి నిరంతర కృషి సల్పాలని కితాబిచ్చారు.

## 5పార్ట్స్‌ఆఫ్ నీం ఫార్ములాతో కొత్త హిమాలయ వెల్నెస్ ఫేస్వాష్

**విజయవాడ, ఆగస్టు 4, ప్రభాతవార్త :** మొటిమల బారినుండి చర్మసంరక్షణకోసం సరికొత్త 5 పార్ట్స్ ఆఫ్ నీం ఫార్ములాతో హిమాలయ వెల్నెస్ ఫేస్వాష్ ను రూపొందించామని హిమాలయ వెల్నెస్ కంపెనీ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ బిజినెస్ డైరెక్టర్ రాజేష్ కృష్ణమూర్తి, జిఎం అభిషేక్ ఆశత్ లు తెలిపారు. లేత ఆకులు, పువ్వులు, పండ్లు, కాండం వంటి వేపలోని ఐదు శక్తివంతమైన భాగాలతో కూడిన ఆయుర్వేద ప్రకృతి నుండి రూపొందించిన ఈ ఫేస్వాష్ మొటిమలను విచ్ఛిన్నం చేయడానికి, మచ్చలు తగ్గించడంలో సహాయపడుతుందన్నారు.

## ప్రసిద్ధ ఫంగిసైడ్ బ్రాండ్ బవిస్టిన్‌కు 50 ఏళ్ళు

**అమరావతి, ఆగస్టు 4, ప్రభాతవార్త :** దేశంలో ప్రముఖ వ్యవసాయంలో నమ్మకమైన అంతర్వాహిక శిలీంద్ర నాశినిగా పేర్గాంచిన బవిస్టిన్ ఇపుడు 50ఏళ్ళ విజయవంతమైన ప్రయాణాన్ని గర్వంగా ప్రకటిస్తున్నట్లు సంస్థ ప్రతినిథులు తెలిపారు. పరిశోధన ఆధారిత అగ్ర రసాయన సంస్థ క్రిస్టల్‌క్రాప్ ప్రొటెక్షన్ లి. తమ ఐకానిక్ బ్రాండ్ బవిస్టిన్ స్థిరమైన పనితీరు, నమ్మకమైన ఫలితాలను దశాబ్దాలుగా అందిస్తూ తమ వాగ్దానాన్ని నిలబెడుతోందన్నారు.

## 2047 నాటికి అందరికి బీమా సౌకర్యం లక్ష్యం

**విజయవాడ, ఆగస్టు 4, ప్రభాతవార్త :** 2047 నాటికి అందరికి బీమా కల్పించాలనే ప్రభుత్వ సంకల్పాన్ని లక్ష్యంగా చేసుకుని తాము ఏయు స్మాల్‌ఫైనాన్స్ బ్యాంక్‌తో వ్యూహాత్మక కార్పొరేట్ ఏజన్సీ భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు ఎస్బీఐ లైఫ్‌ఇన్సూరెన్స్ ప్రతినిథులు వెల్లడించారు. దేశవ్యాప్తంగా బీమా సొల్యూషన్స్ ఈ భాగస్వామ్య లక్ష్యం అన్నారు.

## చంద్రన్న బీమా కార్యకర్తల కుటుంబాలకు గొప్ప ధీమా : మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, ఆగస్టు4, ప్రభాతవార్త:** తెలుగు దేశం సైనికుల సంక్షేమం, సంతోషానికి టిడిపి అధినాయకత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తుందని, ప్రమాదవశాత్తు మరణించిన కార్యకర్తల



కుటుంబాలను ఆదుకోవడం, కార్యకర్తల పిల్లల యోగక్షేమాలు, చదువు సంధ్యలు చూడటంలో పార్టీ ఎప్పుడూ ముందుంటుందని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశపెట్టిన చంద్రన్న భీమా నిజంగా లక్షలాది కుటుంబాలకు గొప్ప ధీమాగా నిలుస్తుందని ఆయన తెలిపారు.

**పున్నారావు, పోతురాజు కుటుంబాలకు అండగా ఉంటాం :** ఇటీవల కాలంలో రెండు వేర్వేరు దుర్ఘటనలలో ప్రమాదవశాత్తు మరణించిన ఇద్దరు టిడిపి కార్యకర్తల కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రమాద భీమా పరిహార చెక్కులు అందించారు. పట్టణానికి చెందిన దాసరి పున్నారావు, యడ్లపాడు మండలం మైదవోలు గ్రామానికి చెందిన పల్లపు పోతురాజులు ఇటీవల మరణించిన నేపధ్యంలో ప్రత్తిపాటి సోమవారం వారి కుటుంబసభ్యులతో మాట్లాడి ఒక్కో కుటుంబానికి పార్టీ అందించిన రూ 5లక్షల విలువైన చెక్కులను అందించారు. అనంతరం వారి కుటుంబ పరిస్థి తులను అడిగి తెలుసుకున్నారు. పార్టీ పటిష్టత, గౌరవం కోసం పాటుపడిన పున్నారావు, పోతు రాజుల ఆత్మశాంతి కలగాలని ప్రత్తిపాటి ఆకాంక్షిం చారు. పార్టీ అన్నివిధాలుగా ఆ కుటుంబా లకు అండదండలుగా ఉంటుందని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు.

**యువనేత లోకేష్ సారధ్యంలో పార్టీ మరిన్ని విజయాలు సాధిస్తుంది**

దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేనంత కార్యకర్తల బలం టిడిపికి ఉందని, వారే పార్టీ సైన్యమని ప్రజలకు మంచి చేయడంలో వారు నిస్వార్ధంగా తమ సేవలు అందిస్తారని ప్రత్తిపాటి



అన్నారు. అటువంటి కార్యకర్తలను ఆదుకోవాలన్న ధృడచిత్తంతో పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ప్రమాదభీమా సౌకర్యం కల్పించారని అన్నారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా లోకేష్ భాధ్యతలు స్వీకరించాక పార్టీకి యువరక్తం ఎక్కించి నూతనోత్తేజం తీసుకొచ్చారని ప్రత్తిపాటి తెలిపారు. లోకేష్ సారధ్యంలో పార్టీ ఇటీవలే కోటిసభ్యత్వాలు పూర్తిచేసుకుందని, కోటిమంది సైన్యాన్ని నడిపించడంలో వారి సాధకబాధకాలు తెలుసు కోవడంలో యువనేత లోకేష్చురుగ్గా వ్యవహరిస్తు న్నారని అన్నారు. సొంత సోదరుడిలా అన్నివేళలా కార్యకర్తలకు అండగా నిలుస్తున్న లోకేష్ నాయకత్వంలో పార్టీ మరిన్ని విజయాలు సాధిస్తుందని ప్రత్తిపాటి ఆశాభావం వ్యక్తం చేశారు.

## కారుమంచి పీఏసీఎస్ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం

**శావల్యాపురం, ఆగస్టు4, ప్రభాతవార్త:** మండలం లోని కారుమంచి గ్రామం పీఏసీఎస్ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ ప్రభుత్వ



చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు, జిల్లా తెదేపా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావులు హాజరై కమిటీ సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు.

ఈ సందర్భంగా చీఫ్‌విప్ జీ.వీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో సొసైటీలు రైతులకు మెరుగైన సేవలు అందించే దిశగా పని చేయాలన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారని ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు.

## సుఖీభవ పొందని రైతులు దరఖాస్తు చేసుకోండి

**యడ్లపాడు, ఆగస్టు 4, ప్రభాతవార్త :** సాంకేతిక కారణాలతో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా నగదు పొందని రైతులు గ్రామ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ విజయశ్రీ సోమవారం తెలిపారు. తహశీల్దార్ కార్యాలయంలో ఆమె వివరిస్తూ కొందరు భూయజమానులు పొలం,



ఆధార్ వివరాలు వెబ్‌ల్యాండ్‌లో తప్పుగా నమోదు కావటంతో అన్నదాత సుఖీభవ నగదు జమ కాలేదన్నారు. సదరు రైతులు సచివాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్ వద్ద ఆధార్, పట్టాదారు, పాసుపుస్తకం, అడంగల్, 1బీ నకలుతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుదారుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసిన అనంతరం అన్నదాత సుఖీభవ పథకం నగదు లబ్దిదారుల ఖాతాల్లో జమ అవుతుందన్నారు. రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించటానికి చర్యలు తీసుకోవాలని వీఆర్వోలకు సమీక్ష సమావేశం నిర్వహించామ్నారు.

## హెపటైటిస్ ఏ వైరస్ వ్యాధి పట్ల ఆందోళన వద్దు : డాక్టర్ ఐలా శ్రీనివాస్

**నరసరావుపేట టౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త :** హెపటైటిస్ ఏ వైరస్ వలన వచ్చే ఆరోగ్యపరమైన సమస్యలకు పూర్తి స్థాయిలో చికిత్స అందించవచ్చని శంకుతల హాస్పిటల్స్ ఎండి డాక్టర్ ఐలా శ్రీనివాస్ అన్నారు. స్థానిక వైద్యశాలలో ఆదివారం వారు మాట్లాడుతూ కలుషిత ఆహారం వలన, కలుషిత నీటి వలన వైరస్ వ్యాప్తి జరుగుతుందన్నారు. అత్యధికంగా రద్దీగా ఉండే రెస్టారెంట్‌లు, హోటల్స్ లో ఎక్కువగా ఒకరి నుండి మరోకరికి హెపటైటిస్ ఏ వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతుందన్నారు. దీంతో పాటు వసతిగృహాలు, స్కూల్స్‌లోనూ చిన్నారులకు వారి నుండి కుటుంబసభ్యులకు వైరస్ వస్తుందన్నారు. వ్యాధి రాకుండా ఉండేందుకు రెండు విడతాలలో



వ్యాక్సీన్ తీసుకోవాల్సి ఉంటుందన్నారు. దీని వలన వైరస్ త్వరగా శరీరంలోకి చేరే అవకాశం ఉండదన్నారు. పూర్తిగా నయం చేసే వ్యాధికి తగిన జాగ్రత్తలు అవసరమని ఈ సందర్భంగా శంకుతాల హాస్పిటల్స్ ఎండి డాక్టర్ ఐలా శ్రీనివాస్ వివరించారు.

## కే-రిడ్జ్ స్కూల్‌లో ముగిసిన రాష్ట్ర స్థాయి ఫ్లోర్‌బాల్ పోటీలు

**రొంపిచర్ల, ఆగస్టు 4 ప్రభాతవార్త :** నరసరావుపేట కే-రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో రెండు రోజుల పాటు నిర్వహించిన రాష్ట్రస్థాయిఅండర్-14, అండర్-19 బాల, బాలికల పోటీలు సోమవారం ముగిసాయి. ఈ పోటీలలో



వివిధ జిల్లాల నుండి 220 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారని పాఠశాల ఛైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు తెలిపారు. బాలురు అండర్-19 విభాగంలో కృష్ణ జిల్లా ప్రథమ స్థానం సాధించింది. రెండవ స్థానం తిరుపతి, 3వ స్థానంలో పల్నాడు జిల్లా జట్లు వరుసుగా నిలిచాయి. అదే విధంగా బాలికల అండర్-19 విభాగంలో ప్రథమ స్థానం తిరుపతి, రెండవ స్థానం కృష్ణ, 3వ స్థానంలో పల్నాడు జిల్లా జట్లు గెలుపొందాయి. అండర్-14బాలురు విభాగంలో మొదటి స్థానం ఐడీపిఎస్, రెండవ స్థానం పల్నాడు జిల్లా, మూడవ స్థానంలో కర్నూలు జిల్లా జట్లు నిలిచాయి. బాలికల అండర్-14 విభాగంలో ప్రథమ స్థానం తిరుపతి, రెండవ స్థానం సత్యసాయి జిల్లా జట్టు, 3వ స్థానం అనంతపురం జట్లు గెలిచాయి. కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు, డైరెక్టర్ కె నాసరయ్య, ఫ్లోర్‌బాల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోసఫ్, పాఠశాల ఇంచార్జి కోట బాపూజీ, ఫ్లోర్ బాల్ సంయుక్త కార్యదర్శి ఎం కిషోర్‌బాబు, సురేంద్రలు విజేతాలకు బహుమతులు అందించారు.

## ఎరువుల దుకాణాలలో తనిఖీ

**యడ్లపాడు, అగస్టు 4, ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ పల్నాడు వారి అదేశానుసారముగా మండలంలోని ఎరువుల దుకాణాలను తహశీల్దార్ విజయశ్రీ, ఎవో హరిప్రసాద్, ఇన్‌చార్జ్ ఎంపీడీవో షేక్ జాకీర్‌హుసేన్ సోమవారం తనిఖీ నిర్వహిం చారు. యడ్లపాడు గ్రామంలోని మన గ్రోమోర్ సెంటర్, వికేపి అగ్రో ట్రేడర్స్ సంబంధించిన ఎరువుల తనిఖీ నిర్వహించారు. ఇందులో షాపు నందు నిలువ ఉన్న ఎరువులను స్టాక్ రిజిస్టర్



నిల్వ మరియు ఈపాస్ నిలువలతో సరిచూశారు. అలాగే నిత్యవసరాల చట్ట ప్రకారం ధరలు పట్టిక లైసెన్స్ వంటివి డిస్‌ప్లె ఉన్నవి లేని పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ విజయశ్రీ వివరిస్తూ ఎరువులు అధిక ధరలు అమ్మరాదని, అలాగే ప్రతి బస్తాను ఈపాస్ ద్వారా బిల్లు చేయవలెనని తెలిపారు. ఈ సందర్భంగా ఎవో వివరిస్తూ రైతులు అధీకృత డీలర్ వద్దనే ఎరువులు కొనుగోలు చేయవలెనని, అలాగే రైతులు తప్పనిసరిగా బిల్లు పొందవలెనని, ఎవరైనా అధిక ధరలు అమ్మిన అనధికారిక విలవలు ఉంచినా వాటి వివరములను స్థానిక వ్యవసాయ అధికారికి తెలిపినచో చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయన్నారు.

## సాగునీటి వినియోగదారుల సంఘం భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే

**రొంపిచర్ల, ఆగస్టు 4 ప్రభాతవార్త :** మండలంలోని వీరవట్నం గ్రామంలో సోమవారం సాగునీటి వినియోగదారుల సంఘం నూతన భవనం సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ప్రారంభించారు. పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, ఎంరామారావు, సంఘం అధ్యక్షులు చిరుమామిళ్ల మల్లి ఖార్జునరావు , పార్టీ నాయకులు



కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి నూతనంగా ప్రారంభించిన భవనం ఉపయోగపడలన్నారు. సంఘాలు నిత్య ం రైతులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. రైతులకు నీటి సరఫరా, నిర్వహణ, సాగుకు అవసరమైన పెట్టుబడులు, ఎరువులు, విత్తనాలు వంటివి అందుబాటులో ఉంచలన్నారు. రాష్ట్రంలో 1022 సాగునీటి వినియోగదారుల సంఘాలు ఉన్నట్లు తెలిపారు. ఈ సంఘాలు సాగునీటి పంపిణీ వ్యవస్థలో కీలక భూమిక నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నీటి పంపిణి మెరుగుదల కారణంగా 15-20శాతం రైతుల ఆదాయం వృద్ధి సాధ్యమైందన్నారు. అన్నదాతలు ఎదుర్కొనే సమస్యలకు స్థానిక వ్యవసాయ భవనం ద్వారా పరిష్కారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు ఉన్నారు.

## నేడు లక్ష తులసీ దళార్చన

**పొన్నూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త:** స్థానిక వాసవీకన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవాలయ ప్రాంగణంలో కొలువై ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవాలయంలో మంగళవారం లక్ష తులసీ దళార్చన మహోత్సవాన్ని నిర్వహిస్తు న్నట్లు దేవాలయం కమిటి ఛైర్మన్ కోటా రవిశంకర్ తెలిపారు. శ్రావణ మాస మొదటి ఏకాదశిని పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఉదయం 7గంటకు విష్వక్సేన పూజ, పుణ్యాహవాచన, 8గంటలకు ఉత్సవమూర్తికి విశేష పంచామృత అభిషేకం, 10గంటలకు లక్ష తులసీ దళార్చన, మధ్యాహ్నం 2గంటలకు నీరాజ మంత్ర పుష్పం, చతుర్వేద పారాయణ, తీర్థప్రసాద గోష్ఠి కార్యక్రమం జరుగుతుందన్నారు. పూజలో పాల్గొనే భక్తులు కమిటీవారిని సంప్రందించాలన్నారు. దాతలచేత ఉత్సవ మూర్తులకు తులసీ దళార్చన చేయించడం జరుగుతుందన్నారు.

## విజయవంతమైన నంద్యాల హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం

రొంపిచర్ల, ఆగస్టు 4 ప్రభాతవార్త : పట్టణంలోని నంద్యాల హాస్పిటల్స్‌లో సోమవారం ప్రముఖ వైద్యులు డాక్టర్ నంద్యాల రాంప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. జిల్లా ప్రభుత్వాసుపత్రి అభివృద్ది కమిటి ఛైర్మన్



డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి వైద్య శిబిరం ప్రారంభించారు. ఉచిత వైద్య సేవలందించిన వైద్యులను వారు అభినందించారు. జిల్లాలోని సామాన్యులకు సంబంధించి ఆరోగ్య పరమైన సమస్యలకు ఆర్థిక భారం ఇటువంటి శిబిరాల ద్వారా తగ్గించే అవకాశం ఉంటుందన్నారు. వైద్యులతో పాటు సేవలందించిన సిబ్బందిని డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి అభినందించారు. డాక్టర్ రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ తమవైద్య శిబిరానికి 200మందికి పైగా రోగులు హాజరు కావటం జరిగిందన్నారు తమతో పాటు డాక్టర్ ప్రదీప్‌కుమార్, డాక్టర్ మోనిక గోపాలం లు వైద్య పరీక్షలు , సేవలందించారని పేర్కొన్నారు. 3000 వేల రూపాయాలు విలువ చేసే సిబిపి, సిఆర్‌పి, ఆర్‌బిఎస్, ఎక్సే రే, ఈసిజి, పిఎఫ్‌టి తదితర ఆరోగ్య పరీక్షలు ఉచితంగా నిర్వహించటం జరిగిందన్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించామని తెలిపారు. వైద్య శిబిరానికి సహకారం అందించిన వారికి ఈ సందర్భంగా డాక్టర్ నంద్యాల రాంప్రసాద్‌రెడ్డి కృతఘ్నతలు తెలిపారు.

## క్వారీ ఘటనలో ఆరుగురు కూలీలు మృతిచెందడం బాధాకరం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, ఆగస్టు4, ప్రభాతవార్త:** క్వారీ ప్రమాద ఘటనలో ఆరుగురు కూలీలు మృతి చెందడం ఎంతో బాధాకరమని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి అన్నారు. సోమవారం ప్రత్తిపాటి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా బల్లికురవ క్వారి ప్రమాద ఘటనలో గ్రావెల్ క్వారిలో మట్టిచరియలు విరిగిపడి అక్కడ పనిచేసే కూలీలు దుర్మరణం చెందారన్న వార్త



తనకు దిగ్భ్రాంతికి గురిచేసిందని ప్రత్తిపాటి తెలిపారు. మృతుల కుటుంబాలను క్వారీ యాజమాన్యం తగిన విధంగా ఆదుకోవాలి, గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని ప్రత్తిపాటి కోరారు. పొట్టకూటికోసం ఒడిశా నుంచి వచ్చినవారు ఇక్కడ పనిచేస్తూ మరణించడం నిజంగా విచారించాల్సిన విషయమని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రత్తిపాటి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. క్వారీ యాజమాన్యం భవిష్యత్‌లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. అప్పుడే ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని ప్రత్తిపాటి తెలిపారు.

## రైతులకు ఎరువులు సకాలంలో అందించాలి : మాజీమంత్రి విడదల రజిని

**చిలకలూరిపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త:** రైతులకు ఎరువులు సకాలంలో అందించాలని మాజీమంత్రి విడదల రజిని కోరారు. వైసిపి అధినేత జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం వైసిపి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు ఈ మేరకు వినతిపత్రాన్ని అందిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రైతులకు ఎరువులు



(యూరియా డిఏపి) కొరత ఏర్పడిందని అన్నారు. రైతుల కష్టాలను గమనించి వెంటనే రైతులకు సకాలంలో ఎరువులు అందించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడు, సత్తెనపల్లి వైసిపి ఇన్‌చార్జి గజ్జల సుధీర్‌భార్గవరెడ్డి, మరియు పలువురు వైసిపి నాయకులు పాల్గొని వినతిపత్రం అందించారు.

## దళితుల శ్రేయస్సు ఆర్థిక సామాజిక అభివృద్ధి స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ ధ్యేయం

**గుంటూరు విద్య, ఆగస్టు 4, ప్రభాతవార్త :** దళితుల శ్రేయస్సు ఆర్థిక సామాజిక సాంఘీక అభివృద్ధి స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ ధ్యేయమని స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు. విజయ వాడలోని అజిత్‌సింగ్ నగర్ పార్టీ కార్యా లయంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల పార్టీ ఇన్‌చార్జీల సమావేశంలో ఏసుబాబు మాట్లాడారు. గుంటూరుజిల్లా మినహా ఈ సందర్భంగా ఆయన ఆయా జిల్లాల్లో ్లని కమిటీల పనితీరు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా జిల్లాల నివేదికలను పరిశీలించి పలు సూచనలు సలహాలను అందించి దిశానిర్ధేశం చేశారు. కార్యకర్తలతో పాటు నాయకులు కూడా నిరంతరం ఆకుంఠ దీక్షతో ముందుకు నడవాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామస్థాయినుండి జిల్లాస్థాయి వరకు కమీటీలను ఖచ్చితమైన ప్రమాణాలతో మరింత పకడ్బందీ దిశగా తీసుకెళ్ళనున్నట్లు వెల్లడించారు. ఎస్సీ జాబితాలోని 59 ఉపకులాల వారు సామాజిక సాంఘీక న్యాయం జరగడానికి ఉప వర్గీకరణ ఎంతగానో దోహద పడిందని పేర్కొన్నారు. దీన్ని సాధించడానికి గడచిని 30సంవత్సరాలకు పైగా ఎమ్మార్పిఎస్ చేసిన కృషిని ఈ సందర్భంగా ఏసుబాబు మాదిగ ప్రస్తావించారు. కార్యక్రమంలో వివిధ జిల్లాల నుండి వచ్చిన ఇన్‌చార్జీలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఫ్లోర్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో ఐడిపిఎస్ విద్యార్థుల ప్రతిభ

**రొంపిచర్ల, ఆగస్టు 4 ప్రభాతవార్త :** నరసరావుపేటలో నిర్వహించిన 19వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫ్లోర్‌బాల్ ఛాంపియన్‌షిప్ అండర్-14విభాగంలో ఐడిపిఎస్ విద్యార్థులు మంచి ప్రతిభ చూపి విజేతలుగా నిలిచారు. పాఠశాలలో సోమవారం నిర్వహించిన



విద్యార్థుల అభినందన కార్యక్రమంలో వివరాలను పాఠశాల ఛైర్మన్ డాక్టర్ నాగోతు ప్రకాష్ తెలిపారు. 13 జిల్లాల నుండి వందల సంఖ్యలో హాజరైన విద్యార్థులలో మంచి ప్రతిభను తమ విద్యార్థులు ప్రదర్శించటం జరిగిందన్నారు. ప్రథమ స్థానంలో నిలిచి పాఠశాలకు రాష్ట్ర స్థాయిలో మంచి పేరు తీసుకుని వచ్చారని తెలిపారు. విద్యార్థులకు శిక్షణ అందించిన పిఈటీలు సురేంద్ర, ప్రిన్సిపాల్ రేఖ ఫులేకర్‌లనుఛైర్మన్ డాక్టర్ నాగోతు ప్రకాష్, డైరెక్టర్ నాగోతు సబిత లు అభినందించారు.

## మెరిట్ విద్యార్థులకు యోగా సర్టిఫికెట్లు అందించిన ఎమ్మెల్యే

**నరసరావుపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త :** యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ పల్నాడు జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన పోటీలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు హాజరయ్యారు. పట్టణ ప్రముఖ వైద్యులు, శ్రీ దత్తా హాస్పిటల్స్ ఛైర్మన్ డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్ అసోసియేషన్ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక శిశుమందిర్‌లో నిర్వహించిన కార్యాక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ యోగా కార్యక్రమంతో వచ్చే ఆరోగ్యం గురించి వివరించారు. చిన్నతనం నుండే యోగా ఒకఅలవాటుగా



మార్చుకోవాలని సూచించారు. అసోయేషన్ చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. అదే విధంగా క్రీడా స్పూర్తి తో ఉండాలని కోరారు. మెరిట్ విద్యార్థులకు కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుతో పాటు డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్ బహుమతులు, సర్టిఫికేట్లు అందించారు. కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు

నరసరావుపేట టౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త : తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం మొదటి సంవత్సరం విద్యార్థులకు అవగాహన తరగతులు నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వైవి నారాయణ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.




ముఖ్యఅతిథులుగా కళాశాల ఛైర్మన్ బొల్లా బ్రహ్మనాయుడు, వైస్ ఛైర్మన్ బత్తిన నాగేశ్వరరావు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రావెల సత్యనారాయణ, నలబోతు వెంకట్రావ్, దండా బ్రహ్మనందంలు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ కళాశాల పల్నాడులో రైతు కుటుంబాలలోని విదా ్యర్థుల కొరకు ఇంజనీరింగ్ విద్యాను అందించటమే లక్ష్యంగా స్థాపించటం జరిగిందన్నారు. విద్యార్థులతో పాటు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా కళాశాల నిర్వహించటం జరుగుతుందన్నారు. విద్యార్థుల భవిష్యత్, వారికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించటమే తమ కర్తవ్యంగా భావించి సౌకర్యాలు, ప్రయోగశాలలు, సాఫ్ట్ స్కిల్స్ పెంపొందించే తరగతులు నిర్వహించటం జరుగుతుందన్నారు. కళాశాలకు సంబంధించిన వివిధ అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు వారి తల్లి దండ్రులకు ప్రిన్సిపాల్ డా.వైవి నారాయణ వివరించారు.

## ఎరువులు,పురుగు మందుల షాపుల్లో ఆకస్మిక తనిఖీలు

**వినుకొండ, ఆగస్టు4, ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల తహశీల్దార్ సురేష్‌నాయక్, మండల వ్యవసాయాధికారిణి జి.వరలక్ష్మిలు పట్టణంలోని ఎరువులు, పురుగు మందుల షాపుల్లో సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. షాపు లైసెన్స్, బిల్ పుస్తకాలు, స్టాక్ రిజిస్టర్



ప్రకారం ఎరువుల నిల్వలు పరిశీలించారు. ఎరువులు కొనుగోలు చేసిన రైతులను చరవాణి ద్వారా సంప్రదించి ఎమ్మార్పీకి విక్రయాలు జరిగాయా లేదా అని విచారించారు. డీలర్లు ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా బిల్లులు అందజేయాలన్నారు. ఎమ్మార్పీకి మించి విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీహరి, ఏఈవో ఆరీఫ్, దినకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ చూపిన ఆర్యవైశ్య విద్యార్థులకు ప్రోత్సాహకాలు

**మాచర్ల, ఆగస్టు 4 ప్రభాతవార్త:** అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఆర్యవైశ్య విద్యార్థులకు త్వరలో జరగబోయే కార్యక్రమంలో నగదు ప్రోత్సాహకాలు అందజేయనున్నట్లు ఆర్యవైశ్య విద్యానిధి అధ్యక్షులు జేవీకేఎన్ ప్రసాద్ తెలిపారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ మాచర్ల పట్టణంలో చదివిన ఆర్యవైశ్య విద్యార్థులు 10వ తరగతి, ఇంటర్, ఎంసెట్ పరీక్షల్లో ప్రతిభ కనవరచిన విద్యార్థులు 9491218777 ఫోన్ నంబర్‌కు వారి మార్కు లిస్టులు, ఫోన్ నంబరు, ఇతర వివరాలు పంపి సంప్రదించాలని కోరారు. కమిటీ నిర్ణయం మేరకు దాతల సహకారంతో నగదు ప్రోత్సహకాలను అందజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని ఆర్యవైశ్య విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఆవోప కార్యదర్శి ఓరుగంటి చెన్నకేశవరావు, తిరివీధుల వెంకట నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్‌కు 5అర్జీలు

### -తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్


**పొన్నూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్)కు సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాల యంలో జరిగిన కార్యక్రమంలో వివిధ సమస్యలకు సంబంధించి ఐదు అర్జీలు అందినట్లు తహ



శీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ తెలిపారు. అందులో రెవెన్యూకు సంబంధించి-4, సర్వేకి సంబంధించి ఒక అర్జీ వచ్చినట్లు చెప్పారు. వీటిని పరిష్కారం నిమిత్తం ఆయా విభాగాలకు పంపినట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పిజీఆర్ఎస్ అనేది ఒక చక్కటి వేదిక అని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సూపరిం టెండెంట్ ఆలేటి మాధవి, ఈఓపిఆర్డీ మల్లికార్జునరావు, వ్యవసాయ విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇన్నర్‌వీల్‌కు నూతన కార్యవర్గం


**పొన్నూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త:** ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ పొన్నూరు నూతన కమిటీని ఎన్నుకుంది. ఈ మేరకు అందుకు సంబంధించిన వివరాలను కమిటి సభ్యులు విడుదల చేశారు. ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా నగరాజకుమారి, ఎం.రాధిక ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక ఇన్నర్‌వీల్ క్లబ్ కార్యాలయంలో ఈ ఎన్నికను నిర్వహించారు. నూతన కార్యవర్గ




సభ్యులచే ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమ అధికారి కొత్తమాసు పద్మజ ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టులో భాగంగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ క్లబ్ సభ్యత్వాన్ని పెంచడంతోపాటు క్లబ్ తరపున శక్తివంచన లేకుండా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. క్లబ్ సభ్యుల నమ్మకాన్ని వమ్ముచేయకుండా ముందుకు నడుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షురాలు సరోజిని ఉన్నారు.

## పంచాయితీ కార్యదర్శులతో ఎంపిడివో కార్యాలయంలో సమీక్ష,సమావేశం

**నూజెండ్ల, ఆగస్టు4, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన నూజెండ్ల మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందితో ఎంపిడివో ఉమాదేవి సోమవారం సమీక్ష, సమావేశం నిర్వహించారు. పి4, స్వమిత్వ, సిటిజన్ ఫీడ్ బ్యాక్ తదితర సర్వేలు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.




కార్యక్రమంలో డీటి సత్యనారాయణ ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమ బోర్డును పునఃప్రారంభించాలి

### భవన నిర్మాణ కార్మిక సంఘాల డిమాండ్

**పొన్నూరు, ఆగస్టు 4,(ప్రభాతవార్త):** ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ అయిన భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పున :ప్రారంభించాలని భవన నిర్మాణ కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం, ఏఐటీయుసి రాష్ట్ర పిలుపు మేరకు స్థానిక ఐలాండ్



సెంటర్‌లో పోస్టు కార్డుల ఉద్యమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు గుంటూరు ఏడుకొండలు,వుప్పాల సత్యనారాయణ,ఆరేటి రామారావు మాట్లాడుతూ భవన నిర్మాణ సంక్షేమ బోర్డును గత వైకాపా ప్రభుత్వం జీవో నెం.1214ను ప్రవేశపెట్టి బోర్డులో ఉన్న రూ.12వందల కోట్లను ప్రభుత్వ అవసరాలకు దారి మళ్లించిందన్నారు. దీని వల్ల భవన నిర్మాణ కార్మికులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంక్షేమ బోర్డును పునఃప్రారంభిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న క్లైయిములను తక్షణమే పరిష్కరించాలన్నారు. కార్మికులందరి చేత ఒట్టు వేయించుకొని గద్దెక్కి 13నెలలు పూర్తి అవుతున్నా ఇంతవరకు హామీ నిలబెట్టుకోకపోవడం విచారకరమన్నారు. ఈ విషయమై రాష్ట్ర సంఘం పిలుపు మేరకు పోస్టుకార్డుల ఉద్యమాన్ని చేపట్టామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు కార్డులను ప్రాయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి రోశయ్య, శివాజీ,రంగారావు, వీరయ్య, సాంబశివరావు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# పనిచేయని సెల్‌ఫోన్లతో ఇక్కట్లు పడుతున్నాం

**పొన్నూరు, ఆగస్టు 4,(ప్రభాతవార్త):** అంగన్‌వాడీ సెంటర్లలో పనిచేయని సెల్‌ఫోన్‌లు, యాప్‌లతో అనేక ఇబ్బందులు పడుతున్నామని, పనిచేయని సెల్‌ఫోన్‌ల స్థానంలో నూతన ఫోన్‌లు, అందుకు సంబంధించిన బాగా పనిచేసే నెట్‌వర్క్‌ను అందించాలని అంగన్‌వాడీ కార్మికులు డిమాండ్



చేశారు. స్థానిక సీడీపీఒ కార్యాలయం ఎదుట పనిచేయని సెల్‌ఫోన్‌లను పట్టుకొని ధర్నా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం యాప్‌లు పనిచేసేవిధంగా నెట్‌వర్క్‌ను కూడా ఇచ్చేవిధంగా ఆలోచన చేయాలన్నారు. ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్ళినా సమస్యను పరిష్కరించకపోవడం బాధాకరమన్నారు. సెల్‌ఫోన్‌లో సీడీపిఓ కార్యాలయంలో సర్వంత్ సేందుకు వస్తే సంబంధిత అధికారి కనిపించకుండా పోవడం విడ్డూరంగా ఉందన్నారు. అధికారులు అంగన్‌వాడి కార్మికుల బాధలు వినడానికి కూడా ఇష్టం చూపకపోవడం శోచనీయమన్నారు. యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షురాలు జి.రమణ, ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు సుకన్య, మంజుల సమస్యలపై మాట్లాడారు. కార్యక్రమంలో పద్మజ, కృష్ణ, విజయకుమారి తదితరులున్నారు.

# ఇచ్చిన హామీలు మరచిన కూటమి ప్రభుత్వం

### వైకాపా జిల్లా కార్యదర్శి శివారెడ్డి

**కొల్లిపర,ఆగస్టు 4 (ప్రభాతవార్త):** కూటమి ప్రభుత్వం నాడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మరచి ప్రజలను మోసగించిందని వైసీపీ జిల్లా కార్యదర్శి శివారెడ్డి అన్నారు.సోమవారం మండల



పరిధిలోని వల్లభాపురం,మున్నంగి, పిడపర్తిపాలెం ,కొల్లిపర గ్రామాలలో బాబు షూరిటీ..మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు.ప్రభుత్వం అమలు చేయని హామీలకు సంబంధించిన కరపత్రాలను నాయకులు ఇంటింటికి తిరిగి పంపిణీ చేసారు.ప్రభుత్వ పథకాలు ఏమేరకు అందాయి.. కూటమి ప్రభుత్వం పాలన ఎలా ఉందని అడిగారు.ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ మోసపూరిత వాగ్ధానాలతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు.మాజీ సర్పంచ్ వంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ పాలన చేపట్టి ఏడాది పైగా అవుతున్నా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బూటకపు మాటలు చెబుతూ కాలం గడుపుతున్నారన్నారు.వైసీపీ మండల అధ్యక్షుడు కళ్లం వెంకటప్పారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద ప్రజలను అన్ని విధాల మోసగించినట్లు చెప్పారు.కార్యక్రమంలో సర్పంచ్ బొల్లు కరుణశ్రీ,దూరు రత్నబాబు,భట్టిప్రోలు శ్రీనివాసరావు,జంపని సీతారామయ్య,గండికోట శ్రీనివాసరావు,ముద్దబోయిన గోపిరాజు,తాడిశెట్టి దుర్గారావు,కలవకొల్లి గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వరాహపురం నడి రోడ్డుపై కందకం

**తెనాలి, వేమూరు ఆగస్టు 4 (ప్రభాతవార్త) :** వేమూరుకు కూత వేటు దూరంలో వరాహపురం ప్రధాన మార్గం మధ్యలో పాత వంతెన సమీపంలో పెద్ద కందకం ఏర్పడి ప్రమాదాలకు కేంద్రంగా మారింది. చాలా కాలం నుండి ఈ కందకం వాహన చోదకులను భయభ్రాంతులను చేస్తుంది. రాత్రిపూట ఆదమరిస్తే అంతే సంగతులు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి, ఈ కందకాన్ని మూయించి, జరగబోయే ప్రమాదాలను నివారించాలని ప్రజానీకం కోరుతున్నారు.



# రోడ్డు సౌకర్యం లేక బుర్రిపాలెం గిరిజన కాలనీ వాసుల ఇక్కట్లు

**తెనాలి రూరల్ ఆగస్టు 4, (ప్రభాతవార్త):** తెనాలి మండల పరిధిలో ని బుర్రిపాలెం గ్రామంలో ఇటీవల ఏర్పడిన గిరిజన కాలనీ కి అంతర్గత రోడ్డు సౌకర్యం లేక ఇక్కడి గిరిజనులు నానా ఇబ్బందులు పడుతున్నారు. వర్షం వస్తే రోడ్లపై నీళ్లు నిలిచి నడవడానికి కూడా ఇబ్బంది పడుతున్నామని, తమకు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయాలని, కాలనీవాసులు కోరుతున్నారు.



# బాటను కాపాడండి తహశీల్దార్‌కు వినతి

**ప్రత్తిపాడు ఆగస్టు 4 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని యనమదల గ్రామంలోని 12 కుటుంబాలకు చెందిన వారు మాకు నడవడానికి ఉన్న బాటను కాపాడండి అంటూ ఈరోజు జరిగిన ప్రజావేదికలో తహసిల్దార్ సుజాత కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి సంబంధించిన కొందరు వ్యక్తులు మా బాటను ఆక్రమించి రాకపోకలకు అంతరాయం కలిగి స్తున్నారని,వినతి పత్రంతో పాటు రాక పోకలకు సంబంధించిన స్టాంపులను కూడాఎమ్మార్వోకి సమర్పించామని తెలిపారు.కామందుల వారు మా యందు దయ ఉంచి స్టాంపులను పరిశీలించి బాట అన్యాక్రాంతం కాకుండా చూడాలని కోరామని తెలిపారు.



# అర్జీదారుల సమస్యలు నిర్ణీత గడువులోపు చట్టపరిధిలో పరిష్కరించాలి

**బాపట్ల,ఆగస్టు4,ప్రభాతవార్త:** అర్జీదారుల సమస్యల పరిష్కరంలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించబోమని,అర్జీదారుల సమస్యలు నిర్ణీత గడువులోపు చట్టపరిధిలో పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ సోమవారం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను స్వయంగా ఎస్పీకి విన్నవించుకున్నారు. వారి సమస్యలు విని, వారు ఇచ్చిన అర్జీలను పరిశీలించి వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ చేసి మాట్లాడి, అర్జీలను చట్టపరిధిలో త్వరితగతిన విచారించి నిర్ణీత గడువులోపు సమస్యలను పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీస్ అదికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో



ప్రతి సోమవారం పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించ బడుతుందన్నారు. జిల్లా ప్రజలు స్వేచ్ఛగా తమ సమస్యలు విన్నవించుకోవచ్చునని తెలిపారు. అందజేసిన రాతపూర్వక అర్జీలను సంబంధిత పోలీస్ అధికారులకు పంపి త్వరితగతిన చట్టపరిదిలో విచారణ జరిపించి, బాదితుల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను చట్ట పరిదిలో త్వరితగతిన విచారించి నిర్ణిత గడువులోపు సమస్య పరిష్కారం చూపని యెడల సంబంధిత పోలీస్ అదికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ పోలీస్ అదికారులను హెచ్చరించారు. ఈ రోజు నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, ఆర్థిక లావాదేవీలు, భూ వివాదాలు మరియు ఇతర సమస్యల గురించి 67 మంది అర్జీదారులు తమ సమస్యలు విన్నవించుకున్నారు. వాటిని సంబంధిత పోలీస్ అధికారులకు పంపడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీసీఎస్ డిఎస్పి జగదీష్ నాయక్, పి.జి.ఆర్.ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# గల్లంతైన బాలుడి మృతదేహం లభ్యం

**విజయపురిసౌత్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** మాచర్ల మండలంలోని ఎత్తిపోతల జలపాతంలో ఆదివారం ఈతకు వెళ్లి మృతి చెందిన బాలుడి మృతదేహం సోమవారం లభ్యమైనట్లు విజయపురిసౌత్ ఎస్సై అశోక్ తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని మిర్యాలగూడకు చెందిన షేక్ సమీర్(17) తన స్నేహితుడు నజీర్‌తో కలిసి నాగార్జునసాగర్ ప్రాజెక్టు తిలకిం చేందుకు వచ్చాడు. అనంతరం ఎత్తిపోతల చేరుకొని అక్కడ ఈతకు దిగారు. ప్రమాదవశాత్తు సమీర్ నీటిలో మునిగి గల్లంత య్యాడు. నజీర్‌కు ఈత రావడంతో సురక్షితంగా బయటపడ్డాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ పేర్కొన్నారు.



# పిడుగురాళ్లలో సీపీఐ కరపత్రాలు పంపిణీ

**పిడుగురాళ్ల, ఆగస్టు 4 ప్రభాతవార్త:** సీపీఐ పల్నాడు జిల్లా ద్వితీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ పిడుగురాళ్ల ఆర్టీసీ బస్టాండ్‌లో సీపీఐ, ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకుల



ఆధ్వర్యాన కరపత్రాల ఆవిష్కరణ, పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, పిడుగురాళ్ల మండల సీపీఐ కార్యదర్శి అక్కినపల్లి బాలయ్య, ఎస్‌కే కరిముల్లాలు మాట్లాడుతూ ఈనెల 7, 8 లలో వినుకొండలో సీపీఐ జిల్లా ద్వితీయ మహాసభలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఏడవ తేదీ సాయంత్రం 4 గంటలకు వినుకొండ పట్టణంలో భారీ ర్యాలీ, భహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షునిగా సీపీఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మారుతి వరప్రసాద్, ముఖ్య అతిధిగా రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కె రామకృష్ణ, అతిధులుగా రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ముప్పాళ్ల నాగేశ్వరరావుతోపాఉ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్, గుజ్జుల ఈశ్వరరావు, జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, సహాయ కార్యదర్శి కాసా రాంబాబు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ పిడుగురాళ్ల డిపో కార్యదర్శి బంగారు శ్రీనివాసరావు, జోనల్ పబ్లిసిటి సెక్రటరీ ఎస్‌కే దస్తగిరి, ఎస్‌కే బాజీ, వెంకట్రావు, యల్లయ్య, ఎస్‌కే జలీల్ తదితరులు పాల్గొన్నారు.

# కెఎల్‌యులో స్కిల్ పలావర్ ప్రారంభం

### పరిశ్రమ సిద్ధతను పెంపొందించే ప్రాజెక్టు ఆధారిత లెర్నింగ్ హ్యాకథాన్

**తాడేపల్లి, ఆగస్టు 3, ప్రభాతవార్త :** కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ తన స్కిల్ డెవలప్‌మెంట్ డివిజన్ ఆధ్వర్యంలో విద్యార్థుల పరిశ్రయ అనుసంధానాన్ని పెంపొందించేందుకు రూపొందించిన స్కిల్ పలావర్ అనే ప్రాజెక్టు ఆధారిత లెర్నింగ్ కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రారంభించినట్లు వర్సిటీ స్కిల్ డెవలప్‌మెంట్ డీన్ డాక్టర్ ఎ.శ్రీనాథ్ తెలిపారు.కార్యక్రమాన్ని బిటెక్,బిసిఏ,ఎంసిఏ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిందని ఆయన అన్నారు.స్పెషలైజేషన్ ప్రొఫెషనల్ ఎలక్టివ్‌లు,ఇండస్ట్రీఅలైండ్ స్కిల్ కోర్సులకు అనుసంధానంగా హ్యాకథాన్ లను విద్యా విధానంలో భాగస్వామ్యం చేయడం ద్వారా విద్యార్థులకు ప్రాక్టికల్ అనుభవంతో కూడిన పరిశ్రమ అనుకూల నైపుణ్యాలను అందించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని స్పష్టం చేశారు.

**-హ్యాకథాన్,ఓపెన్ హౌస్...**

తుది దశ ప్రత్యక్ష డెమో,పరిష్కారాల ప్రదర్శన స్కిల్ పలావర్ ఫేజ్-1 లో శనివారం సాయంత్రం నుంచి ఆదివారం మధ్యాహ్నం వరకు లెర్న్‌థాన్ నిర్వహించారు.ఈ ఫేజ్-1లో సుమారు 1650మంది



ప్రీ-ఫైనల్ ఇయర్ విద్యార్థులు పాల్గొన్నారు.ముఖ్య సవాళ్ళలో భాగంగా ఏఐ మెషిన్ లెర్నింగ్,సవాల్,క్లౌడ్ సవాల్-1, లాబోరేటరీ వర్చువల్ ఇన్‌స్ట్రుమెంటేషన్ స్ప్రింట్,మల్టి పిజిక్స్ సిమ్యూలేషన్ స్ప్రింట్ వంటి స్కిల్స్‌ను విద్యార్థులకు నేరు ్పతున్నట్లు తెలిపారు.

**పరిశ్రమ నిపుణుల మెంటరింగ్ ...**

ఈ లెర్న్ థాన్‌లో ప్రముఖ పరిశ్రమ నిపుణులు జి.అనిల్‌కుమార్ (సిస్కో),పి.తత్తమదొర (ఐబిఎం), జి.నాగసాయి రామ్ (ఆన్సిస్), అనీష్(ఆధ్యా స్కిల్స్) తదితరులు పాల్గొని విద్యార్థులకు యధార్థ సమస్యల సాంకేతిక అవరోధాలపై వివరణాత్మక శిక్షణ ఇచ్చారు. కార్యక్రమ మార్గదర్శకులుగా ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రామకృష్ణారావు కన్వీనర్‌గా లెర్నాన్డ్ ను దగ్గరుడి నడిపించారు.సిఎస్ఇ,ఇసీఇ,ట్రిపుల్ ఈ,మెకానికల్,ఎఐ డిఎస్,ఐఓటి, బిసిఏ,ఎంసిఏ విభాగాల విభాగాధిపతులు,సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్స్,సమన్వయ బృందంగా పనిచేశారు. రాత్రికి రాత్రిలో డిప్ టెక్నికల్ సెషన్లు నిర్వహించారు.విద్యార్థుల బృందాలు ప్రారంభించే అడుగులను రూపొందించి మరుసటి రోజు ఉదయం ప్రదర్శనలు ఇచ్చారు.ఈ విధానం ద్వారా విద్యార్థుల్లో టెక్నికల్ ప్రాబ్లమ్-సాలి ్వంగ్,బృంద చర్య సహకారంతో ఇన్నోవేషన్ మైండ్‌సెట్ నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ సందర్భంగా స్కిల్ డెవలప్‌మెంట్ డీన్ డాక్టర్ ఎ.శ్రీనాథ్ మాట్లాడుతూ స్కిల్ పలావర్ అనేది విద్యార్థుల్లో స్వీయ అభ్యాసం ద్వారా బృందాత్మక పని విధానమని తెలిపారు.పరిశ్రమకు అవసరమైన ప్రాక్టికల్ ప్రాబ్లమ్ సాల్వింగ్ నైపుణ్యాలను అభివృద్ధి చేసి ఒక స్ట్రాటజిక్ ఫ్లాట్‌పామ్ అని తెలిపారు.తదుపరి దశలు ఈ స్కిల్ పలావర్ మొదటి దశతో ప్రారంభమై రెండు మరిన్ని దశలు ఆగస్టు నెలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జిపిఎస్ వర్మ,ప్రొఫెసర్ విసిలు డాక్టర్ వెంకట్రామ్,డాక్టర్ కె.రాజశేఖరరావు,శాశ్వత మార్గదర్శకత్వం అందించారు.

# జీవితంలో అన్నీ ఉండాలి

### -విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య -విజ్ఞాన్స్ లారాలో బీటెక్ ఫస్టియర్ తరగతులు ప్రారంభం

**పొన్నూరు, ఆగస్టు 4,ప్రభాతవార్త:** విద్యార్థుల జీవితాల్లో (సంతోషం, బాధ, కష్టాలు, నష్టాలు, ఒడిదుడుకులు) అన్నీ ఉండాలని...అప్పుడే వారు ఉన్నతంగా ఎదుగుతారని విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు.చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ లారా ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం నుంచి బీటెక్ మొదటి సంవత్సరం తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు. సభకు ముఖ్య అతిథిగా హాజరైన విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ రత్తయ్య మాట్లాడుతూ ఈఏపిసెట కౌన్సిలింగ్‌లో మా కళాశాలను ఎంచుకొని విద్యార్థులను చేర్పించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. విద్యార్థుల్లో చదువు,



అభివృద్ధి అనేది సంతోషంగా జరగాల్సిన ప్రక్రియని చెప్పారు. విద్యార్థులకు నిరంతరం నేర్చుకోవాలనే తపన ఉండాలన్నారు. విజ్ఞాన్స్ లారా ఇంజనీరింగ్ కళాశాల ప్రత్యేకంగా నిర్వహిస్తున్న పంచసూత్రాల (ఫ్యాకల్టీ, డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్, ప్లానింగ్, ట్రైనింగ్, కమ్యూనికేషన్ సిస్టమ్, కౌన్సిలింగ్ సిస్టమ్, సీఆర్‌టీ తరగతులు, బోధన పద్ధతి) వల్లే తమ దగ్గర చదివిన విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారాన్నరు. తల్లిదండ్రులందరూ మీ పిల్లలను బాగా ప్రోత్సహించినట్లయితే వారు ఆరోగ్యంగా,మానసికంగా, సర్వతోముఖంగా అభివృద్ధి చెందుతారన్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని



ఫిజికల్ ఫిట్‌నెస్‌కు క్రెడిట్స్‌ను అందిస్తున్నామన్నారు. విద్యార్థులందరూ చదువులో మాత్రే కాకుండా సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటేనే మంచి ప్రొఫైల్ డెవలప్‌మెంట్ అవుతుందని వారిలో కమ్యూనికేషన్, టీమ్ స్పిరిట్ పెంచడానికి కళాశాలలో ఎప్పుడూ ఏదో ఒక ఈవెంట్స్‌ను నిర్వహిస్తామని తెలిపారు. ఇప్పటి వరకు విద్యార్థులు పరీక్షలు రాయడానికి మాత్రమే ప్రిపేర్ అయి ఉంటారని, ఇప్పటి నుంచి మాత్రం జీవితంలో నెగ్గడానికి ప్రిపేర్ అవ్వాలని పిలుపునిచ్చారు. తమ కళాశాలలో చదువుకున్న విద్యార్థుల్లో 75శాతం మంది పిల్లలకు మల్టీనేషనల్ కంపెనీలలో ఉద్యోగాలు వచ్చాయన్నారు. సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి మాట్లాడుతూ తమ కళాశాలలో కౌన్సిలింగ్ సిస్టం ద్వారా ప్రతి 20మంది విద్యార్థులకు ఒక అధ్యాపకుడిని నియమిస్తామని చెప్పారు. దీని ద్వారా విద్యార్థులను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ విద్యార్థులలో దాగి వున్న నైపుణ్యాలను వెలికితీసి వారి అభ్యున్నతికి, పరిపూర్ణ వ్యక్తిత్వ నిర్మాణానికి తోడ్పడుతుందన్నారు. తమ కళాశాలలో పనిచేసే అధ్యాపకులు ప్రస్తుతం అందుబాటులో ఉన్న టెక్నాలజీలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవడం వల్ల నూటికి నూరుశాతం ఫలితాలను సాధిస్తున్నామన్నారు. అనంతరం ఇండక్షన్ ప్రోగ్రామ్‌కు సంబంధించిన బ్రౌచర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ లారా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఫణీంద్రకుమార్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, తల్లిదండ్రులు, అధ్యాపకసిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### రైతు పక్షపాత పార్టీ అని చెప్పుకునే కూటమి ప్రభుత్వం

# పొలాలకు నీళ్లు అందించాలి

**బాపట్ల,ఆగస్టు04,ప్రభాతవార్త:** రైతు పక్షపాత పార్టీ అని చెప్పుకునే తెలుగుదేశం కూటమి ప్రభుత్వం సత్వరమే స్పందించి



పొలాలకు నీళ్లు అందించాలని వైసిపి రాష్ట్ర కార్యదర్శి మోదుగుల బసవపున్నారెడ్డి అన్నారు.కాలువలో గుర్రపు డెక్క అడ్డుపడి నాలుగువేల ఎకరాలకు నీళ్లు సరిగా అందని విషయం అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న దాన్ని అడ్డు తొలగించక పోవడంతో నిరాహార దీక్ష చేస్తూ ఆరోగ్యం క్షీణించటంతో ఆస్పత్రిలో చేరిన వేమూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ అశోక్ బాబు ఆరోగ్యం గురించి సోమవారం వివరంగా ఆయన అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు పక్షపాత పార్టీ అని చెప్పుకునే తెలుగుదేశం కూటమి ప్రభుత్వం సత్వరమే స్పందించి పొలాలకు నీళ్లు అందకుండా అడ్డుగా ఉన్న కాలువలో ని గుర్రపు డెక్కను తొలగించే విధంగల అధికారులను ఆదేశించాలన్నారు.మీరు చేయని పక్షంలో ప్రతిపక్ష వైసీపీ పార్టీ ఆ గుర్రపుడెక్కను తొలగించి పొలాలకు నీళ్ల వెళ్ళే విధంగా చేస్తామని అంటే అడ్డుపడడం బాధాకరమన్నారు. మీరు చెయ్యరు చేసేవారిని చేయనివ్వరన్న చందంగా ఉదని ఈ సందర్భంగా రైతుల పక్షంగా నిరాహార దీక్ష చేస్తున్న అశోక్ బాబుకు సంఘీభావం తెలియజేశారు.

# ఉచిత శిక్షణ మరియు జర్మనీలో ఉద్యోగ అవకాశాలు

**బాపట్ల,ఆగస్టు04,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు గిరిజన సంక్షేమ శాఖ సామాజిక సంక్షేమ శాఖలు ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ మరియు జర్మనీలో ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి పి. ప్రణయ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్.సి,ఎస్టీ మహిళలుకు మాత్రమే ఈ అవకాశమన్నారు.శిక్షణ వ్యవధి 8 నుండి 10 నెలలు వుంటుందన్నారు.శిక్షణ విధానం తరగతి గది,నివాస శిక్షణఆహారం మరియు వసతి ఉచితమన్నారు.పత్రాల అనువాదం మరియు ధృవీకరణ సంస్థ, శిక్షణ ఏజెన్సీ భారం తీసుకుంటుందన్నారు.పరీక్ష రుసుము మొదటి ప్రయత్నానికి సంస్థ భరిస్తుందన్నారు.ఉద్యోగ పాత్ర నర్సు,అర్హత జిఎన్ఎం,బీఎస్సీ నర్సింగ్‌వయస్సు పరిమితి గరిష్ఠంగా 35 సంవత్సరాలు వుండాలన్నారు.అనుభవం: జిఎన్ ఎం 3 సంవత్సరాలు, జీతం వివరాలు రూ.2,700/ నుండి 3,500/ నెలకు(భారత కరెన్సీగా రూ. 2,40,000/ నుండి రూ. 3, 10,000/ వరకు)వుంటుందన్నారు. నమోదు చివరి తేదీ 07-08-2025 మరిన్ని వివరాలకు నంబర్లు 9988853335, 8712655686లను సంప్రదించాలన్నారు.

# తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్‌పై దుష్ప్రచారానికి కుట్ర

### -ఫేక్ వీడియోలు ప్రజల్లో భ్రాంతి కలిగించే యత్నం - రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి మొహమ్మద్ ఖలీలుద్దీన్ ఆగ్రహం

గుంటూరు తూర్పు, ఆగస్టు 4 (ప్రభాతవార్త) : ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ ఎదుగుదలను ఓర్వలేని గిట్టని శక్తులు ఆయనపై అసత్య ప్రచారానికి పాల్పడుతున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి మొహమ్మద్ ఖలీలుద్దీన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే నసీర్ అహ్మద్‌ను మానసికంగా హేళన చేయడం, ప్రజల్లో అపోహలు కలిగించడం, రాజకీయంగా కల్లోలం సృష్టించడమే లక్ష్యంగా కొన్ని వర్గాలు ఫేక్ వీడియోలను కావాలని రూపొందించి సోషల్ మీడియాలో విస్తృతంగా పంచుతున్నాయని పేర్కొన్నారు. నసీర్ అహ్మద్ ప్రజల మనస్సుల్లో నిలిచేలా ప్రజాసేవ చేస్తున్నారు. అలాంటి సమయంలో ఆయనపై ఎలాగైనా మచ్చ వేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇది ఖచ్చితంగా కుట్ర, ప్రజాస్వామ్యానికి ఇది శత్రుత్వం. ఇటువంటి నకిలీ వీడియోల ద్వారా ప్రజల్లో భ్రమలు సృష్టించేందుకు చూస్తున్న వారిని తక్షణమే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఖలీలుద్దీన్ డిమాండ్ చేశారు. 20ఏళ్ళుగా తూర్పు నియోజకవర్గంలో ఉన్న పార్టీలను మట్టికరిపించి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేసిన ఘనత ఎమ్మెల్యే నసీర్‌కే దక్కుతుందని అన్నారు. గెలిచే ఆశతో ఉన్న రాజకీయ పార్టీలు నసీర్ అహ్మద్ దూసుకెళు ్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక కుట్రలను తెరలేపుతున్నాయని ఆయన మండిపడ్డారు. తక్కువ కాలంలోనే ప్రజలు విశ్వాసాన్ని సంపాదించి రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ సభ్యునిగా, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్‌గా, తాజాగా అసెంబ్లీ మైనార్టీ కమిటీ ఛైర్మన్‌గా నియమితులై రాష్ట్ర స్థాయిలో సానుకూల గుర్తింపు పొందడం కొంత మందిని అసహనానికి గురి చేసిందని అన్నారు. ఇది నసీర్ అహ్మద్ వ్యక్తిగత విజయం మాత్రమే కాదు..మైనార్టీ వర్గాల ఆశలపై విజయకేతనం అని ఖలీలుద్దీన్ వ్యాఖ్యానించారు. అవాస్తవాలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేసిన ఆయన, ఇటువంటి నిందితులపై ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### -రూ.5లక్షల విలువైన చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్

**గుంటూరు తూర్పు, ఆగస్టు 4 (ప్రభాతవార్త) :** సీఎం సహాయనిధి ద్వారా పేదల ఆరోగ్యానికి రక్షగా నిలుస్తున్నామని తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం ఇద్దరికీ రూ.5లక్షలు విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే నసీర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో పేదలకు ఆరోగ్యపరంగా అండగా నిలుస్తున్నామని తెలిపారు. గుంటూరు నగరంలో జీజీహెచ్‌లో కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తున్నామని, అత్యవసర పరిస్థితుల్లో పేదలు, ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుకున్నప్పటికీ వారికి సీఎం రిలీఫ్ ద్వారా ఆదుకుంటున్నామని చెప్పారు. ఇప్పటికే తూర్పు నియోజకవర్గంలో షుమారు రూ.4.50కోట్ల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించామని వెల్లడించారు. అత్యవసర పరిస్థితుల్లో ఏ సమయంలోనైనా వైద్యపరంగా తమను సంప్రదించవచ్చని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ తెలిపారు.



## విజయానికి బలమైన భావోద్వేగాలే కారణం

భారీ అంచనాల నడుమ జూలై 31వ తేదీన విడుదలైన 'కింగ్‌డమ్' చిత్రం.. ప్రేక్షకులను మెప్పు పొందుతూ భారీ వసూళ్లను రాబడుతోంది. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో గ్యాంగ్ స్టర్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా.. వెండితెరపై ఓ కొత్త అనుభూతిని కలిగిస్తోందని, తాజాగా పాత్రికేయులతో ముచ్చటించిన చిత్ర దర్శకుడు గౌతమ్ తిన్ననూరి, పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.



దర్శకుడు గౌతమ్

**కింగ్‌డమ్ విడుదలకు ముందు, విడుదల తరువాత ఎలా ఉన్నారు?**

– విడుదలకు ముందు చివరి నిమిషం వరకు కూడా తుది మెరుగులు దిద్దడానికి ప్రయత్నిస్తుంటాం. దాని వల్ల నిద్ర కూడా సరిగా ఉండదు. విడుదల తర్వాత ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందన చూశాక ప్రశాంతంగా నిద్రపోయాను.

**కింగ్‌డమ్ అనే టైటిల్ పెట్టడానికి కారణం?**

– ఏ సినిమాకైనా కథ రాసేటప్పుడు మొదట ఒక టైటిల్ అనుకుంటాం. అలాగే, కింగ్‌డమ్ కథ రాసే సమయంలో కూడా కొన్ని టైటిల్స్ అనుకున్నాం. 'యుద్ధకాండ' అనే టైటిల్ ను పరిశీలించాం కానీ, చివరికి 'కింగ్‌డమ్'ని ఖరారు చేశాం.

**ఈ కథ రాసుకున్నప్పుడే విజయ్‌తో చేయాలి అనుకున్నారా?**

–ఈ కథ ఆలోచన ఎప్పటి నుంచో ఉంది. షూటింగ్ విషయంలో స్పష్టత వచ్చిందో. .అప్పుడు సత్యదేవ్‌ని కలవడం జరిగింది. ఆయన కూడా కథ విని, సినిమా చేయడానికి వెంటనే అంగీకరించారు.

**కింగ్‌డమ్ రెండో భాగం ఎప్పుడు మొదలవుతుంది?**

–రెండో భాగానికి సంబంధించిన మూల కథ ఉంది. త్వరలోప్రారంభిస్తాం

**దర్శకుడిగా ఈ ఎనిమిదేళ్ల ప్రయాణం ఎలా ఉంది?**

–ఇంకొన్ని ఎక్కువ సినిమాలు చేసి ఉండాల్సింది అనిపించింది. అలాగే ఒక్కోసారి స్క్రిప్ట్ కోసం ఎక్కువ సమయం కేటాయించాల్సి వస్తుంది. నా తదుపరి సినిమాలను వేగంగా పూర్తి చేయడానికి ప్రయత్నిస్తాను.

## కూలీ విజయం సాధించాలని కోరుకుంటున్నా



సూపర్ స్టార్ రజనీకాంత్, లోకేశ్ కనగరాజ్ కాంబినేషన్ లో ప్రతిష్టాత్మక సన్ పిక్చర్స్ బ్యానర్ పై కళానిధి మారన్ నిర్మించిన క్రేజీ పాన్ ఇండియా యాక్షన్ మూవీ కూలీన. 'కింగ్ నాగార్జున కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆమీర్ ఖాన్, సత్యరాజ్, సౌబిన్ షాహిర్, ఉపేంద్ర, శ్రుతిహాసన్ ముఖ్య పాత్రల్లో కనిపిస్తున్నారు. ప్రమోషనల్ కంటెంట్ తో సినిమా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. డి. సురేష్ బాబు, దిల్ రాజు, సునీల్ నారంగ్, భరత్ నారంగ్ యాజమాన్యంలోని ఆసియన్ మల్టీప్లెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా తెలుగు రాష్ట్రాల్లో ఆగస్టు 14న ఈ చిత్రం గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ ప్రెస్ మీట్ నిర్వహించారు.ప్రీరిలీజ్ ఈవెంట్ కి కింగ్ నాగార్జున మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. నిన్నేపెళ్లాడతా చేసిన తర్వాత 'అన్నమయ్య' చేస్తుంటే.. రజనీ సర్ చెప్పినట్లు ఎప్పుడూ మంచి వాళ్లగానే సినిమాలో నటిస్తే బాగుండదు కదా వైజాగ్‌లో మా ఫస్ట్ షూట్ జరిగింది. ఇందులో బ్యాగ్రౌండ్ స్కోర్ అద్భుతంగా ఉంటుంది. ఈ సినిమాలో పని చేసిన అందరికీ థాంక్ యూ. ఇది నాకు చాలా పాజిటివ్ ఎక్స్పీరియన్స్ ఇచ్చిన సినిమా. చాలా న్యూ ఎక్స్పీరియన్స్ ఇచ్చింది. సినిమా చేస్తూ ఒక బెటర్ యాక్టర్ గా ఫీల్ అయ్యాను. ఈ సినిమా చాలా పెద్ద విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను అన్నారు.సూపర్ స్టార్ రజనీకాంత్ మాట్లాడుతూ, తెలుగు సినిమా ప్రేక్షకులకు. నమస్కారం నేను ఇండస్ట్రీకి 50 ఏళ్లు. ఈ సంవత్సరంలో లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో నేను నటించిన కూలీఆగస్టు 14న రావడం సంతోషంగా ఉంది. కూలీ నా డైమండ్ జూబ్లీ పిక్చర్. తెలుగులో రాజమౌళి ఎలాగో తమిళంలో లోకేశ్ కనగరాజ్ అలా.ఆయన చేసిన సినిమాలన్నీ సూపర్ హిట్స్. చాలాఏళ్ల తర్వాత సత్యరాజ్‌తో చేస్తున్నా. ఇక శ్రుతిహాసన్, ఉపేంద్ర, సౌబిన్‌లతో పాటు అమీర్‌ఖాన్ స్పెషల్ అపియరెన్స్ ఉంది. సౌత్ ఫిలిమ్స్ ఆయన ఫస్ట్ టైం యాక్ట్ చేస్తున్నారు. ముఖ్యంగా నాగార్జున ఇందులో విలన్‌గా చేస్తున్నారు. సైమన్‌గా నా నాగార్జున అదరగొట్టేశారు. అనిరుధ్ రవిచంద్రన్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు.




## స్పెషల్ సాంగ్ పై బోయపాటి ఫోకస్ !

నటసింహం బాలయ్య – బోయపాటి శ్రీను కాంబినేషన్లో వచ్చిన అఖండ చిత్రం అద్భుత విజయాన్ని సాధించింది. దీంతో, 'అఖండ 2 – తాండవం' పై భారీ అంచనాలు నెలకొన్నాయి.

ఐతే, తాజాగా ఈ సినిమా గురించి వినిపిస్తున్న అప్ డేట్ ప్రకారం ఈ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ ను డిజైన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సాంగ్ కోసం ఓ స్టార్ హీరోయిన్ని ఎంపిక చేయాలని బోయపాటి ప్లాన్ చేస్తున్నాడట. కమర్షియల్ ఎలిమెంట్స్ ను దృష్టిలో పెట్టుకుని బోయపాటి ఈ సాంగ్ పై ఫోకస్ పెట్టినట్టు తెలుస్తోంది.కాగా ఈ సినిమాను 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట ప్రొడ్యూస్ చేస్తున్నారు. థమన్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. ఇక ఈ సినిమాలో బాలయ్య మరోసారి అఘోరి పాత్రలో సెన్సేషన్ క్రియేట్ చేసేందుకుసిద్ధమవుతున్నాడు. అందాల భామ సంయుక్త మీనన్ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుండగా యంగ్ హీరో ఆది పినిశెట్టి విలన్ పాత్రలో నటిస్తున్నాడు.

## "రాజా సాబ్" హీరోయిన్ మాళవిక మోహనన్ బర్త్ డే పోస్టర్ రిలీజ్..



బ్యూటిఫుల్ టాలెంటెడ్ హీరోయిన్ మాళవిక మోహనన్ రెబల్ స్టార్ ప్రభాస్ "రాజా సాబ్"తో టాలీవుడ్ లోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తోంది. ఈ రోజు ఆమె పుట్టినరోజు సందర్భంగా మూవీ టీమ్ బర్త్ డే విశెస్‌తో స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేసింది. ఈ పోస్టర్‌లో చీరకట్టులో ట్రెడిషనల్‌గా కనిపించి ఆకట్టుకుంటోంది మాళవిక. కొద్ది రోజుల క్రితం రిలీజ్ చేసిన "రాజా సాబ్" టీజర్‌లో మాళవిక స్టన్నింగ్ లుక్స్, బ్యూటిఫుల్ అప్పీయరెన్స్ ఆడియెన్స్‌ను మెస్మరైజ్ చేసింది. ఈ మూవీలో మాళవిక నటన, అందం ప్రత్యేక ఆకర్షణ కానుంది. 'రాజా సాబ్" లాంటి క్రేజీ మూవీతో తెలుగు ఆడియెన్స్‌కు పరిచయం కావడం ఎంతో ప్రత్యేకంగా భావిస్తోంది మాళవిక మోహనన్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న "రాజా సాబ్" సినిమాను టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి రూపొందిస్తున్నారు. ఈ సినిమా త్వరలో హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం.. ఐదు భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది.



శ్రీలీల

## 'బాలుగాడి లవ్ స్టోరీ' ఆగస్టు 8న విడుదల



ఆకుల అఖిల్, దర్శిక మీనన్, చిత్రం శ్రీను, గడ్డం నవీన్, చిట్టిబాబు, రేవతి ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న చిత్రం 'బాలుగాడి లవ్ స్టోరీ'. శ్రీ ఆకుల భాస్కర్ సమర్పణలో భామ క్రియేషన్స్ పతాకంపై ఆకుల మంజుల నిర్మిస్తున్న చిత్రానికి యల్. శ్రీనివాస్ తేజ్ దర్శకుడిగా పరిచయం కాబోతున్నాడు.అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న బాలుగాడి లవ్ స్టోరీ సినిమా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆగస్ట్ 8న విడుదల కాబోతోంది. ఈ సినిమాను 'సిల్వర్ స్క్రీన్' గణేష్ భారీ రిలీజ్ చేయబోతున్నారు. ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది, ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులతో పాటు జర్నలిస్ట్ ప్రభు, కిషోర్ దాస్, వినోద్ చౌదరి, శబరి నిర్మాత మహేంద్రనాథ్ హీరోయిన్ మేఘన, మా అసోసియేషన్ ఈసీ మెంబర్ మానిక్, డైరెక్టర్ తల్లాడ సాయి తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు. .దర్శకుడు ఎల్.శ్రీనివాస్ తేజ్ మాట్లాడుతూ, మెగాస్టార్ చిరంజీవిని ఆదర్శంగా తీసుకొని నేను ఇండస్ట్రీకి వచ్చాను. ఆయన స్పూర్తి తోనే సినిమాను డైరెక్ట్ చేశాను, ఈ సినిమాలో కామెడీ, లవ్, యాక్షన్ ఇలా అన్ని ఎలిమెంట్స్ ఉన్నాయి. అందరూ నటీనటులు చాలా అనుభవం కలిగిన వారిలాగా బాగా చేశారు. హీరో ఆకుల అఖిల్ మాట్లాడుతూ,మేము అందరూ వెయిట్ చేస్తున్న బాలుగాడి లవ్ స్టోరీ సినిమా ఆగస్ట్ 8న థియేటర్స్‌లో రాబోతోంది, ప్రేక్షకులు మా సినిమాకు కనెక్ట్ అవుతారని నమ్మకం ఉంది, డైరెక్టర్ ఎల్.శ్రీనివాస్ తేజ్ సినిమాను రియల్ ఇంసిడెన్స్‌తో బాగా తీశారు, మా అందరికి మీ సపోర్ట్ కావాలని కోరుకుంటున్నాను అన్నారు.

హీరోయిన్ దర్శిక మీనన్ మాట్లాడుతూ,నాకు ఈ అవకాశం ఇచ్చిన నిర్మాతలు ఆకుల భాస్కర్‌కి ఆకుల మంజులకి దర్శకులు ఎల్.శ్రీనివాస్ తేజ్ గారికి ప్రేత్యేక కృతజ్ఞతలు.నమ్ముతున్నాను, సాంగ్స్ అందరికి నచ్చుతుందని భావిస్తున్నాను అన్నారు.ఆకుల అఖిల్, దర్శక మీనన్, చిత్రం శ్రీను, జబర్దస్త్ గడ్డం నవీన్, జబర్దస్త్ చిట్టిబాబు, రేవతి, లక్ష్మీ, రాఘవరావు, మహేష్, సూరజ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సమర్పణ శ్రీ ఆకుల భాస్కర్, బ్యానర్ భామ క్రియేషన్స్, రైటర్, డైరెక్టర్ యల్. శ్రీనివాస్ తేజ్, నిర్మాత ఆకుల మంజుల, డి.ఓ.పి రవి కుమార్ నీర్ల,లుగా వ్యవహరిస్తున్నారు.

## శ్రీ చిదంబరం గ్లింప్స్ విడుదల

చిత్రం మేకర్స్ నుండి రాబోతున్న మరో డిఫరెంట్ న్యూఏజ్ కాన్సెప్ట్ చిత్రం 'శ్రీ చిదంబరం' టైటిల్ గ్లింప్స్ విడుదల

వీ కిరణ్ అబ్బవరం హీరోగా రూపొందిన 'క' చిత్రం ఎంతటి సన్సేషనల్ బ్లాక్‌బస్టర్ హిట్ చిత్రంగా నిలిచిందో అందరికి తెలిసిందే. ఇప్పుడు 'క' చిత్రాన్ని నిర్మించిన మేకర్స్ మరో డిఫరెంట్ అండ్ న్యూ ఏజ్ కాన్సెప్ట్ ఫిల్మ్‌తో రాబోతున్నారు. శ్రీ చక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై శ్రీమతి చింతా వరలక్ష్మీ సమర్పణలో చింతా వినీషా రెడ్డి, చింతా గోపాలకృష్ణ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి వినయ్ రత్నం దర్శకుడు. వంశి తుమ్మల, సంధ్య వశిష్ట హీరో, హీరోయిన్స్‌గా నటిస్తున్న ఈ చిత్రం టైటిల్ గ్లింప్స్‌ను సోమవారం కథానాయకుడు కార్తికేయ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర బృందానికి శుభాకాంక్షలు అందజేశాడు. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ, యంగ్‌స్టర్స్ అంతా కలిసి చేసిన ఫ్రెష్ ఫీల్ వున్న చిత్రమిది. మెల్లకన్ను ఉన్న యువకుడు ఇన్‌సెక్యూర్‌తో కళ్ళద్దాలు పెట్టుకుని లైఫ్‌ని మేనేజ్ చేస్తుంటాడు. అలాంటి అబ్బాయి లవ్‌లో పడితే ఏం జరుగుతుంది అనే ఓ ఫన్ డ్రామా చుట్టు జరిగే కథ ఇది. బ్యూటిఫుల్ విలేజ్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రంలో ప్రతి పాత్ర, ప్రతి సన్నివేశం ఎంతో సహజంగా ఉంటుంది. చిత్రంలో అన్ని ఎమోషన్స్ ఉంటాయి. కొత్తదనం కోరుకునే ప్రేక్షకులకు పూర్తి సంతృప్తినిచ్చే చిత్రమిది అన్నారు. వంశీ తుమ్మల, సంధ్య వశిష్ట, కల్పలత గార్లపాటి, తులసి, కిట్టయ్య, గోపీనాథ్ (గోపీ హ్యాపీ), శివకుమార్ మట్ట, అరుణ్‌కుమార్, శంకర్, నాయుడు ఫణి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి





రచన, దర్శకత్వం : వినయ్ రత్నం, నిర్మాత :చింతా వినీషా రెడ్డి, చింతా గోపాలకృష్ణ రెడ్డి , సహనిర్మాత : చింతా రాజశేఖర్ రెడ్డి ,సినిమాటోగ్రాఫర్ : అక్షయ్‌రామ్, పొడిశెట్టి: కూడా ఎడిటర్: అన్వర్ అలీ, సంగీతం, చందు రవి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : షేక్ రజాక్, టి.కార్తీక్ రెడ్డిసింక్ సౌండ్ డిజైన్ .వి.స్వప్నిక్ రావ్ ఆర్ట్ డైరెక్టర్ ,విష్ణువర్ధన్ పుల్ల, సౌండ్ మిక్సింగ్, విష్ణు సుజాతన్ కోరైటర్ రామ్‌చరణ్, సత్తిరాజు .

## నేచురల్ థ్రిల్లర్ జటాధర ఫస్ట్‌లుక్

సుధీర్ బాబు, సోనాక్షి సిన్హా మైథికల్ సూపర్ నేచురల్ థ్రిల్లర్,, 'జటాధర' థండరస్ ఫస్ట్ లుక్ రిలీజ్‌సుధీర్ బాబు, సోనాక్షి సిన్హా లీడ్ రోల్స్‌లో జీ స్టూడియోస్ , ప్రెర్నా అరోరా ఎస్ కే గీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్ పై నిర్మిస్తున్న మోస్ట్ అవైటెడ్ మైథికల్ సూపర్ నేచురల్ థ్రిల్లర్ 'జటాధర' ఫస్ట్ లుక్ ని రిలీజ్ చేశారు మేకర్స్. భారతీయ పురాణాల్ని అద్భుతమైన గ్రాఫిక్స్‌తో బ్లెండ్ చేస్తూ, విజువల్ వండర్‌గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. పోస్టర్ అద్భుతంగా వుంది. మానవాళి దైవత్వం, శాపం శక్తి మధ్య సంగ్రామానికి చిహ్నంగా నిలిచింది. మెరుపుల మధ్య ఆకాశాన్ని చీల్చుకుంటూ త్రిశూలం దూసుకెళ్తుంటే, సుధీర్ బాబు యుద్ధానికి సిద్ధమవుతాడు. అతని వెనుక ఉగ్ర శివుడి రూపం కనిపిస్తుంది. ఈ ఫస్ట్ సినిమాపై చాలా క్యురియాసిటీ పెంచింది.టీజర్ ఆగస్ట్ 8, 2025న వస్తోంది.ఈ సినిమాకు వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహిస్తున్నారు. వరల్డ్ క్లాస్ గ్రాఫిక్స్, ఏఐఎన్‌హాన్స్‌డ్ స్టోరీటెల్లింగ్, గొప్ప స్క్రీన్‌ప్లే తో సిమిమా విజువల్ గ్రాండియర్ గా వుండబోతుంది. మ్యూజిక్ జీ మ్యూజిక్ కో మ్యూజిక్ లో రూపొందుతోంది. సినిమా ఏడాదిలోనే పాన్ ఇండియా విడుదలకు సిద్ధమవుతోంది.జీ స్టూడియోస్ ఇప్పటికే ఎన్నో విభిన్న కథలతో ఆకట్టుకుంది. ఈ ప్రాజెక్ట్ ను జీ స్టూడియోస్ సీబీవో ఉమేష్ కుమార్ బన్సల్ ఆయన విజన్, స్పెషల్ కాన్సెప్ట్‌ల మీద ఆసక్తి, ఈ సినిమాని ప్రత్యేకంగా నిలిపేలా చేస్తోంది.

ప్రెర్నా అరోరాకి ఇది జీ స్టూడియోస్‌తో రెండవ భారీ ప్రాజెక్ట్. ఇంతకుముందు "రుస్తమ్"తో పని చేశారు. 'టాయిలెట్: ఎక్ ప్రేమ్ కథ", "ప్యాడ్‌మ్యాన్", "పరి", "బట్టి గుల్ మీటర్ చాలు" వంటి అవార్డు విన్నింగ్ సినిమాలను నిర్మించారు.జటాధర సినిమాను ఉమేష్ కుమార్ బన్సల, శివిన్ నారంగ్, అరుణ అగర్వాల్, ప్రెర్నా అరోరా, శిల్పా సింగాల్, నిఖిల్ నందా కలిసి నిర్మిస్తున్నారు. సహ నిర్మాతలుగా అక్షయ్ కేజ్రీవాల్, కుసుమ్ అరోరా ఉండగా, దివ్య విజయ్ క్రియేటివ్ ప్రొడ్యూసర్. జటాధర ప్రేక్షకులు అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ని అందించబోతోంది



## ఎస్ఎల్‌వి ఫిల్మ్10 పూజా కార్యక్రమంలో నాని




ఎస్ఎల్‌వి సినిమాస్ పాన్ ఇండియా ఫిల్మ్ 10 పూజాకార్యక్రమాలతో ఘనంగా ప్రారంభం ముహూర్తపు షాట్‌కు క్లాప్ కొట్టిన నేచురల్ స్టార్ నాని రెగ్యులర్ షూటింగ్ ఈరోజు ప్రారంభంవెర్సటైల్ హీరో దుల్కర్ సల్మాన్ అద్భుతమైన స్క్రిప్ట్ సెలెక్షన్స్ తో ఎప్పుడూ యూనిక్ కథలు, చాలెంజింగ్ రోల్స్ తో అలరిస్తున్నారు. తన 41వ చిత్రం డిక్యూ 41 కోసం దుల్కర్, నూతన దర్శకుడు రవి నేలకుదిటితో చేతులు కలిపారు. లవ్ స్టోరీ తో పాటు అద్భుతమైన హ్యూమన్ డ్రామా గా రూపొందనున్న ఈ చిత్రాన్ని ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తారు. ఇది నిర్మాణ సంస్థ 10వ వెంచర్. ఎస్ఎల్‌వి10 మైల్ స్టోన్ గా నిలుస్తుంది. ఈ రోజు హైదరాబాద్లో ప్రాజెక్ట్‌ను గ్రాండ్‌గా లాంచ్ చేశారు. ముహూర్తపు షాట్‌కు నేచురల్ స్టార్ నాని క్లాప్ కొట్టారు. దర్శకుడు బుచ్చి బాబు సానా కెమెరా స్విచ్ ఆన్ చేయగా, గుణ్ణం సందీప్, నాని, రమ్య గుణ్ణం స్క్రిప్ట్‌ను టీంకు అందజేశారు. ఫస్ట్ షాట్‌ను రవి నెలకుడిటి స్వయంగా దర్శకత్వం వహించారు.దసరా, ది ప్యారడైజ్ చిత్రాల దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ ఈరోజుప్రారంభంఅవుతుంది.మలయాళం, తెలుగు సినిమాల్లో వరుస విజయాలతో దూసుకుపోతున్న దుల్కర్ సల్మాన్ లాంటి హీరోని ఒప్పించడం మామూలు విషయం కాదు. దర్శకుడు రవి నెలకుడిటి ఒక అద్భుతమైన కథ, కాన్సెప్ట్ తో దుల్కర్ ని ఇంప్రెస్ చేశారు. హై ప్రొడక్షన్ అండ్ టెక్నికల్ వాల్యూస్ తోమలయాళం, హిందీ, కన్నడ, తమిళ భాషలలో పాన్ ఇండియా విడుదల కానుంది.

## రాజమౌళి,మహేష్‌పై క్రేజీ అప్ డేట్

రాజమౌళి

–మహేష్‌సినిమా పై క్రేజీ అప్ డేట్ దర్శకధీరుడు రాజమౌళి – మహేష్ బాబు సినిమాను



హాలీవుడ్‌స్థాయిలో నిర్మించబోతున్నారు. ఈ సినిమాలో హీరోయిన్ గా ప్రియాంక చోప్రా నటిస్తోంది. ఐతే, ఇప్పుడు ఈ సినిమా పై మరో క్రేజీ గాసిప్ వినిపిస్తోంది. అయితే, ఈ సినిమా ఇంటర్వెల్ సీక్వెన్స్ మొత్తం ఓ లోయలో జరుగుతుందని.. ముఖ్యంగా ఫారెస్ట్‌విజువల్స్ అద్భుతంగా ఉంటాయని తెలుస్తోంది. లోయ లోపల చేసే ఛేజింగ్ యాక్షన్ సీక్వెన్స్ ఓ రేంజ్ లో ఉంటుందట. అన్నట్టు ఈ సినిమాలో మహేష్ చేస్తున్న రోల్ లో చాలా వేరియేషన్స్ ఉంటాయట. కాగా ఆ మధ్య విజయేంద్రప్రసాద్ ఈ సినిమా కథ గురించి ఓ ఇంటర్వ్యూలో చెబుతూ..నేను, రాజమౌళి ఇద్దరం దక్షిణాఫ్రికా నవలా రచయిత విల్బర్ స్మిత్ కు పెద్ద అభిమానులం. అందుకే ఆయన పుస్తకాల ఆధారంగానే ఈ సినిమా స్క్రిప్ట్ ను రాశాను అంటూ చెప్పుకొచ్చారు.

5-8Pg5 9th pg_5-8Pg5.qxd 8/5/2025 12:19 AM Page 1



# జార్ఖండ్ 'దిషోమ్ గురు' శిబుసోరెన్ కన్నుమూత



## గత జూన్ నుంచి మూత్రపిండాల వ్యాధితో ఆస్పత్రిలో చికిత్సపొందిన సోరెన్

## మూడుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్న జెఎంఎం అధినేత

## లోక్‌సభకు 8సార్లు ఎన్నికైన నేత

## ప్రస్తుత సిఎం హేమంత్ సోరెన్ ఆయన కుమారుడే

## రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ ప్రగాఢ సంతాపం

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** ఝార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబూ సోరెన్ ఇకలేరు. ఝార్ఖండ్ రాష్ట్రం కోసం అలుపెరుగని పోరాటం చేసిన 81 ఏళ్ల శిబూసోరెన్ ఢిల్లీలోని గంగారాం ఆస్పత్రిలో తుది శ్వాస విడిచారు. దీర్ఘకాలంగా ఆయన మూత్ర పిండాల సమస్యతో బాధపడుతున్న సోరెన్ ఢిల్లీలోని గంగారామ్ ఆస్పత్రిలో గడచిన జూన్‌నెలనుంచి చికిత్స పొందుతూనే ఉన్నారు. పరిస్థితి విషమించడంతో గడచిన వారం రోజులుగా ఆయన్ను ఐసియులోనే ఉంచి వైద్యుల బృందం పర్యవేక్షిస్తోంది. మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న శిబుసోరెన్‌కు ఇతరత్రా వృద్ధాప్యసమస్యలు కూడా చుట్టుముట్టడంతో సోమవారం తుదిశ్వాస విడిచినట్లు గంగారామ్ వైద్యులు ప్రకటించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఝార్ఖండ్ ముక్తిమోర్చా నెలకొల్పిన శిబూ సోరెన్, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. 2004 నుంచి 2006 వరకు కేంద్ర మంత్రి గానూ సేవలదించారు. శిబూ సోరేన్ 40 ఏళ్ల రాజకీయ జీవితంలో లోక్‌సభకు 8 సార్లు ఎంపికయ్యారు. రెండుసార్లు రాజ్యసభ సభ్యు డిగా ఎంపికయ్యారు. ప్రస్తుతం ఆయన రాజ్య సభ సభ్యుడిగా కొనసాగుతున్నారు. ప్రస్తుతఝార్ఖండ్ సీఎం హేమంత్‌సోరెన్, శిబూ సోరెన్ కుమారుడే. తన తండ్రి మృతిని సీఎం హేమంత్ సోరేన్ ఎక్స్ వేదికగా ప్రకటించారు. తాను ఈ రోజు అన్నీ కోల్పోయానంటూ పోస్ట్ చేశారు.

**ప్రధాని మోదీ సంతాపం:** శిబూ సోరెన్ మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. అట్టడుగు స్థాయి నుంచి ప్రజల పట్ల ఉన్న అంకితభావంతో ఉన్నత స్థాయికి ఎదిగిన వ్యక్తి శిబు సోరెన్. ముఖ్యంగా గిరిజన వర్గాలు, పేదలు, అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడం పట్ల ఆయనకు మక్కువ ఉంది. ఆయన మృతి బాధాకరం. ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌తో మాట్లాడి సంతాపం వ్యక్తం చేశా. ఓం శాంతి అని నరేంద్ర మోదీ ట్వీట్ చేశారు. ఆయన మరణ వార్త చాలా బాధకరం అని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కూడా ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

**వ్యక్తిగత జీవితం, రాజకీయ ప్రస్థానం:** 1944 జనవరి 11న హజారిబాగ్ జిల్లాలోని నేమ్రా గ్రామంలో జన్మించారు. ఆయన సంతాల్ గిరిజన తెగకు చెందినవారు. ఆయన తండ్రి సోమ్లాంగ్ ఓ పాఠశాల ఉపాధ్యాయుడిగా పనిచేసేవారు. చిన్నప్పటి నుంచే శిబూ సోరెన్ సామాజిక సేవ, గిరిజన సమాజ సంక్షేమం పట్ల ఆయన ఆసక్తి చూపేవారు. ఆయన సంతాల్ సుధవ్ సమాజ్‌ను స్థాపించారు. 1960ల చివరలో గిరిజనుల ప్రయోజనాల కోసం ధన్‌బాద్ జిల్లాలోని తుండి బ్లాక్‌లో ఒక ఆశ్రమాన్ని స్థాపించారు. ఆయనను అభిమానులు 'దిషోమ్ గురు' అని పిలుస్తారు. అంటే లీడర్ ఆఫ్ ద ల్యాండ్ అని అర్థం. **1971:** జేఎంఎం ప్రధాన కార్యదర్శిగా నియామకం**1980:** దుమ్కా నియోజకవర్గం నుంచి తొలిసారిగా 7వ లోక్‌సభకు సోరెన్ ఎన్నికయ్యారు. 1986లో జేఎంఎం అధ్యక్షుడిగా సోరెన్ నియామకం జరిగింది. 1989, 1996 మధ్యలో మూడు సార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1996లో జేఎంఎం పార్లమెంటరీ నాయకుడిగా నియమితులయ్యారు. 1998 -2001 మద్యకాలంలో సోరెన్ రాజ్యసభకు ఎన్నికయ్యారు. 2002లో 13వ లోక్‌సభ పోటీచేసి ఎన్నికయిన సోరెన్ 2004లో ఆరోసారి 14వ లోక్‌సభకు సోరెన్ ఎన్నికయ్యారు. 2004 మేలో కేంద్ర మంత్రివర్గ విస్తరణలో కేంద్ర బొగ్గు, గనుల మంత్రిగా పనిచేసారు. 2004 జులైలో కేంద్ర మంత్రివర్గం నుంచి రాజీనామాచేసి 2005 మార్చినెలలో ఝార్ఖండ్ ముఖ్యమంత్రిగా నియమితులయ్యారు. అయితే, మెజారిటీ లేకపోవడంతో 10 రోజుల్లోనే ఆయన రాజీనామా చేయాల్సి వచ్చింది. 2006 జనవరి 29 నవంబర్ 28న మళ్లీ బొగ్గు గనుల మంత్రిగా పనిచేశారు. 2006 నవంబర్ 29వ తేదీ వ్యక్తిగత కార్యదర్శి శశినాథ్ ఝా హత్యకేసులో నేరస్థుడిగా తేలి రాజీనామా చేసారు. 2007 జూన్ 25న దమ్కాలోని జైలుకు తరలిస్తుండగా బాంబుల దాడి జరిగింది. 2008 ఆగస్టు 27న మరోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు, కానీ ఆయన ఎమ్మెల్యే కాక పోవడం వల్ల జనవరి 12, 2009న రాజీనామా చేయాల్సి వచ్చింది. **2008:** లోక్ సభలో జేఎంఎం పార్లమెంటరీ నాయకుడిగా వ్యవహరించారు. 2009లో 15వ లోక్‌సభకు ఏడోసారి ఎంపిగా ఎన్నిక య్యారు. అదే ఏడాది ఆగస్టు 31న కోల్, స్టీల్ స్టాం డింగ్ కమిటీ సభ్యుడుగా వ్యవ హరించారు. సెప్టెంబర్ 23న పార్లమెంటు సభ్యుల జీతాల కమిటీ సభ్యుడుగా కొనసాగారు. చివరకు 2009 డిసెంబర్ 30న మూడోసారి ఝార్ఖండ్ సీఎంగా ప్రమాణస్వీకారం చేసారు. **2010 మే 30:** బీజేపీ మద్దతు లభించకపోవడంతో రాజీనామా చేయాల్సి వచ్చింది. 2014లో దమ్కా నుండి 8వ సారి 16వ లోక్‌సభకు ఎన్నిక, బీజేపీ అభ్యర్థి సునీల్ సోరెన్‌ను 39,030 ఓట్ల తేడాతో ఓడించారు. 2014 అక్టోబర్ 7న ఆహారం, వినియోగవ్యవహారాల మంత్రిత్వశాఖ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా వ్యవహరించిన సోరెన్ 2019 ఎన్నికల్లో సునీల్ సోరెన్ చేతిలో 47,590 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. 2020 సెప్టెంబర్‌లో పార్లమెంట్ వర్షకాల సమావేశ ప్రారంభంలో రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసిన ఆయన అప్పటినుంచి ఎగువ సభ సభ్యునిగానే కొనసాగుతున్నారు.



# హేమంత్‌సోరెన్‌ను ఓదార్చిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** తండ్రి మరణంతో తీవ్ర దుఃఖంలో ఉన్న ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరామర్శించారు. ఆయన్ను ఆత్మీయంగా దగ్గరకు తీసుకుని, భుజం తట్టి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారిద్దరి మధ్య భావోద్వేగపూరిత వాతావరణం నెలకొంది. రాజకీయాలకు అతీతంగా ప్రధాని చూపిన ఈ ఆత్మీయత అందరినీ కదిలించింది. ఝార్ఖండ్ ముక్తి మోర్చా (జెఎంఎం) వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శిబూ సోరెన్ సోమవారం కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, ఢిల్లీలోని సర్ గంగా రామ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. గురూజీగా పేరుగాంచిన ఆయన మరణంతో ఝార్ఖండ్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. శిబూ సోరెన్ మరణవార్త తెలియగానే ప్రధాని మోదీ నేరుగా ఆసుపత్రికి చేరుకున్నారు. అక్కడ శిబూ సోరెన్ భౌతికకాయానికి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం, ఆయన కుటుంబ సభ్యులను, ముఖ్యంగా కుమారుడు హేమంత్ సోరెన్‌ను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కన్నీటిపర్యంతమైన హేమంత్‌ను ప్రధాని మోదీ ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని ఓదార్చారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. శిబూ సోరెన్ మరణం తీరని లోటని అన్నారు. గిరిజన వర్గాల సంక్షేమం కోసమే శిబూ సోరెన్ తన జీవితాన్ని అంకితం చేశారని, ఆ సేవలకు ఆయన ఎప్పటికీ గుర్తుండిపోతారని ప్రధాని కొనియాడారు. ఈ క్లిష్ట సమయంలో సోరెన్ కుటుంబానికి, ఆయన అనుచరులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# అమెరికాలో పెట్టుబడులకు సై అంటున్న భారతీయులు




**వాషింగ్టన్, ఆగస్టు 4:** అగ్రరాజ్యం అమెరికాలో పెట్టుబడులు పెట్టేందుకు భారతీయులు బాగా ఆసక్తి చూపుతున్నారు. ఉద్యోగాలకు అవసరమైన హెచ్1బి వీసాలు రావడం కష్టంగా మారినా.. వ్యాపారానికి అవసరమైన ఇబి-5 వీసాలకు మాత్రం డిమాండ్ తగ్గలేదని డేటా చెబుతోంది. త్వరలో వీటిని ట్రంప్ ప్రకటించిన గోల్డ్‌కార్డులతో భర్తీ చేయనున్న విషయం విదితమే. తాజాగా ఇబి-5 దరఖాస్తులకు సంబంధించిన డేటాను పరిశీలిస్తే గతంలో ఎన్నడూ లేనంతగా భారతీయులు దీనికోసం యేడాది వ్యవధిలో దరఖాస్తు చేసుకొన్నట్లు అర్థమవుతుంది. గతేడాది ఏప్రిల్ 2024 నుంచి భారతీయుల్లో దీనికి ఆదరణ పెరిగింది. యునైటెడ్ స్టేట్స్ ఇమిగ్రేషన్ ఫండ్ డేటా '2025 ఆర్థిక సంవత్సరం (అక్టోబర్ 2024 నుంచి జనవరి 2025)లో భారతీయుల నుంచి 1,200కు పైగా ఐ-526ఇ పిటిషన్లు వచ్చాయి' అని యుఎస్ఐఎఫ్ సిఎంఒ నికోలస్ మాస్ట్రోన్నీ-3 పేర్కొన్నారు. ఇతర రకం వీసాల జారీలో పెద్దసంఖ్యలో బ్యాక్‌లాగ్ ఉండటంతో ఇబి-5కు డిమాండ్ పెరిగిందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా హెచ్-1బి, గ్రీన్‌కార్డుల జారీ కష్టంగా మారడం కూడా దీనికి కారణమైంది. ఇప్పటివరకు ఇమిగ్రేషన్ సంస్థ వద్ద దాదాపు 1.1 కోట్ల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో వేగంగా లభించే ఇబి-5ను అమెరికా శాశ్వత నివాసానికి మార్గంగా ఎంచుకున్నారు. వాషింగ్టన్ కేంద్రంగా పనిచేసే 'ఇన్వెస్ట్ ఇన్ ది యుఎస్ఎ' సంస్థ డేటా ప్రకారం 2024లో భారతీయులకు 1,428 ఇబి-5 వీసాలను జారీ చేశారు. అంతకుముందు యేడాది ఈ సంఖ్య కేవలం 815 మాత్రమే.

**మరింత కఠినంగా గ్రీన్‌కార్డ్:** అమెరికాలో గ్రీన్‌కార్డ్ కోసం అక్కడి ప్రభుత్వం నిబంధనలు మరింత కఠినతరం చేసింది. తాజాగా యుఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ వీటిని ప్రకటించింది. కుటుంబసభ్యులకు జారీ చేసే ఇమిగ్రెంట్ వీసీలకు కూడా స్క్రీనింగ్, వెట్టింగ్ ప్రక్రియను కఠినతరం చేసింది. అనర్హమైన అప్లికేషన్లు తొలగించేందుకు దీనిని చేపట్టినట్లు ప్రకటించింది. యుఎస్‌సిఐఎస్ సంస్థ మరింత పకడ్బందీగా అర్హమైన వివాహాలను, సరైన కుటుంబ సంబంధాలను గుర్తించేందుకు ఇది ఉపయోగపడుతుందని వెల్లడించింది. దీంతో పాటు అవసరమైన చట్టాలను పాటిస్తున్నారని ధ్రువీకరించుకొనేందుకు ఇది అవసరమని భావించారు. ఇక జాతీయ భద్రతకు ఇబ్బంది లేకుండా ఇబ్బందికర వ్యక్తులను గుర్తించేందుకు కూడా ఇది ఉపయోగపడనుంది. కొత్త నిబంధనలు ఆగస్టు1 నుంచి అమలులోకి వచ్చాయి.

# శ్రీకృష్ణుడే మనకు తొలి మధ్యవర్తి..

## ఆయన అడుగుజాడల్లోనే ముందుకుపోదాం..

## బంకిబిహారి ఆలయ వివాదంపై సుప్రీం ధర్మాసనం




**న్యూఢిల్లీ,ఆగస్టు 4:** వృందావన్‌లోని శ్రీ బంకి బిహారీఆలయం , ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం మధ్య నెలకొన్న వివాదంపై ఇవాళ సుప్రీంకోర్టు స్పందించింది. శ్రీ కృష్ణ భగవానుడు తొట్టతొలి మధ్యవర్తి అని, ఆయన అడుగుజాడల్లో నడవాలని అత్యున్నత న్యాయస్థానం పేర్కొన్నది. బంకి బిహారీ ఆలయానికి చెందిన 500 కోట్ల నిధులతో రీడెవలప్మెంట్ పనులు చేపట్టాలన్న అంశంపై వివాదం చెలరేగుతున్నది. ఆ కేసులో ఇవాళ సుప్రీంకోర్టు వాదనలు విన్నది. శ్రీ కృష్ణుడు తొలి మీడియేటర్ అని, ఈ సమస్యను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలని కోర్టు సూచించింది. రాష్ట్ర ప్రభుత్వం, ఆలయ ట్రస్టు మధ్య ఉన్న వివాదం పరిష్కారం కోసం కమిటీని ప్రతిపాదిస్తున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది. ఆలయ నిధులను రహస్య వినియోగించే పద్ధతిని సుప్రీంకోర్టు వ్యతిరేకించింది. ఈ అంశంలో యూపీ సర్కారు వైఖరిని కోర్టు తప్పుపట్టింది. జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జోయ్‌మాలా బాగ్చి ఈ ప్రతిపాదన చేశారు. ఆలయ నిధులను వాడుకోవాలని మే 15వ తేదీన ఇచ్చిన తీర్పును విత్‌డ్రా చేసుకోవాలని సుప్రీం తెలిపింది. గతంలో ఇచ్చిన తీర్పును రద్దు చేస్తున్నామని కోర్టు చెప్పింది. ట్రస్టీ సభ్యుల్లో మాజీ హైకోర్టు జడ్జీ లేదా సీనియర్ రిటైర్డ్ న్యాయవాది ఉంటారని పేర్కొన్నది. కమిటీ ఆదేశాల మేరకు ఆలయ వ్యవహారాలు కొనసాగుతాయని కోర్టు తెలిపింది. బంకి బిహారీ ఆలయ పునరుద్దరణ కోసం వినియోగించే నిధులపై తాత్కాలిక కమిటీకి అవకాశం ఇవ్వనున్నట్లు కోర్టు వెల్లడించింది. బంకి బిహారీ ఆలయాన్ని 1862లో నిర్మించారు. అత్యధిక సంఖ్యలో భక్తులు ఆ ఆలయాన్ని విజిట్ చేస్తుంటారు. షిబాయితీలు ఆ టెంపుల్‌ను మ్యానేజ్ చేస్తున్నారు. వారసత్వ పురోహితులు అక్కడ పూజలు, నిర్వహణ చేస్తున్నారు. 2022 జన్మాష్టమి వేడుకల వేళ తొక్కిసలాట ఘటన జరిగింది. దీంతో అక్కడ ఆలయ పునరుద్ధరణ చేపట్టాలని డిమాండ్ వచ్చింది. భక్తుల తాకిడిని తగ్గించేందుకు, రక్షణ చర్యలు చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించాలని యూపీ సర్కారును 2023 సెప్టెంబర్‌లో అలహాబాద్ కోర్టు ఆదేశించింది.

# పాకిస్థాన్‌ను కుదిపేస్తున్న ప్రకృతి వైపరీత్యాలు

## కుంభవృష్టి వర్షాలతో 299 మంది మృతి

**ఇస్లామాబాద్, ఆగస్టు 4:** పాకిస్థాన్‌లో రుతుపవనాలు పెను విషాదాన్ని కలిగించాయి. జూన్ చివరివారం నుంచి కురుస్తున్న కుండపోత వర్షాల కారణంగా దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 299 మంది ప్రాణాలు కోల్పోగా, వీరిలో 140 మంది చిన్నారులే ఉండటం అందరినీ కలచివేస్తోంది. భారీ వర్షాల వల్ల సంభవించిన ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో తీవ్రమైన ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్‌డీఎంఏ) విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, మృతుల్లో 140మంది చిన్నారులతో పాటు 102 మంది పురుషులు, 57మంది మహిళలు ఉన్నారు. ఈ ప్రకృతి విపత్తులో మరో 715 మంది గాయపడగా, వారిలోనూ 239 మంది చిన్నారులు ఉండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. వర్షాల ప్రభావం తూర్పు పంజాబ్ ప్రావిన్స్‌పై అత్యధికంగా ఉంది. ఇక్కడ ఒక్కచోటే 162 మంది మృతి చెందారు. దీని తర్వాత ఖైబర్ పఖ్తుంఖ్వాలో 69, సింధ్‌లో 28, బలూచిస్థాన్‌లో 20 మంది చొప్పున ప్రాణాలు కోల్పోయారు. ఈ వరదల కారణంగా 1,676 ఇళ్లు దెబ్బతినగా, వాటిలో 562 ఇళ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయి. సుమారు 428 పశువులు కూడా మృత్యువాత పడ్డాయని అధికారులు తెలిపారు. రానున్న రోజుల్లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఆగస్టు 4 నుంచి రుతు పవనాలు మరింత బలపడి దేశంలోని ఉత్తర, మధ్య ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు సంభవించవచ్చని అంచనా వేసింది. దీంతో సహాయక బృందాలను, అత్యవసర సేవల విభాగాలను అధికారులు అప్రమత్తం చేశారు.







# పోషణ ఖర్చులకింద తల్లికి రూ.2వేలు నెలవారీ చెల్లించాల్సిందే

## కుమారుడికి చీవాట్లు పెట్టిన కేరళ హైకోర్టు

**కోచి, ఆగస్టు 3 :** శతాధిక వృద్ధురాలైన తల్లికి పోషణ ఖర్చులకింద నెలకు రూ.2 వేలు చెల్లించాలంటూ ఆమె కుమారుడిని ఆదేశిస్తూ ఫ్యామిలీ కోర్టు జారీ చేసిన ఆదేశాలను కేరళ హైకోర్టు సమర్థించింది. ఈ మేరకు 57 ఏండ్ల కుమారుడికి చీవాట్లు పెట్టింది. తల్లి బాగోగులు చూడకపోవడంపై సిగ్గుపడాలని జస్టిస్ పీవీ కున్నికృష్ణన్ వ్యాఖ్యానించారు. తల్లిని సంరక్షించడం ప్రతి కుమారుడి విధి అని, అది దాతృత్వం కాదని పేర్కొన్నారు. ఫ్యామిలీ కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా పిటిషనర్ దాఖలు చేసిన అప్పీల్‌ను జడ్జికొట్టివేశారు. శతాధిక వృద్ధురాలైన తల్లి నిర్వహణ ఖర్చుల కింద నెలకు రూ.5 వేలు కావాలని కోరడం, ఆమెకు అంత అవసరం లేదంటూ దానిని చెల్లించడానికి కొడుకు నిరాకరించడం, దానిపై కోర్టు కెక్కడం చూస్తుంటే ఈ సమాజంలోనిసభ్యుడిగా తాను సిగ్గుపడుతున్నానని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. తల్లిని చూడటం కుమారుడిగా పిటిషనర్ బాధ్యత అని, అలాచేయకపోతే అతడు మనిషేకాదని అన్నారు.

# యెమెన్ సముద్రజలాల్లో పడవ బోల్తా 68 మంది ఆఫ్రికన్ వలసదారులు జలసమాధి

**సనా, ఆగస్టు 4:** యెమెన్ తీరంలోని సముద్ర జలాల్లో మరో పడవబోల్తా పడింది. దీంతో 68 మంది ఆఫ్రికన్‌వలసదారులు జలసమాధి అయ్యారు. మరో 74మంది గల్లంతైనట్లు ఐక్యరాజ్యసమితి వలసదారుల సంస్థ వెల్లడించింది.



154మంది ఇథియోపియన్ జాతీయులతో వెళ్తున్న పడవ అడెన్ గల్ఫ్‌తీరంలో నీట మునిగిందని సౌథర్న్ యెమెనీ ప్రావిన్స్ సీనియర్ హెల్త్ ఆఫీసర్ అబ్దుల్ ఖాదిర్ బజామిల్ తెలి పారు. ఇప్పటివరకు 10మంది మాత్రమే ప్రాణా లతో బయటపడ్డారని చెప్పారు. వారిలో తొమ్మిది మంది ఇథియోపియన్ జాతీయులు ఉండగా, ఒకరు యెమెన్‌కు చెందిన వారని వెల్ల డించారు. ఖన్ఫర్ జిల్లా తీరానికి 54 మృతదేహాలు కొట్టుకొచ్చాయని, మరో 14 మృతదేహాలు వేరేప్రాంతంలో గుర్తించినట్లు చెప్పారు. వాటిని స్థానిక దవాఖానకు తరలించామని పేర్కొన్నారు. ఇంకా 74 మంది ఆచూకీ తెలియ రాలేదని తెలిపారు. గల్లంతైన వారి కోసం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నదని యెమెన్‌కు చెందిన అబ్యాన్ భద్రతా విభాగం పేర్కొంది. బలమైన అలల కారణంగా గాలింపు చర్యలు కష్టంగా మారిందన్నారు.



# చైనా ఆక్రమించిందని మీకెలా తెలుసు?

## రాహుల్ వ్యాఖ్యలపై సుప్రీం ఆగ్రహం

## బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వార్నింగ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** భారత భూభాగాన్ని చైనా ఆక్రమించిందంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. మీరు నిజమైన భారతీయులే అయితే ఇలాంటి మాటలు మాట్లాడరని ఘాటు వ్యాఖ్యలు చేసింది. 'చైనా మన దేశ భూభాగాన్ని ఆక్రమించింది'అని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై దాఖలైన కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు పై వ్యాఖ్యలు చేసింది. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసిహ్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసు విచారణ చేపట్టింది. 'మీరు ప్రతిపక్ష నేత. పార్లమెంటులో చెప్పాల్సిన విషయాలను సోషల్ మీడియాలో ఎందుకు ప్రస్తావిస్తారని ప్రశ్నించింది. 2,000 చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని చైనా ఆక్రమించుకుందని మీకు ఎలా తెలుసని రాహుల్ గాంధీని ధర్మాసనం ప్రశ్నించింది. దేశ భద్రతకు సంబంధించిన సున్నితమైన విషయాలపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వార్నింగ్ ఇచ్చింది. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రసందర్భంగా 2022 డిసెంబర్‌లో గల్వాన్ ఘర్షణలపై మాట్లాడారు. గల్వాన్ ఘర్షణల తర్వాత చైనా సుమారు 2,000 చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని ఆక్రమించిందని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై ఓ రిటైర్డ్‌రక్షణ అధికారి లక్నో కోర్టులో పరువునష్టం కేసు వేశారు. ఈ కేసు విచారణను రద్దుచేయాలని కోరుతూ రాహుల్‌గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌ను గతంలో అలహాబాద్‌హైకోర్టు తిరస్కరించింది. దాంతో రాహుల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సోమవారం రాహుల్‌గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం లక్నో కోర్టులో జరుగుతున్న విచారణపై స్టే విధిస్తూ రాహుల్ గాంధీకి తాత్కాలిక ఊరట నిచ్చింది. అయితే రాహుల్ గాంధీ వ్యాఖ్యలను మాత్రం తీవ్రంగా తప్పుబట్టింది. జాతీయ నాయకులు బాధ్యతాయుతంగా ఉండాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసింది.

# రెండు ఓటరుకార్డుల వివాదం.. ఆర్జేడి నేత తేజస్వి యాదవ్‌పై ఫిర్యాదు



**పాట్నా, ఆగస్టు 4:** ఓటర్ల జాబితాలో తన పేరు లేదంటూ ఆర్జేడి నేత తేజస్వీయాదవ్ చేసిన వ్యాఖ్యలపై ఓవైపు ఎన్నికల కమిషన్ నోటీసు జారీ చేయగా, మరోవైపు వేర్వేరు నెంబర్లతో రెండు ఓటరుకార్డులు కలిగి ఉన్నారంటూ ఆయనపై తాజాగా ఫిర్యాదు నమోదైంది. పాట్నాలోని డిఘా పోలీసు స్టేషన్‌లో రాజీవ్‌రంజన్ అనే న్యాయవాది ఈ ఫిర్యాదు చేశారు. అయితే ఈ ఫిర్యాదుపై ఇంకా ఎఫ్ఐఆర్ నమోదు కాలేదు. బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు అక్టోబరు-నవంబరులో జరగాల్సి ఉండగా ఎన్నికల కమిషన్ చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై విపక్షాల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అయితే ఎస్ఐఆర్ ప్రక్రియను కొనసాగించిన ఇసి ఈ నెల 1న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రకటించింది. ఈ క్రమంలో తేజస్వీయాదవ్ గత శనివారం మీడియా సమావేశంలో తన ఓటర్ ఐడిని చూపిస్తూ తన పేరు ఓటర్ల జాబితాలో లేదని చెప్పారు. దీనిపై ఎన్నికల కమిషన్ వెంటనే స్పందించింది. పాట్నాలోని బీహార్ యానిమల్ సైన్సెస్ యూనివర్సిటీలోని 204వ పోలింగ్ స్టేషన్‌లో సీరియల్ నంబరు 416లో తేజస్వీ పేరు ఉందని తెలిపింది. ఆయన ఎపిక్ నెంబర్ ఆర్ఎబి 0456228 అని తెలిపింది. అయితే తేజస్వీ యాదవ్ మీడియా సమావేశంలో చూపించిన ఎపిక్ నెంబరు ఆర్ఎబి 2916120గా ఉంది. 2015 నుంచి 2020 పోల్స్ వరకూ ఆ కార్డు చెల్లుబాటును కలిగి ఉంది. రెండు ఎపిక్‌లు కలిగి ఉండటం క్రిమినల్ నేరమని బిజెపి తప్పుపట్టడంతో ఇసి స్పందించింది. తేజస్వీయాదవ్ మీడియా సమావేశంలో చూపించిన ఎపిక్ వివరాలను తమకు అందజేయాలని తేజస్వీకి ఇచ్చిన నోటీసులో ఇసి కోరింది. వివరాలు అందజేస్తే దానిపై దర్యాప్తు జరుపుతామని తెలిపింది.


# సంక్షిప్తంగా..

## ఇజ్రాయెల్ బందీలకు మానవతా సాయంపై మెత్తబడిన హమాస్



**టెల్‌అవీవ్, ఆగస్టు 4:** ఇజ్రాయెల్ భీకర దాడులతో గాజాలో దుర్భర పరిస్థితులు తలెత్తాయి. అక్కడి ప్రజల పరిస్థితి అత్యంత దారుణంగా మారి పోయింది. మరోవైపు హమాస్ చెరలో ఉన్న ఇజ్రాయెల్ బందీలు ఆకలితో అలమటిస్తున్నారు. ఇటీవల అక్కడి బందీలకు సంబంధించిన పలు దృశ్యాలు, విడియోలు బయటకు వచ్చాయి. వాటిలో ఇజ్రాయెలీలు ఎముకల గూళ్లుగా మారిన శరీరాలతో దారుణస్థితిలో కనిపించడంపై ఆ దేశ ప్రధాని నెతన్యాహు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. హమాస్ చెరలోని తమ బందీలు మానవతా సాయం అందేలా చూడాలని రెడ్‌క్రాస్ సంస్థను కోరారు. ఇన్నాళ్లు ఇజ్రాయెల్ బందీలను తీవ్ర హింసలకు గురిచేసిన హమాస్ సైతం ఈ విషయంలో కొంతమేరకు మనసు మార్చుకున్నట్లు తెలుస్తోంది. ఇజ్రాయెల్ తమ షరతులకు అనుగుణంగా వ్యవహరిస్తే తమ వద్ద ఉన్న ఇజ్రాయెల్ బందీలనకు సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటన విడుదల చేసింది. అయితే ఈ సహాయాన్ని అందించడానికి కేవలం అంతర్జాతీయ రెడ్‌క్రాస్ కమిటీని మాత్రమే అనుమతిస్తామని వెల్లడించింది.

## ఢిల్లీ విజయవాడ ఎయిర్‌విస్తారాలో సాంకేతికలోపం




**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** ఢిల్లీ-విజయవాడ ఎయిర్ విస్తారా విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. ఢిల్లీ నుంచి విజయవాడకు బయలుదేరాల్సిన విమానంలో సమస్య తలెత్తడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. షెడ్యూల్ ప్రకారం సోమవారం ఉదయం 9:30 గంటలకు టేకాఫ్ కావాల్సిన ఈ విమానం రన్‌వేపై ఉన్నప్పుడే సమస్య తలెత్తింది. వేగం పుంజుకున్న విమానాన్ని అకస్మాత్తుగా వేగం తగ్గించి రన్‌వే పైనుంచి పక్కకు తీశారు. దాంతో సుమారు 160 మందికిపైగా ప్రయాణికులు మూడు గంటలకుపైగా విమానంలోనే నిరీక్షించాల్సి వచ్చింది. మధ్యాహ్నం 12 గంటల తర్వాత ప్రయాణికులను విమానం నుంచి దింపి ప్యాసింజర్ లాంజ్‌కు తరలించారు. ఆ విమానంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టున్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ కూడా ప్రయాణిస్తున్నారు.

## ట్రంప్ గోల్ఫ్‌కోర్స్ క్లబ్ సమీపంలో ప్రయాణికుల విమానం



**న్యూజెర్సీ,ఆగస్టు 4:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గోల్ఫ్‌రిసార్ట్ వద్ద భారీ భద్రతా వైఫల్యం బయటపడింది. న్యూజెర్సీలో గోల్ఫ్ క్లబ్ సమీపంలో నోఫ్లైజోన్ ప్రాంతంలోకి ఓ ప్రయాణికుల విమానం దూసుకొచ్చింది. వెంటనే అప్రమత్తమైన ఫైటర్ జెట్స్ రంగంలోకి దిగాయి. ఫాక్స్ న్యూస్ ప్రకారం ఆదివారం మధ్యాహ్నం 12:50 గంటలప్రాంతంలో (స్థానిక కాలమానం ప్రకారం) ఈ ఘటన చోటు చేసుకుంది. బెడ్‌మినిస్టర్‌లోని ట్రంప్ గోల్ఫ్‌క్లబ్ సమీపంలో నోఫ్లైజోన్ ప్రాంతంలోకి ప్రయాణికుల విమానం ఒక్కసారిగా దూసుకొచ్చింది. విమానం రాకను గమనించిన ఫైటర్ జెట్స్ వెంటనే రంగంలోకి దిగి ఆ విమానాన్ని అడ్డుకున్నాయి. ఓ రకమైన జ్వాలతో ప్రయాణికుల విమానం పైలట్‌ను అప్రమత్తం చేశాయి. దాన్ని నోఫ్లైజోన్ నుంచి పంపించేశాయి.

## మార్నింగ్ వాక్‌చేస్తున్న మహిళా ఎంపి మెడలో చైన్ చోరీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** దేశ రాజధాని ఢిల్లీలోని అత్యంత సురక్షితమైన ప్రాంతంలో కూడా మహిళలకు రక్షణ కరువవుతోందని మరో సారి రుజువైంది. కాంగ్రెస్ ఎంపీ సుధా రామకృష్ణన్ ఉదయం వాకింగ్‌కు వెళ్లగా గుర్తు తెలియని దుండగులు ఆమె నుంచి బంగారు గొలుసును లాక్కెళ్లారు. అది కూడా ఢిల్లీలోని హైసెక్యూరిటీ డిప్లొమాటిక్ ఎన్‌క్లేవ్ అయిన చాణక్యపురిలో చోటు చేసుకోవడం దేశవ్యాప్తంగా కలకలం రేపుతోంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ఈ విషయంపై లేఖ రాస్తూ దేశ రాజధానిలో శాంతిభద్రతలపై ఆందోళన వ్యక్తం చేశారు.

## ఎయిరిండియా విమానంలో బొద్దింకలు

**శాన్‌ఫ్రాన్సిస్కో, ఆగస్టు 4:** శాన్‌ఫ్రాన్సిస్కో ముంబై విమానంలో ప్రయాణికులు బొద్దింకల కారణంగా ఇబ్బందికి గురయ్యారు. శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి కోల్‌కతా మీదుగా ముంబై బయలుదేరిన విమానంలో ఇద్దరు ప్రయాణికులు అసౌకర్యానికి గురయ్యారని, చిన్న బొద్దింకల కారణంగా వారు ఇబ్బందిపడ్డారని ఎయిరిండియా ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. సిబ్బంది వెంటనే స్పందించి అదే క్యాబిన్‌లో వేరేచోట వారికి సీట్లు కేటాయించినట్లు వెల్లడించారు.

05-8Pg6exHMNWJQE 10 pg_05-8Pg6exHMNWJQE.qxd 8/5/2025 12:21 AM Page 1



# గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్న ఆప్కాబ్

## - సహకార వ్యవస్థను మరింత శక్తివంతం చేసి..ప్రతి రైతు కుటుంబాన్ని ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయడమే లక్ష్యం: మంత్రి అచ్చెన్నాయుడు - ఘనంగా ఆప్కాబ్ 62వ వ్యవస్థాపక దినోత్సవ ం




**విజయవాడ ఆగస్ట్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** ఆప్కాబ్ రాష్ట్రంలోని సహకార రంగాన్ని బలోపేతం చేస్తూ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు నాడి వంటి సేవలందిస్తోందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. విజయవాడలో గవర్నర్ పేటలోని ఎంబీ విజ్ఞాన కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంక్ 62వ స్థాపన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి అచ్చెన్నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బ్యాంక్ ద్వారా ప్రయోజనం పొందుతున్న రైతులకు, మహిళా సమాఖ్యలకు, యువతకు, సహకార సంఘాల సభ్యులకు, అధికారులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. రైతులకు విత్తనాలు, ఎరువులు, పెట్టుబడుల కోసం సకాలంలో రుణాలు అందిస్తూ, వ్యవసాయ అభివృద్ధికి ముఖ్య భుజంగా ఆప్కాబ్ నిలుస్తోందని తెలిపారు. సహకార వ్యవస్థను మరింత శక్తివంతం చేసి, ప్రతి రైతు కుటుంబాన్ని ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ బ్యాంకు వ్యవస్థ పట్ల ప్రభుత్వం సంపూర్ణ నిబద్ధతతో ఉందని, సాంకేతిక ప్రగతితో సహకార బ్యాంకుల సేవలను మరింత ప్రజలతో మమేకం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. డిసీసీబి, పిఏసిఎస్, ఆప్కాబ్‌లు వంటి సంస్థలు కమర్షియల్ బ్యాంకులు రాని గ్రామీణ ప్రాంతాలలో ఎన్నో సంవత్సరాలుగా సేవలు అందిస్తున్నాయని కొనియాడారు. గ్రామాల్లో పేదవారికి ఆర్థిక తోడ్పాటు ఇవ్వడం, వారి అభివృద్ధికి ఆప్కాబ్ వ్యవస్థ ఎంతో దోహదం చేసిందన్నారు. ఈ విషయాన్ని మనందరం గుర్తుకు తెచ్చుకోవాలని అన్నారు. ఒకప్పుడు కేంద్రంలో ఈ వ్యవస్థకి వీడిగా మంత్రిత్వ శాఖ ఉండేది కాదని,

2014లో మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత ఈ శాఖ యొక్క విలువలను తెలుసుకొని ఒక ప్రత్యేకమైనటువంటి మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేశారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన రంగాలు వ్యవసాయం,

కోపరేటివ్ అని ఈ రెండు రంగాలను అభివృద్ధి చేయాలంటే ఆర్థికంగా వారికి సహాయం చేయాలని, ఆర్థికంగా సహాయం చేయాలంటే ఆప్కాబ్ చాలా ముఖ్యమైనటువంటి వ్యవస్థగా రూపుదిద్దుకోందని తెలిపారు.

# రాష్ట్రంలో నాణ్యమైన జీవన ప్రమాణాల లక్ష్యంగా ప్రణాళికతో అభివృద్ధి

## పీపుల్, విజన్, నేచర్, టెక్నాలజీ అంశాలకు పాలనలో ప్రాధాన్యత: సిఎం చంద్రబాబు



**విజయవాడ, ఆగస్టు 4,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో నాణ్యమైన జీవన ప్రమాణాలు అందించే దిశలోనే ప్రణాళిక యుతంగా అభివృద్ధి చేపడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు.మంచి లక్ష్యంతో భవిష్యత్తు తరాలకు ప్రయోజనం కలిగించే దిశలో కార్యచరణ ఉంటుందన్నారు.ప్రజలు, విజన్, పీపుల్, నేచర్, టెక్నాలజీలకు ప్రాధాన్యత ఇచ్చి పాలన చేస్తే అత్యుత్తమ ఫలితాలు వస్తాయని అన్నారు. నాణ్యమైన జీవన ప్రమాణాలను సాధించే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సీఎం సూచించారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ పై ప్రణాళికా శాఖతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సచివాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. తలసరి ఆదాయం పెంచడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలని సీఎం అన్నారు. 202526 ఆర్థిక సంవత్సరంలో తలసరి ఆదాయం రూ. 3,47,871 సాధించాలని, దానికి అనుగుణంగా 2029 నాటికి రూ. 5.42 లక్షలు తలసరి ఆదాయం వచ్చేలా లక్ష్యంగా పెట్టుకోవాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "ప్రభుత్వ శాఖలు ఆయా రంగాల్లో ముందస్తు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలి. స్వల్ప, మధ్య, దీర్ఘ కాలిక లక్ష్యాలకు అనుగుణంగా విజన్ తో పనిచేయాలి. ప్రపంచం పోకడలను గమనిస్తూ అవకాశాలను అందుకోవాలి. ప్రజలను, సమాజాన్ని, కుటుంబాలను, వ్యక్తులను దృష్టిలో పెట్టుకుని కార్యక్రమాలు అమలు చేయాలి. ఫ్యామిలీ ఒక యూనిట్ గా తీసుకుని పథకాలు, కార్యక్రమాలు రూపొందించాలి... కనీస అవసరాలు అందించాలి. పథకాలతో పాటు వారి ఆదాయాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలి. పర్యావరణానికి మేలు చేసే విధంగా ప్రభుత్వ విధానాలు, ప్రజల ఆలోచనలు ఉండాలి. సహజ వనరులను రక్షించుకుంటూ ప్రకృతిని కాపాడుకోవాలి. ఒక పరిశ్రమలో తయారైన వేస్ట్ మరో పరిశ్రమకు ముడి సరుకు అయ్యేలా చేసి సర్క్యులర్ ఎకానమీకి నాంది పలకాలి. సహజ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలి. అత్యుత్తమ టెక్నాలజీని పాలనకు అనుసంధానించి మెరుగైన సేవలు అందించాలి. ఆరోగ్యం నుంచి వ్యవసాయం వరకు టెక్నాలజీని భాగస్వామి చెయ్యాలి. ప్రజల కోసం.. విజన్ రూపొందించుకుని పర్యావరణం దెబ్బతినకుండా చూసుకుంటూ టెక్నాలజీని అనుసంధానం చేస్తూ పాలన సాగిస్తే మంచి ఫలితాలు వస్తాయి. అందుకే పీపుల్, విజన్, నేచర్, టెక్నాలజీ అంశాలకు పాలనలో ప్రాధాన్యం ఇస్తూ సమన్వయంతో పనిచేస్తే అత్యుత్తమ ఫలితాలు వస్తాయని అధికారులు, ఆయా శాఖలు పనిచేయాలి.

# ముందస్తు హెచ్చరికలతోనే భక్తులకు, భగవంతుని ఆలయానికి మూడంచెల భద్రత

## - అసత్యప్రచారం మానుకోవాలని భూమనకు భాను ప్రతిస్పందన

**తిరుమల, ఆగస్ట్ 4ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ పుణ్యక్షేత్రం తిరుమలకు, శ్రీవారి ఆలయంతోబాటు భక్తుల భద్రతకు మూడంచెల భద్రత కల్పిస్తున్నట్లు టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి తెలిపారు. కేంద్రనిఘావర్గాల హెచ్చరికల నేపథ్యంలో తిరుమలను మరింత నిఘావలయంలో ఉంచడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే తిరుమలలోని మఠాలకు నోటీసులు ఇవ్వడం జరిగిందని, దాన్ని వైసిపి నేత,మాజీ టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తప్పుపట్టడం తగదన్నారు. పుణ్యక్షేత్రాన్ని రాజకయ పునరావాసంగా మార్చింది వైసిపియేనని భాను మండిపడ్డారు. ఏదో జరిగిపోతోందని అసత్యాలు ప్రచారం చేయడం మంచిదికాదన్నారు. భక్తుల భద్రతలో భాగంగానే మఠాలకు నోటీసులు ఇచ్చామన్నారు. మఠాల వద్ద సిసికెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించామన్నారు.

# విజయవాడలో ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు పోలీసులు అందుబాటులోకి తెచ్చిన ' అస్త్రం యాప్'

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో ట్రాఫిక్‌ను రద్దీని నియంత్రించేందుకు పోలీసులు పలు సాంకేతికంశాలను వినియోగిస్తున్నారు. ఇంటెలిజెన్స్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టంతో జంక్షన్ల వద్ద ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపడుతున్నారు.రద్దీపై నిఘా ఉంచేందుకు అస్త్రం యాప్‌ను తీసుకొచ్చారు. ట్రాఫిక్ నియంత్రణకు ముందస్తు ప్రణాళిక: విజయవాడ నగరంలోని ఫంక్షన్ హాళ్ల వివరాలను ఈ అస్త్రం యాప్‌లో పొందుపరిచారు. ఏదైనా ప్రాంతంలో కార్యక్రమం జరుగుతుంటే ముందుగానే నిర్వాహకులు అందుకు సంబంధించిన వివరాలను యాప్ లో నమోదు చేస్తారు. కార్యక్రమానికి ఎన్ని వాహనాలు వస్తాయి? వీఐపీల వివరాలు ఇలా అన్నీ ఇందులో ఉంచుతారు. తద్వారా పోలీసులు ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ మళ్లింపులు వంటి జాగ్రత్తలు తీసుకునేందుకు వీలుంటుంది. ముందుగానే సమాచారం రావడంతో ట్రాఫిక్ జామ్‌లు గణనీయంగా తగ్గినట్లు తెలుస్తోంది. విజయవాడ నగరంలోని ట్రాఫిక్ సమాచారం తెలుసుకునేందుకు పోలీస్ యంత్రాంగం ఈ అస్త్రం యాప్‌ను రూపొందించారు. నగరంలో ఎక్కడైనా వాహనాలు నిలిచిపోతే ఈ యాప్ కి తక్షణం సమాచారం వస్తుంది. 300 మీటర్ల వరకు వాహనాలు నిలిచిపోతే 'మోడరేట్', 300 నుంచి 500 మీటర్ల వరకు వాహనాలు నిలిచిపోతే 'హై' లెవల్ అని, 500 మీటర్లు మేర ట్రాఫిక్ నిలిచిపోతే 'సివియర్' అని మెసేజ్ చూపిస్తుంది. ఈ సందేశాలకు సంబంధిత ప్రాంతాల ట్రాఫిక్ సీఐలు, ఇతర యంత్రాంగం తక్షణం స్పందిస్తారు. 'మోడరేట్' లెవల్ లో ఉన్నప్పుడే ఆ ప్రాంతానికి హుటాహుటిన చేరుకుంటారు. 'మోడరేట్' లెవల్ ట్రాఫిక్‌ను 'హై' వరకు చేరకుండా ఉండేలా చర్యలు తీసుకుంటారు. సమాచార విశ్లేషణకు కమాండ్ కంట్రోల్: అస్త్రం యాప్ పంపించే సమాచారాన్ని కమాండ్ కంట్రోల్ సెంటర్ లో విశ్లేషిస్తారు. దీని కోసం 'వెర్టికల్ మేసేజ్ సిస్టం' అందుబాటులోకి తీసుకొచ్చారు. ప్రతి 15 నిమిషాలకు ఒకసారి ట్రాఫిక్ వివరాలు రికార్డు అవుతూ ఉంటాయి. ఏదైనా ప్రాంతంలో తరచూ వాహనాలు నిలిచిపోతుంటే అందుకు గల కారణాలను అన్వేషిస్తారు. ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం కనుగొంటారు. ధర్నా, ర్యాలీ, ఆగిపోయిన వాహనం ఇలా తదితర విషయాలను నమోదు చేస్తారు. ట్రాఫిక్ క్లియర్ అయిన తర్వాత ఆ ఫొటో తీసి దాన్ని సైతం అప్‌లోడ్ చేస్తారు.

# ఘాట్‌రోడ్ కామధేను మాత ఆలయం వద్ద ప్రసాదాల కొత్త కౌంటర్ ప్రారంభం

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 4, ప్రభాతవార్త** దుర్గమ్మ వారి కి భక్తులు హుండీల ద్వారా సమరి ్పంచిన కానుకలు లెక్కింపును సోమవారం ఇఓ వికె శీనా నాయక్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రు.3,34,70,370 ల నగదుతో పాటు 265 గ్రాముల బంగారం, 7కెజిల 10 గ్రాముల వెండి లభించినట్లు తెలిపారు. అలాగే పాత రు.2వేల నోట్లు 7తో పాటు,విదేశీ కరెన్సీ యుఎస్ఎ డాలర్స్ 707, ఇంగ్లాండ్‌పౌండ్స్ 130, సింగపూర్ డాలర్స్ 60, ఆస్ట్రేలియా డాలర్స్ 255, యుఎఇ దిర్హామ్స్ 210, సౌదీ రియాల్స్ 11, ఒమన్ బైసా 400, నేపాల్ రూపాయలు 340, మలేషియా రింగెట్లు 12010, యూరోస్ 30, ఒమన్ రియాల్ 1, కెనడా డాలర్స్ 100 కూడా ఈ లెక్కింపుల్లో లభించాయన్నారు. భక్తులు 19 రోజుల్లో ఈ కానుకలు సమర్పించారన్నారు. కార్యక్రమంలో సహాయ కమీషనర్ రంగారావు, దేవదాయ శాఖ అధికారులు, వన్‌టౌన్ పోలీస్, ఆలయ సిబ్బంది, సేవాదారులు, ఎస్‌పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు. భక్తులకు త్వరితంగా ప్రసాదాలందించడానికి వీలుగా దుర్గమ్మవారి ఆలయం ఘాట్‌రోడ్డు వద్ద వున్న శ్రీ కామధేను మాత ఆలయం వద్ద ప్రసాదాల కౌంటర్ సోమవారం ఇఓ వికె శీనా నాయక్ ప్రారంభించారు. ఆ కౌంటర్లో సేవా టికెట్లు, కొబ్బరికాయలు, వాహన పూజ టికెట్లు కూడా అందిస్తామన్నారు. దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదానంలో ప్రతిరోజూ 10 మందికి అన్నప్రసాదం అందించడం కోసం రు.5లక్షలను తిరుపతికి చెందిన సిఎంఆర్ ఇన్ఫ్రాటెక్ ఎండి సి నాగేశ్వరరావు సోమవారం ఆలయ ఇఓ వికె శీనా నాయక్‌కు విరాళంగా అందించారు. అలాగే భక్తులకు ఉచిత ప్రసాదం పంపిణీ స్కీంనకు రు.1,50,000లను విరాళంగా సోమవారం హైదరాబాద్‌కు చెందిన బి నారాయణస్వామి నాయుడు, లక్ష్మి పొన్నమ్మ దంపతులు విరాళం అందించారు. దాతలకు దుర్గ మ్మ వారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం ప్రసా దం, శేషవస్త్రం, మెమొంటోలు అందిం చా రు. వేదపండితులు



వెండివస్తువులు కానుకగా ఇఓకు అందిస్తున్న దాతలు

# సుప్రీం కోర్టులో రఘురామాపై కేసు కొనసాగించలేను , ఫిర్యాదుదారు కానిస్టేబుల్ ఫరూర్ భాష

**విజయవాడ,ఆగస్టు 4,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, మాజీ ఎంపీ రఘురామ కృష్ణరాజుపై పెట్టిన కేసును ఇక కొనసాగించలేనని సుప్రీంకోర్టుకు ఫిర్యాదుదారు కానిస్టేబుల్ ఫరూక్‌భాష తెలిపారు. 2022 జూన్‌లో రఘురామ, ఆయన కొడుకు భరత్‌పై ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ ఫరూక్‌భాష కేసు పెట్టారు. బౌల్డర్‌హిల్స్‌లో ఉన్న రఘురామ ఇంటి వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పట్టుకున్నారు. స్థానిక గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో అప్పగించి రఘురామ, ఆయన భద్రతా సిబ్బంది ఫిర్యాదు చేశారు. డ్యూటీలో ఉన్న తనపై దాడికి పాల్పడ్డారని రఘురామ, ఆయన కొడుకు భరత్, సీఆర్‌పీఎఫ్ సిబ్బందిపై అదే పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ ఫరూక్‌భాష ఫిర్యాదు చేశారు. కానిస్టేబుల్ ఫరూక్‌భాష ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న గచ్చిబౌలి పోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. గచ్చిబౌలి పోలీసులు తమ ఫిర్యాదును పట్టించుకోకుండా... తమపైనే ఎఫ్‌ఐఆర్ నమోదు చేయడాన్ని హైకోర్టులో సవాలు చేశారు రఘురామ. హైకోర్టు తిరస్కరించడంతో సుప్రీంకోర్టును రఘురామ ఆశ్రయించారు. రఘురామ పిటిషన్‌పై జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్ ధర్మాసనం విచారణ జరిపింది. ఎంపీగా ఖివైఖీ క్యాటగిరిలో సీఆర్‌పీఎఫ్ భద్రత ఉన్న సమయంలో అనేక ఘటనలు జరిగాయని ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు రఘురామ తరపు సీనియర్ న్యాయవాది ఆదినారాయణరావు. అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని పట్టుకుని పోలీసు స్టేషన్‌లో అప్పజెప్పి. ఫిర్యాదు చేస్తే పోలీసులు తమపైనే ఎదురు కేసు పెట్టారని రఘురామ న్యాయవాది వివరించారు.

# వైసిపి నేతలకు ఇక నిద్రలేని రాత్రులే - మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** బ్రాండెడ్ మద్యాన్ని అందుబాటులో లేకుండా చేసి,లిక్కర్ దందాలు నడిపిన వైసిపి నేతలకు నిద్రలేని రాత్రులు మొదలయ్యాయని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. 'నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన వైకాపాకు దిమ్మతిరిగేలా సిట్ తిరుగులేని ఆధారాలు సంపాదించింది. మద్యం కుంభకోణంలో డొంక కదిలి నేతల నిజ స్వరూపం బయటపడుతోంది. రోజులో పరిణామం వెలుగుచూస్తోంది. తప్పుడు పనులు చేసిన వైకాపా నేతల మైండ్ బ్లాంక్ అవుతోంది' అని ఆయన ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో విమర్శించారు. 'గత ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్యాన్ని గుల్ల చేస్తూ విషపూరిత మద్యం విక్రయించారు. కూటమి ప్రభుత్వంలో తక్కువ ధరలోనే నాణ్యమైన బ్రాండ్‌లతో పాటు విదేశీ బ్రాండ్లు దొరుకుతున్నాయి. అత్యుత్తమ విధానాలతో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త పాలసీ బాగుంది. ప్రజలకు నాణ్యమైన మద్యం అందిస్తున్నాం. మద్యం డిపోల నిర్వహణ,ట్రాక్ అండ్ ట్రేస్ విధానం...మద్యం సరఫరా ఆర్డర్ల జారీలో పారదర్శకతకు పెద్ద పీట వేశాం'అని మంత్రి వివరించారు.

# మహిళల ఉచిత బస్సు ప్రయాణంపై ఆర్టీసి ఉద్యోగసంఘాలతో యాజమాన్యం సమావేశం

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ నెల 15 నుంచి ఆర్‌టిసిలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించనున్న నేపథ్యంలో ఈ నెల 5న విజయవాడ ఆర్‌టిసి భవన్‌లో ఎమ్‌డి ద్వారకా తిరుమలరావు నేతృత్వంలో ఆర్‌టిసి ఉద్యోగ సంఘాలతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ మేరకు ఆర్‌టిసి అధికారులు ఉద్యోగ సంఘాలకు సమాచారాన్ని అందించారు. ఈ సమావేశానికి ఒక్కో సంఘం నుంచి ఇద్దరు సభ్యులు హాజరుకావాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉచిత బస్సు ప్రయాణం, డ్రైవర్లు, కండక్టర్లు, టిమ్ ఆపరేటింగ్, టిమ్ ఛార్జింగ్, బస్సుల్లో సిట్టింగ్, బస్సుల నిర్వహణ, ప్రయాణికులతో ఎలా వ్యవహరించాలి? సిబ్బంది కొరతను ఎలా అధిగమించాలనే అంశాలపై ఆర్‌టిసి ఉద్యోగ సంఘాలతో ఆర్‌టిసి యాజమాన్యం చర్చించనున్నట్లు సమాచారం.

ఇప్పటికే ఆర్‌టిసి పాలకవర్గం, ఉన్నతాధికారులు జిల్లాలు, జోన్‌లు వారీ పర్యటించారు. పర్యటనల నేపథ్యంలో ఆయా జిల్లాల నుంచి సేకరించిన సమాచారంతో పాటు ఆర్‌టిసి ఉద్యోగ సంఘాల సూచనలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ముందుకు వెళ్లనున్నట్లు సమాచారం.

# కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ వైద్యం

## -వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్

**పాలసముద్రం, ఆగస్టు 4 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కార్పొరేట్ వైద్యశాలలకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు నిరుపేద ప్రజలకు అదించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ అన్నారు. చిత్తూరు జిల్లా జిడినెల్లూరు నియోజకవర్గం పాలసముద్రం మండలం పాలసముద్రంలో అప్‌డేట్ చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సోమవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ విఎం థామస్‌తో కలిసి మంత్రి సత్యకుమార్‌యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 15వ ఆర్థిక సంఘం నిధులతో 3,500 విలేజ్ లెవల్ హెల్త్ క్లినిక్‌లు పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పనులు నాణ్యతతో చేపట్టి పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం 1,095 కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేయడానికి అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ పనులకు సంబంధించి త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి నిర్మాణ పనులను వేగవంతంగా చేపడతామన్నారు. అలాగే రాష్ట్రంలో సమాజ అభివృద్ధికి పూర్తి నిబద్ధతను చూపుతున్న హిందూస్థాన్ కోకా-కోలా బేవరేజెస్‌ను అభినందిస్తున్నానన్నారు. ఆరోగ్య సంరక్షణ సదుపాయాల లభ్యత, పారిశుధ్యం, నైపుణ్యాభివృద్ధి వంటి కీలకమైన రంగాలపై వారి దృష్టి నేరుగా స్వాలంబన ఆంధ్రప్రదేశ్ అనే మా ఉమ్మడి లక్ష్యానికి దోహదపడుతుందన్నారు. ఈ సంస్థ కార్యాక్రమాలైన గ్రామీణ ఆరోగ్యం, మహిళా సాధికారిత, పర్యావరణ అనుకూల వ్యర్థాల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా వున్నాయన్నారు. తమ ప్రజా ఆరోగ్య కేంద్రాలను ఆధునీకరించడం, స్వచ్ఛమైన మంచినీటి పొందడం, స్వయం సహాయక బృందాలకు చురుకుగా మద్దతు ఇవ్వడం ద్వారా హెచ్‌సిసిబి ప్రజల శ్రేయస్సును మెరుగుపరుస్తోందన్నారు. తన నియోజకవర్గం ధర్మవరంలో వీరి సహకారంతో సుమారు 20 పాఠశాలల్లో ఆర్‌ఓ ప్లాంట్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుమారు 100 మందులు అందుబాటులో వుంటాయని, త్వరలో కత్తిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించడం జరుగుతుందన్నారు.



పాలసముద్రంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్.

# రిటైరైన డైరెక్టర్‌ను తిరిగి నియమించడం రాజ్యాంగ విరుద్ధం

## యానిమల్ హస్బండరీ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డా సిహెచ్‌ఎస్ కృష్ణారావు

**విజయవాడ, ఆగస్టు 4, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ పశు సంవర్ధక శాఖలో డైరెక్టర్‌గా పనిచేసి రిటైరైన టి దామోదర నాయుడును తిరిగి అదే పదవి బాధ్యతలు అప్పగించడం రాజ్యాంగ విరుద్ధమని ఏపి యానిమల్ హస్బండరీ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డా సిహెచ్‌ఎస్ కృష్ణారావు అన్నారు. సోమవారం విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ డైరెక్టర్ పదవికి అర్హులు పశుసంవర్ధక శాఖలో అధికారులున్నప్పటికి వారిని నియమించకుండా, ప్రభుత్వం 2025 జూలై 31న రిటైరైన దామోదర నాయుడును తిరిగి డైరెక్టర్‌గా కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించిందన్నారు. సీనియారిటి నియామకాలు, ప్రమోషన్ రూల్స్, స్పష్టమైన నియామక ప్రక్రియలను పాటించకుండా ప్రభుత్వం ఈ నియామకం చేయడాన్ని పశుసంవర్ధక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయ న్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, ఆర్టికల్ 16 ప్రకారం ఈ నియామకం రాజ్యాంగ ఉల్లంఘన అవుతుందన్నారు. ఫండమెంటల్ రూల 56(ఎ) ప్రకారం 62 సంవత్సరాలు సరిగా పనిచేయాల్సిన అవసరముందన్నారు.

# చైన్‌స్నాచింగ్ గ్యాంగ్ దొంగలు అరెస్టు

**తిరుమల,ఆగస్ట్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో పలుప్రాంతాల్లో కార్లలో ,మహిళల బ్యాగ్‌లను తస్కరించి విలువైన బంగారు చైన్‌లు చోరీచేసిన మహారాష్ట్రకు చెందిన ఆరుగురి నిందితులను తిరుమల 1టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. పట్టుబడిన వారినుండి 87గ్రాముల బంగారు చైన్లు, ఒక కట్టర్, మహారాష్ట్ర రిజిస్ట్రేషన్ వాహనం స్వాధీనం చేసుకున్నట్లు తిరుమల 1టౌన్ సిఐ విజచకుమార్ తెలిపారు. 2017,2024వ సంవత్సరంలో తిరుమల,మహారాష్ట్రల్లో నేరాలు చేశారు. తప్పించుకుతిరుగుతున్న వారిని తిరుమల 1టౌన్ పోలీసులు పట్టుకున్నారు. వీరంతా జల్సాలాకు అలవాటుపడి చెడువ్యసనాలతో సులభంగా డబ్బుసంపాదనకు దొంగతనం అలవాటుకు బానిసలయ్యారని తెలిపారు. గతనెలలో ఆలయం లోపల వెండివాకిలి వద్ద ఆరుగురు కలసి కృష్ణగిరికి చెందిన భక్తురాలు మెడలో బంగారుతాళిబోట్టుచైనును కట్‌చేసి దొంగతనం చేశారు. వీరిపై నిఘా ఉంచిన పోలీసులు ఎట్టకేలకు మహారాష్ట్ర నిందితులు అర్జున్‌లక్ష్మణ్‌మసాల్కర్, భగవాన్‌బావురావు గైక్వాడ్, గనేశ్‌సునీల్‌గైక్వాడ్, రవిజనార్ధన్ జాదవ్, ఆకాశ్‌బబన్‌గైక్వాడ్, వికాస్‌విజయ్ జాదవ్‌లను అరెస్టుచేశారు.

తదుపరి రిమాండ్‌కు తరలించారు. ఇదిలా ఉండగా తిరుమలలో డిటైప్‌క్వార్టర్స్ లో మహేంద్ర వ్యాపారి ఇంట్లో దొంగతనం జరిగింది. సిసికెమెరాల ఆధారంగా పోలీసులు విచారణచేపట్టారు.

# సీమకు దక్కిన రైల్వే ఎస్‌సి,ఎస్‌టి ఉద్యోగుల సంఘం కోశాధికారి పదవి

## - కొత్త పాలక మండలి ఎన్నిక



**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 4,ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ తెలంగాణ, కర్ణాటక,మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల పరిధిలోని దక్షిణ మధ్య రైల్వే ఎస్‌సి,ఎస్‌టి ఉద్యోగుల సంఘం జోనల్ కోశాధికారి పదవి ఈదఫా జరిగిన సార్వత్రిక ఎన్నికలలో రాయలసీమ రైల్వే డివిజన్ అయిన గుంతకల్లు డివిజన్‌కు దక్కింది. రానున్న మూడేళ్ల కాలవ్యవధికిగాను జూలై 30న సికింద్రాబాద్‌లోని రైల్వే ఎస్‌సి,ఎస్‌టి ఉద్యోగుల సంఘం జోనల్ కార్యాలయంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కొత్త జోనల్ కమిటీని సభ్యులు ఎన్నుకున్నారు. ఈ మేరకు డిప్యూటీ సిపిఓ/లైజన్ అధికారి సోమవారం ఆదేశాలు జారీ చేశారు. జోనల్ అధ్యక్షుడుగా గుంటుపల్లి వర్క్‌షాప్‌లో సీనియర్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్న ఎ వినోద్ ఎన్నిక కాగా,జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నాందేడ్ సీనియర్ డిసిఎం కార్యాలయంలో సిటిఐగా పనిచేస్తున్న ధర్మానాయక్,జోనల్ కార్యదర్శిగా సికింద్రాబాద్‌లోని పిఎఫ్ఎ కార్యాలయంలో ఎఎఫ్ఎగా పనిచేస్తున్న జి దశరథక్రిష్ణ,జోనల్ అదనపు కార్యదర్శిగా లాలాగూడ వర్క్‌షాప్‌లో సీనియర్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న కెపి హరిప్రసాద్,జోనల్ కోశాధికారిగా గుంతకల్లు బిఆర్ఐ నార్త్ కార్యాలయంలో పనిచేస్తున్న యస్ సాయిబాబాలు ఎన్నికైనట్లు సంబంధిత కార్యాలయంలో పనిచేస్తున్న యస్ సాయిబాబాలు ఎన్నికైనట్లు సంబంధిత అధికారులు తమ ఆదేశాల్లో పేర్కొన్నారు.

# ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులు వచ్చే దెన్నడో?

## - కొత్తగా దరఖాస్తు చేసుకున్నా లైసెన్స్ మంజూరులో అంతులేని జాప్యం

**అనంతపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త బ్యూరో** ఎన్నో దశాబ్దాలుగా ప్రతి ఏటా కోట్లాది రూపాయల ఖర్చుతో సేవా, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రముఖ స్వచ్ఛంద సంస్థ రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్‌డిటి)భవితవ్యం ఆగస్టు 16వ తేదిలోగా తేలే అవకాశం కనిపిస్తోంది. ఆర్‌డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులను కేంద్ర ప్రభుత్వం ఇస్తుందా లేదా అన్నది ఆగస్టు 16వ తేదీలోగా తేల్చే అవకాశం ఉందని తెలియవచ్చింది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తరుపున టిడిపి ఎంపిలల బృందం ఎఫ్‌సిఆర్‌ఏ ఉన్నతాధికారులను కలిసి అనుమతులు ఇప్పించే విషయంలో స్పందించకపోతే అనంతపురం జిల్లాకు పెద్ద నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నందున మన ఎంపిలు అందరూ ఆగస్టు 15వ తేది వరకు ఢిల్లీలోనే ఉండే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే టిడిపి కూటమి ప్రభుత్వం తరుపున ఎంపి శ్రీకృష్ణదేవరాయలు నేతృత్వంలో ఎంపిలు ఎఫ్‌సిఆర్‌ఏ అధికారులను, కేంద్ర మంత్రులను కలిసి ఉన్నారు. సిఎం చంద్రబాబునాయుడు కూడా ఆర్డిటి విషయంలో స్పందించి కేంద్రానికి లేఖ కూడా రాశారు. వైసిపి తరుపున మాజీ ఎంపి తలారి రంగయ్య, కళ్యాణదుర్గం ప్రాంతంలో ఆర్డిటి కోసం పాదయాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో పాలువురు వైసిపి మాజీ ఎంపిలు, కార్యకర్తలు పాల్గొన్నారు. పలు ప్రజా సంఘాలతోపాటు, స్వచ్ఛంద సంస్థలు, అన్ని రాజకీయ పార్టీలు మద్దతుగా నిలిచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచుతూ వచ్చారు. ఈ నేపథ్యంలో అధికార తెలుగుదేశం పార్టీ ఎంపిలు, ఎమ్మెల్యేలు కూడా ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతుల విషయంలో సంపూర్ణమద్దతు ప్రకటించి, వారు కూడా గట్టి ప్రయత్నాలు చేస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కూడా గట్టిగా స్పందించి ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులు ఇప్పిస్తామని ఇందుకోసం కూటమిప్రభుత్వం గట్టిగా ప్రయత్నిస్తుందని బహిరంగంగా ప్రకటించారు. ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులు ఇప్పించే విషయంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఇతర ఎంపిలు, ఎమ్మెల్యేలను కలుపుకుని అవసరమైతే ఢిల్లీకి కూడా వెళ్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ప్రముఖ స్వచ్ఛంద సంస్థ ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులను పునరుద్దరించలేమని కొత్తగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# పిజి, వైద్యవిద్య ప్రవేశాల్లో ప్రభుత్వ వైద్యులకు రిజర్వేషన్

## ఆరోగ్యశాఖ ప్రతిపాదనను ఆమోదించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** 2025-26 విద్యా సంవత్సరానికి పోస్ట్ గ్రాడ్యుయేట్ (పి.జి) వైద్య విద్య కోర్సుల ప్రవేశాల్లో ప్రభుత్వ వైద్యుల రిజర్వేషన్ కోటాను రాష్ట్ర ప్రభుత్వం నిర్ధారించింది. ఈ విషయంలో వైద్యారోగ్య శాఖ ప్రతిపాదనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆమోదించారు. 2028-29 సంవత్సరంలో ప్రభుత్వాసుపత్రుల్లో క్లినికల్ మరియు నాన్ క్లినికల్ స్పెషలిస్టుల అవసరాలను మదింపు చేసి ప్రభుత్వం రిజర్వేషన్ కోటాపై నిర్ణయం తీసుకొంది. దీంతో పాటు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (పి హెచ్ సీ లు ) పనిచేసే వైద్యుల ఆకాంక్షలను కూడా పరిగణలోకి తీసుకుని రిజర్వేషన్ కోటా విషయంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వైద్యరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ తెలిపారు. 7 క్లినికల్ కోర్సుల్లో 15 రిజర్వేషన్

202526 సంవత్సరంలో జరిగే పి. జి. వైద్య విద్య కోర్సుల్లో జరిగే ప్రవేశాలల్లో 7 క్లినికల్ సబ్జెక్టుల్లో ప్రభుత్వ పిహెచ్ సీ వైద్యులకు 15 రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పిడియాట్రిక్స్, గైనకాలజీ, ఎనస్తీషియా, ఎమర్జెన్సీ మెడిసిన్ మరియు రైడియాలజీ కోర్సుల్లో ఈ మేరకు రిజర్వేషన్ కల్పించారు. మొత్తం 17 కోర్సుల్లో పి. జి ప్రవేశాలు జరుగుతాయి. ప్రవేశాలు జరిగే మొత్తం 9నాన్ క్లినికల్ కోర్సులో 30 రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విభాగాలు హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, బయో కెమిస్ట్రీ, ఏనాటమీ, ఫిజీయాలజీ, ఫొరెన్సిక్ మెడిసిన్, మైక్రోయ్బాలజీ, పాథాలజీ, సోషల్ ప్రివెంటివ్ మెడిసిన్.

1144 ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే 2288 వైద్యుల ఆశలు, ఆకాంక్షలను కూడా దృష్టిలో పెట్టుకుని రిజర్వేషన్ పై నిర్ణయం తీసుకున్నామని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. మంత్రిత్వ శాఖ కార్యదర్శి తో కూడిన ఆరుగురు ఉన్నతాధికారుల కమిటీ 2028 29 సంవత్సరంలో స్పెషలిస్ట్ ల అవసరం పై మదింపు చేసి వివిధ విభాగాల్లో అవసరాలను గుర్తిస్తూ నివేదిక ఇచ్చిందని మంత్రి వివరించారు. ఉన్నత విద్య పొందాలనే ప్రభుత్వ వైద్యుల ఆశలు, ఆకాంక్షలను కూడా పరిగణలోకి తీసుకుని అవసరాల కంటే ఎక్కువగా ప్రభుత్వ వైద్యులకు పి.జి కోర్సుల్లో రిజర్వేషన్లు కల్పించాలని ఆరోగ్యశాఖా మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రవేటు వైద్య కళాశాలల్లో కన్వీనర్ కోటా (ప్రభుత్వ కోటా ) కింద లభించే 50 పి.జి కోర్సుల్లో ప్రభుత్వం నిర్ణయించిన రిజర్వేషన్ కోటా మేరకు ప్రభుత్వ వైద్యులకు ప్రవేశాలు లభిస్తాయి.

# శృంగధార గిరిజన గ్రామంలో నాటు తుపాకీ కాల్పుల కలకలం

## భార్య, భర్తలకు తీవ్ర గాయాలు

**శంఖవరం ఆగస్టు 4 ప్రభాతవార్త** శంఖవరం మండలంలోని సబ్ ప్లాన్ ఏజన్సీలోని పెదమల్లాపురం పంచాయతీ పరిధిలో గల శృంగధార గిరిజన గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి సమయంలో నాటు తుపాకీ కాల్పులు కలకలం రేపాయి. సునిసిత గ్రామాల్లో తుపాకీ కాల్పులు జరగడంతో గ్రామమంతా నిశరాత్రి వేళ ఉలిక్కిపడింది. అర్ధరాత్రి వేళ కాల్పుల శబ్దంతో నిద్రలేచిన గ్రామస్తులు శబ్దం వినిపించిన ప్రాంతానికి చేరుకోగా అగంతకుడు కాల్చిన కాల్పులకు భార్య, భర్తలకు తీవ్ర గాయాలై రక్తస్రావంతో పడిపోయారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... శృంగధార గ్రామానికి చెందిన కాకూరి చంద్రయ్య (31), కాకూరి సూర్యవతి (28) భార్యభర్తలు కాగా, వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. సూర్యవతి తనకు పూర్వ పరిచయం ఉన్న రంప చోడవరం ఏరియాకు చెందిన మణికంఠ అనే వ్యక్తితో భర్తను, పిల్లలను వదిలేసి వెళ్ళిపోయింది.

# బిసిలపై చిత్తశుద్ధి ఉంటే ఢిల్లీలో దీక్ష చేయాలి

### ఉనికి కోసం ఎమ్మెల్సీ కవిత పాట్లు : ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవితకు బిసిలపై చిత్తశుద్ధి ఉంటే తన తండ్రి తో కలిసి ఢిల్లీ దీక్ష చేయాలని బీసీ రిజర్వేషన్ ల సాధన కోసం మేము ఢిల్లీ వెళ్తుంటే మీరు ఇక్కడ కుట్రలు చేస్తారా అంటూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నిలదీశారు. సిఎల్‌పిలో విలేఖరులతో మాట్లాడుతూ కుటుంబంలో కుట్రలను తట్టుకొని ఉనికిని చాటుకోవడానికి కవిత బిసిల ఉద్యమంతోపాట్లుపడుతోందని అపహాస్యం చేశారు. కల్వకుంట్ల కవితా నువ్వు అసలు ఎందుకు దీక్ష చేస్తున్నావ్? ఏ హోదాలో దీక్ష చేస్తున్నావ్? నీ దీక్ష డ్రామా వల్ల ఎవరికి లాభం ? హైదరాబాద్‌లో దీక్షచేస్తే ఏమీ వస్తుంది? ఢిల్లీలో దీక్ష చేయడానికి భయమా? అంటూ ఆయన నిలదీశారు. బిజెపికి లాభం చేయడానికి ఇందిరా పార్క్‌లో కవిత దీక్ష చేస్తున్నారని ఆరోపించారు. అమ్మానాన్నల ఆశీర్వాదం తీసుకొనే బదులు అత్తామామ ఆశీర్వాదం తీసుకొన్న కవితకు పార్టీ నుంచి అసలు మద్దతు లేదని ఆయన అన్నారు. 42 శాతం రిజర్వేషన్‌పై ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉందని, ఈ విషయం కవిత అందరికి చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బిసి రిజర్వేషన్ కోసం ఢిల్లీలో దీక్ష చేయడానికి భయపడుతోందని ఇందిరాపార్కు దీక్ష డ్రామాలతో లాభం లేదని ఆయన అన్నారు.

# మొదటిరోజు కామన్ పిజి ఎంట్రన్స్ పరీక్షలకు 84 శాతం హాజరు

### మూడు సెషన్‌లలో నిర్వహణ

### 11 వరకు కొనసాగనున్న పరీక్షలు

**హైదరాబాద్, ఆగస్టు 4,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లోని పిజి కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే తెలంగాణ కామన్ పిజి ఎంట్రన్స్ టెస్ట్ (టిజిసిపిజిఈటి)-2025 పరీక్షలు సోమవారం నుంచి ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మూడు సెషన్‌లలో పరీక్షలు కొనసాగాయి. ఉదయం సెషన్ పరీక్షలకి సంబంధించిన పాస్‌వర్డ్‌ను ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి, ఓయూ విసి ప్రొఫెసర్ ఎం కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్ రెడ్డి, కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్(సిపిజిఈటి)-2025 కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి ఉస్మానియా యూనివర్సిటీలో ఆవిష్కరించారు. ఈ నెల 11 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. సోమ వారం 7 సబ్జెక్టులకి సంబంధించిన పరీక్షలు జరిగాయి. పరీక్షలకి 7643 మంది దరఖాస్తు చేసుకోగా .. వారిలో 6491 మంది హాజరయ్యారు. పరీక్షలకి దరఖాస్తు చేసుకున్న వారిలో 84.93 శాతం మంది అభ్యర్థులు పరీక్షలకి హాజరయ్యారని కన్వీనర్ పాండురంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని సబ్జెక్టులకి కలిపి దరఖాస్తు గడువు ముగిసేనాటికి సుమారు 58 వేల దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు తెలిపారు. మొత్తం 44 సబ్జెక్టులకి సంబంధించి పరీక్షలను నిర్వహించనున్నారు. పిజి కోర్సులైన ఎంఏ, ఎంఎస్సీ, ఎంకామ్, ఎంఇడి, ఎంపిఈడి వంటి పోస్ట్ గ్రాడ్యుయేట్ (పిజి) ప్రోగ్రామ్‌లతోపాటు ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి సిపిజిఈటీ పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్రంలోని ఉస్మా నియా విశ్వవిద్యాలయం, కాకతీయ విశ్వవిద్యాలయం, శాతవాహన విశ్వవిద్యాలయం, తెలంగాణ విశ్వవిద్యాలయం, మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం, పాలమూరు విశ్వవిద్యాలయం, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం, జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్ (జెఎన్‌టియుహెచ్)లో ప్రవేశాల కోసం సిపిజెట్‌ను నిర్వహించనున్నారు.

# పెద్దపల్లి, మంచిర్యాల కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లాల్లో నేడు, రేపు బిజెపి రాష్ట్ర చీఫ్ రాంచందర్‌రావు పర్యటన

### పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఆగస్టు 5, 6 తేదీల్లో పెద్దపల్లి, మంచిర్యాల్ కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో పర్యటిస్తారని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి తెలిపారు. ఆగస్టు 5వ తేదీ మంగళవారం ఉదయం సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లాలో పర్యటన ప్రారంభించనున్నారు. ఉదయం 10.30 గంటలకు పెద్దపల్లి జిల్లా కార్యకర్తల సమావేశంలో పెద్దపల్లిలో కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ సమావేశంలో న్యాయవాదులు డాక్టర్లు వివిధ రంగాల్లో సేవలందిస్తున్న మేధావులు తదితరులు పాల్గొంటారు. అనంతరం లక్షెట్టిపేటలో జరిగే రైతు సమావేశంలో మాట్లాడుతారు. బుధవారం ఉదయం 11 గంటలకు కార్యకర్తల సమావేశంలో పాల్గొని ప్రసంగిస్తారు. స్థానికంగా ఉన్న ప్రముఖులు వివిధ రంగాల్లోని మేధావులు డాక్టర్లు లాయర్లు పాల్గొంటారు మధ్యాహ్నం 2.30 గంటలకు రామగుండంలో జరిగే స్వాగత కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 3 గంటలకు వివిధ రంగాల్లోని ప్రముఖులు మేధావులు పాల్గొనే సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తారు.

# సంక్షోభంలోకి గ్రామాల్లో పరిపాలన

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సర్పంచ్‌ల పదవీకాలం 2024 ఫిబ్రవరిలో, జెడ్‌పిటిసి, ఎంపిటిసిల పదవీకాలం 2024 జూన్‌లో, మున్సిపాలిటీల పదవీకాలం 2024 సెప్టెంబర్‌లో ముగిసినప్పటికీ, ప్రభుత్వం ఇప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేదని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు.

ఈ ఎన్నికల జాప్యం వల్ల గ్రామాలలో పరిపాలన పూర్తిగా సంక్షోభంలోకి వెళ్లిపోయిందన్నారు. యేడాదిన్నర కాలంగా ఎన్నికలు నిర్వహించని కారణంగా కేంద్ర ఆర్థిక సంఘం నుంచి వస్తున్న రూ.2,300 కోట్లు నిధులు తెలంగాణకు ఆగిపోయాయని అన్నారు.

ఏ గ్రామానికి వెళ్లినా పారిశుద్ధ్య కార్మికులు జీతాలు లేక ఇబ్బందులు పడుతున్న దురవస్థలు కనిపిస్తున్నాయి. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన వైఫల్యానికి నిదర్శనం. ఎన్నికల హామీలతో గాలిమాటలు మాట్లాడి గద్దెనెక్కిన సిఎం రేవంత్‌రెడ్డి, వాటి అమలులో పూర్తిగా విఫలమయ్యారు. ప్రజలకు ముఖం చూపించలేని స్థితికి చేరడంతో.. మళ్లీమళ్లీ ఢిల్లీ టూర్లను మొదలుపెట్టారని అన్నారు. రాష్ట్రంలో అసమర్థ కాంగ్రెస్ పాలనలో యూరియా బ్లాక్ మార్కెట్ బారిన పడి రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.

# టీనేజ్‌లో అదృశ్యమై 23 యేళ్ల తర్వాత ఇంటికి

### అప్పటికే మృతి చెందిన తల్లి, సోదరుడు

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** చిన్న వయస్సు నుంచి మానసికస్థితి సమస్య ఉన్న వ్యక్తి టీనేజ్‌లో 17 యేళ్ల వయస్సులో ఇంటి నుంచి పారిపోయిన 23ఏళ్ల తర్వాత చెంతకు చేరాడు. 23 ఏళ్లుగా కుటుంభానికి దూరమై తిరిగి రావడంతో వారింట్లో ఆనందం వెల్లివెరిసింది. అయితే ఏళ్ల క్రితమే తల్లి,తమ్ముడు మృతిచెందడంతో లోటు వేదనకు గురిచేసింది. అతనే మల్లయ్య (40) నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం, చించొలి (బి) గ్రామంలో జన్మించాడు. తల్లిదండ్రులు లింగన్న, మల్లవ్వ దంపతుల కుమారుడు. వ్యవసాయం సాగు చేస్తూ జీవనం సాగిస్తున్న వారికి ఉపాధి నిమిత్తం సౌదీ వెళ్లారు. ఈ క్రమంలో మల్లయ్య 17 ఏళ్ల వయస్సులో మానకస్థితి సమస్య కారణంగా ఎవరికి చెప్పకుండా 2002 ఇంటి నుంచి పారిపోయాడు. 8వ తరగతి వరకు చదువుకున్నాడు. అప్పటి నుంచి నాలుగైదు ఏళ్లుగా తిరగని ఊరంటూ లేదు. వెతికిన చోటంటూ లేదు. దీంతో ఆశలను వదిలేసుకున్నారు. అయితే 2021లో శ్రద్ధ రిహాబిలిటేషన్ ఫౌండేషన్‌కు కేరళలలో కనిపించడంతో అనామకుడిగానే ఆశ్రయం కల్పించారు. మానకస్థితిపై ముంబాయ్‌లో ఆ సంస్థ నాలుగైదు ఏళ్ల చికిత్స అందించింది. కొంత మెరుగుపడడంతో ఊరు, చిరునామా, తల్లిదండ్రుల పేర్లు చెప్పడంతో వాటి ఆధారంగా మల్లయ్యను తన సొంతూరుకు తీసుకవచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు. దీంతో వారింట్లో కుటుంబసభ్యుల ఆనందాలకు అవధులు లేకుండా పోయాయి.

# రైతాంగ సాధికారతతోనే జాతీయ సమైక్యత పటిష్టం

### గీతం జాతీయ చర్చాగోష్ఠి ప్రారంభోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**పటాన్‌చెరు, ఆగస్టు 4, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రజలు, భారత రైతాంగ సాధికారతతోనే జాతీయ సమైక్యత బలోపేతం అవుతుందని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్‌లోని రాజకీయ శాస్త్ర (పొలిటికల్ సైన్స్) విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండురోజుల సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్, రైతులు చంపారన్ నుంచి చిత్రకూట్ వరకు జాతీయ చర్చాగోష్ఠిని సోమవారం ఆయన జ్యోతి ప్రజ్వలనలతో లాంఛనంగా ప్రారంభించారు. భారతీయ సామాజికశాస్త్ర పరిశోధనా మండలి (ఐసీఎస్ఎస్ఆర్) సహకారంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ.. స్వాతంత్రం తరువాత 562 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయడంలో సర్దార్ పటేల్ అద్భుతమైన పాత్రను వివరించారు. రైతు ఉద్యమాలకు పటేల్ చేసిన సేవలు అంతగా వెలుగులోకి రాలేదన్నారు. చారిత్రాత్మక బార్డోలి సత్యాగ్రహం (1928)లో పటేల్ నాయకత్వాన్ని, రైతులు, భూమిలేని కార్మికుల సాధికారత కోసం సర్దార్ పటేల్ చేసిన కృషిని గవర్నర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు.

గ్రామీణ భారతదేశం జాతికి ఆత్మగా మిగిలిపోతుందని చెప్పారు. అంతకు ముందు ఆయన మహాత్మాగాంధీకి విగ్రహానికి నివాళులు అర్పించి, ఆ తరువాత పోలీసుల నుంచి గౌరవవందనం (గార్డ్ ఆఫ్ హానర్) స్వీకరించారు. స్టాట్యూ ఆఫ్ యూనిటీ విశిష్టతను గౌరవ అతిథి, గుజరాత్ ప్రభుత్వ ఇండెక్స్ సి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఐఎఎస్ అధికారి డాక్టర్ సంజయ్‌జోషి వివరించారు. ఐక్యతా స్ఫూర్తిని పొందడం కోసం గుజరాత్‌లో నెలకొల్పిన సర్దార్ పటేల్ స్మారక నివాళిని సందర్శించమని విద్యార్థులను జోషి ప్రోత్సహించారు. సామాజిక సమరస్థ మంచ్ జాతీయ కన్వీనర్ కె.శ్యామ్‌ప్రసాద్ పటేల్ నాయకత్వం గురించి ప్రముఖంగా ప్రస్తావించడంతో పాటు, ఆయనపై రాజ్‌మోహన్‌గాంధీ రచించిన పుస్తక ప్రతులను వేదికపైనున్న ప్రముఖులకు బహూకరించారు.

గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు స్వాగతోపన్యాసంలో అతిథులను సభకు పరిచయం చేయడంతో పాటు గీతం పురోగతిని సోదాహరణంగా వివరించారు. అనేక మంది ప్రముఖ పండితులు, ఆలోచనాపరులు ఈ రెండు రోజుల జాతీయ చర్చాగోష్ఠిలో పాల్గొంటున్నారు. వీరిలో గుజరాత్‌లోని సర్దార్ పటేల్ విశ్వవిద్యా లయం చరిత్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వసంత్‌కుమార్ ఆర్.పటేల్, తెలంగాణ లోని ములుగులోని సమ్మక్క సారక్క గిరిజన కేంద్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.ఎల్.శ్రీనివాస్; ఆంధ్రప్రదేశ్ కేంద్ర విశ్వవిద్యాలయం ఇంచార్జ్ రిజిస్ట్రార్ అండ్ డీన్ ప్రొఫెసర్ షీలారెడ్డి, హైదరాబాద్ విశ్వవిద్యాలయం సోషియాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ జి.నాగరాజు, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వంశీ కృష్ణారెడ్డి, ఐసీఎస్ఎస్ఆర్ దక్షిణ ప్రాంత డైరెక్టర్ ప్రొఫెసర్ సుధాకర్‌రెడ్డి, యూజీసీ మాజీ సభ్యుడు ప్రొఫెసర్ జి.గోపాల్‌రెడ్డి తదితరు పాలున్నారు.

# సంక్షేమం, అభివృద్ధితో ఆకర్షితులవుతున్న నాయకగణం

### పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్, డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క



సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, ఆగస్టు 4,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం అభివృద్ధితో వివిధ కాంగ్రెసేతర రాజకీయ పార్టీలు సంస్థాగతంగా బలహీన పడుతుండటంతో ఆయాపార్టీల నాయకగణం కాంగ్రెస్‌వైపు ఆకర్షితులై వస్తున్నారని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం గాంధీ భవన్‌లో గాంధీభవన్‌లో మధిర మాజీ ఎమ్మెల్యే బిఆర్.ఎస్ నాయకులు కొండబాల కోటేశ్వరరావు టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్, డిప్యూ టీ సిఎం భట్టి విక్రమార్క, ఆధ్వర్యంలో గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సొంత గూటికి చేరిన కొండబాల కోటేశ్వర్ రావు కి మన స్ఫూర్తిగా అభినందనలు చెబుతున్నాని మహేష్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. ఏఐసిసి విధివిధానాలు నచ్చి, సిఎం రేవంత్ రెడ్డి పాలన, డిప్యూటీ సిఎంతో తీసుకున్న నిర్ణయాల పట్ల ఆకర్షితులై కొండబాల కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి రావడంతో ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలం పుంజుకుంటుందని మహేష్ అన్నారు. ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క మాట్లాడుతూ సర్పంచ్ స్థాయి నుంచి, ఎమ్మెల్యే గా పనిచేసిన కొండబాలకు క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలు తెలిసిన నేత అని అన్నారు. స్థానిక సంస్థలు, చట్ట సభలపై అవగాహన ఉన్న వ్యక్తి కొండబాల అని అభివర్ణించారు.

ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను విస్తృ తంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని భట్టి ఉద్బోధించారు.

సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మె ల్యే కొండబాల కోటేశ్వర్ రావు కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాఅని డిప్యూటీ సిఎం ప్రకటించారు.

బిఆర్ఎస్ ముఖ్య నేత మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావుతో పాటు మాజీ సర్పంచ్లు, ఎంపిటీసీలు దాదాపు 250 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి టీపిసిసి చీఫ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు

# మధ్యాహ్నభోజనం వంట కార్మికుల వేతనాలను పెంచండి

### పిఎం పోషణ్ అభియాన్ మార్గదర్శకాలను అమలు చేయండి

### సిఎం రేవంత్‌రెడ్డికి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న మధ్యాహ్న భోజనం వంట కార్మికుల వేతనాల పెంపు అంశాన్ని పరిశీలించాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఈ మేరకు సోమవారం సిఎంకు లేఖ రాశారు. దీంతోపాటు ప్రధానమంత్రి పోషణ్ అభియాన్ పథకం మార్గదర్శ కాలను అమలు చేయాలని అందులో పేర్కొన్నారు. కొద్దిరోజుల క్రితం తెలం గాణలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన వంట కార్మిక సంఘం నాయకులు న్యూఢిల్లీలో ధర్మేంద్ర ప్రధాన్‌తోపాటు కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ లను కలిసి మధ్యాహ్న భోజనం వంట కార్మికుల గౌరవ వేతనాన్ని పెంచాలని కోరుతూ వినతిపత్రం అందించారు.

ఈ సందర్భంగా పెండింగ్ నిధుల అంశాన్ని సంఘం నాయకులు ప్రస్తావించగా ధర్మాన్ ప్రధాన్ బదులిస్తూ నిధులన్నీ క్లియర్ చేశామని, కేంద్రం వద్ద పెండింగ్ లేదని తేల్చి చెప్పారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి పెండింగ్ బిల్లులు మంజూరయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

దీంతోపాటు మధ్యాహ్న భోజన కార్మికుల గౌరవ వేతనం రూ.17 వేలకు పెంచాలని, కార్మిక చట్టం కింద సామాజిక భద్రత, ఈఎస్ఐ, పిఎఫ్ వసతులు కల్పించాలని కోరగా ఈ అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. అందులో భాగంగానే మధ్యాహ్న భోజన వంట కార్మికుల వేతనాలను పెంచాలని కోరుతూ సోమవారం ముఖ్యమంత్రికి లేఖ రాయడం గమనార్హం.

# ఆగస్టులోనే మద్యం టెండర్లకు ప్రణాళికలు సిద్ధం

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాల టెండర్లకు సంబంధించి రాజకీయవరాలలో చర్చ మొదలయ్యింది. 2025 27 సంవత్సరంలో ఏర్పాటు చేసే మద్యం దుకాణాలకు పసుత ఆగసులోనే టెం డరు నిర్వహించేందుకు ప్రభుత్వ చర్యలు చేపటబోతున్నటు తెలుసున్నది. మూడు నెలల ముందుగానే దరఖాసు ప్రక్రియ నిర్వహిసున్నారన్న సమాచారంతో మద్యం దుకాణాల నిర్వహకులు అలెర్ట్ అయ్యారు. నాడు 2023లో నవంబర్ 30 వరకు గడువున్నా ఆగస్ 4వ తేదీన ప్రక్రియ ప్రారంభించి, ఆగసు 18వ తేదీ వరకు ధరఖాసుల స్వీకరణ ప్రక్రియ నిర్వహించారు. 2,620మద్యం దుకాణాలకు ఆగస్టు 21వ తేదీన లాటరీ ప్రక్రియ నిర్వహించారు. మద్యం దుకాణాలకు ముందస్తు టెండరు నిర్వహిస్తున్నారన్న సమాచారం బయటకు రావడంతో, కాంగ్రెస్ విమర్శలను ఎదుర్కొనేందుకు అప్రమత మయ్యింది. 2023-25లో మ్వదం టెండరను నాటి ప్రభుత్వం 4 నెలల ముందే ఎందుకు నిర్వహించిందని అధికార పార్టీ నేతలు గత పాలకులను ప్రశ్నిస్తున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల తరుణంలో హడావుడిగా టెండరు ప్రక్రియ ప్రారంభించి, లాటరీ ప్రక్రియ నిర్వహించింది మీరు కాదా అని నిలదీసున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మద్యం దుకాణాల ఎంపిక ప్రక్రియ పారదర్శంగా నిర్వహిస్తుందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు.మద్యం టెండర్ల పై మాట్లాడే హక్కు గత పాలకులు కోల్పోయారని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. రాష్ట్రంలో కొత్తగా 12 మున్సిపాలిటీలు, 3 కార్పొరేషన్లు ఏర్పాటు చేయడంతో పట్టణ ప్రాంతాల సంఖ్య పెరిగింది. భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, మహబూబ్ నగర్ మున్సిపాలిటీలను కార్పొరేషన్లు గా మారుస్తూ ప్రభుత్వం ఫిబ్రవరిలో గెజిట్ విడుదల చేసింది. స్టేషన్‌ఘన్‌పూర్, కేసముద్రం, ఎదులాపురం, అశ్వారావుపేట, చేవెళ్ల, మొయి నాబాద్, గడ్డిపోతారం, గుమ్మడిదల, ఇస్నాపూర్, దేవరకద్ర, మద్దూరు, పరకాల, మున్సిపాల్టీలు ఆవిర్భవించాయి. రూరల్ ఏరియా ప్రాంతాలను మున్సిపాల్టీలుగా గుర్తించడంతో ఈ ప్రాంతాలలో గతంలో కంటే మద్యం దుకాణాలు పెరిగే అవకాశం ఉంది.2023-25లో 2620 మద్యం దుకాణాలకు ఒక లక్షా 32 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. ఎక్సైజ్‌శాఖ రుసుముతో కలిపి రూ.2460 కోట్లు ఆదాయం సమకూరింది.2019లో దరఖాస్తుల ద్వారా రూ.975 ఆదాయం రాగా, 2021లో 67వేల 849 దరఖాస్తులు రావడంతో రూ.1357 కోట్ల ఆదాయం సమకూరింది. 2023-25 మధ్య కాలంలో జిల్లాల వారీగా మద్యం షాపులు మొత్తం 2620 ఉన్నాయి. ఆదిలాబాద్‌లో 40,ఆసిఫాబాద్ 32,మంచిర్యాల, 73,నిర్మల్47,హైదరాబాద్ 80,సికింద్రాబాద్ 99, జగిత్యాల 71, కీరంనగర్ 94,పెద్దపల్లి 77, సిరిసిల్ల 48, ఖమ్మం 122,కొత్తగూడెం 88, గద్వాల్ 36, మహాబూబ్‌నగర్ 90, నాగర్ కర్నూల్, 67, వనపర్తి 37, మెదక్, 49, సంగారెడ్డి 101,సిద్దిపేట 93,నల్గొండ 155, సూర్యాపేట, 99,భువనగిరి, 82,కామారెడ్డి, 49,నిజామాబాద్102,మల్కాజిగిరి 88,మేడ్చెల్ 114, సరూర్‌నగర్ 134,శంషాబాద్ 100, వికారాబాద్ 59, జనగాం, 47, భూపాలపల్లి 60, మహాబూబాద్ 59, వరంగల్ రూరల్ 63 మద్యం దుకాణాలు ఉన్నట్లు వారు తెలిపారు.

# బిఆర్ఎస్ ధర్నాతో గాంధీ విగ్రహం అపవిత్రం

### దేవరకద్ర, చొప్పదండి ఎమ్మెల్యేలు మధుసూదన్‌రెడ్డి, మేడిపల్లి సత్యం

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ఎమ్మెల్మే వల్ల అసెంబ్లీలోని గాంధీ విగ్రహం అపవిత్రమైందని గతంలో పార్టీ ఫిరాయించి నతలసాని శ్రీనివాస్, సుధీర్‌రెడ్డి వంటి ధర్నాలో పాల్గొనడం దురదృష్టకరమని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం విమర్శించారు. సోమవారం సిఎల్‌పిలో మీడియాతో ఇరువురు ఎమ్మెల్యలు మాట్లాడుతూ 2014 నుంచి 2023 వరకు కాంగ్రెస్ పార్టీ అనర్హతపైన అనేక సార్లు స్పీకర్ ను ఆశ్రయించినా పట్టించుకోలేదని పదేళ్ళపాటు రాజ్యాంగాన్ని అపహాస్యం చేసి ఇప్పుడు ధర్నాలు చేస్తారా అని నిలదీశారు. పార్టీ విలీనాలపేరుతో ప్రజాస్వామ్యంను ఖూనీచేసిన మీరు ఏ మొహం పెట్టుకుని ఇంకా మీరు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. సుప్రీంకోర్టు లో ఎదురుదెబ్బ తగలడంతో ఇప్పుడు అసెంబ్లీ దగ్గర డ్రామాలు చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు.సుప్రీం కోర్టు స్పీకర్ కు మూడు నెలల గడువు ఇచ్చిందని గుర్తుచేశారు. గడువులోపు స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నామని అన్నారు.తొందర పడాల్సిన అవసరం స్పీకర్‌కు లేదని తెలిపారు. కల్వకుంట్ల రాజ్యాంగాన్ని అమలుచేసిన వారి సలహాలు, సూచనలు తమకు అవసరం లేదని తెలిపారు. సమయం వచ్చినప్పుడు స్పీకర్ నిర్ణయం తీసుకుంటారు, మేం పార్టీ మారినవారి అనర్హతకు కట్టుబడి ఉంటామని ఆయన వివరించారు.

# చెరువులో పడి ఇద్దరు అన్నదమ్ముల మృతి

### ఆఖరి మజిలీలోనూ విడిపోని రక్తసంబంధం

**చింతకాని, ఆగస్టు 4, ప్రభాతవార్త:** ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు చెరువులోపడి మృతి చెందిన ఘటన ఖమ్మం జిల్లాలోని చింతకాని మండల పరిధిలో నాగులవంచలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలం నాగులవాంచ గ్రామానికి చెందిన కంభం నాగేశ్వరరావు (62) కంభం సత్యం (58) ఇద్దరు అన్నదమ్ములు నాగులవంచ శివారులో ఉన్న రెడ్డి చెరువును చేపలు పెంచుకునేందుకు వేలం పాటలో ఆ చెరువును దక్కించుకున్నారు. అప్పటి నుంచి చేపల పెంపకం చేపట్టి ప్రతిరోజు చెరువు కాపలాకి వెళ్లేవారు. ప్రతిరోజు లాగే ఆదివారం ఉదయాన్నే చేపల సైజు చూద్దామని వెళ్లారని వెళ్లిన వారు సాయంత్రం వరకు తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు చెరువు వద్దకు వెళ్లి చూడగా చెరువు కట్టపై వారి అన్నదమ్ముల యొక్క ద్విచక్ర వాహనం దుస్తులు చెప్పులు కనిపించాయని వారు తెలిపారు. అన్నదమ్ములు ఇద్దరు చెరువులోకి దిగారు అనుకొని ఎటు చూసినా కనిపించకపోవడంతో ఏమైనా ప్రమాదం జరిగిందేమోనని ఆందోళన చెంది పోలీసులకు సమాచారం ఇచ్చామన్నారు. దీంతో చింతకాని ఎస్సై షేక్ నాగుల మీరా ఆధ్వర్యంలో రాత్రి నుండి ఉదయం వరకు ఎస్డీఆర్ఎఫ్ బృందాలను రంగంలో దింపి గాలింపు చర్యలు చేపట్టారు. సోమవారం ఉదయం 5 గంటల సమయంలో మృతదేహాలు లభ్యమైనట్లు ఎస్సై షేక్ నాగుల మీరా తెలిపారు. మృతదేహాలను బయటకు తీసి కేసు నమోదు చేసి మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు... ఇదిలా ఉండగా ఇదే నాగులవంచ గ్రామంలో ఆదివారం మధ్యాహ్నకాల సమయంలో గేద చెరువులోకి దిగి ఒడ్డుకు రాకపోవడంతో దానిని తోలుకొద్దామని ఇదే గ్రామానికి చెందిన తోటకూరి జగన్ అనే యువకుడు చెరువులో దిగిన క్రమంలో లోపల కుపం లోకి వెళ్ళడం తో మృతి చెందారు ఒకేరోజు నాగులవంచ గ్రామంలోని అదే చెరువులో పడి ముగ్గురు చనిపోవడంతో నాగులవంచ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి



బిసి భవన్‌లో చలోఢిల్లీ వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎంపి ఆర్.కృష్ణయ్య, చిత్రంలో గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్ తదితరులు

# పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టాలి

### 18, 19న చలో ఢిల్లీ: ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలని, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని కేంద్ర బడ్జెటులో బిసిల అభివృద్ధికి 2 లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18,19వ తేదీలలో చలోఢిల్లీ కార్యక్రమం చేపడుతున్నామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా తెలంగాణ బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్ అధ్యక్షతన ఢిల్లీలో జరిగే ఈ సదస్సులో తెలంగాణ, ఎపి, కర్ణాటక, ఒడిశా రాష్ట్రాల నుండి పెద్దఎత్తున పాల్గొంటారని తెలిపారు. 'పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టారని గత 30 ఏళ్లుగా ఢిల్లీ పార్లమెంటు వద్ద 102 సార్లు ధర్నాలు నిర్వహించాం. 66 సార్లు ప్రధాన మంత్రులను కలిసి చర్చలు జరిపాం. వందలాది పార్లమెంటు సభ్యులను, ప్రతిపక్ష పార్టీలను కలిసి విజ్ఞప్తి చేశాం. కేంద్ర ప్రభుత్వానికి 18 డిమాండ్లు సమర్పించగా అందులో జాతీయ బిసి కమిషన్‌కు రాజ్యాంగబద్ధమైన హోదా, కేంద్ర ఓబిసి రిజర్వేషన్లను గ్రూపులుగా వర్గీకరించడానికి అంగీకరించారు. జీవోలు జారీ చేశారు. ఇంకా అంగీకరించిన నాలుగు డిమాండ్లలో రెండు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, కేంద్ర బడ్జెటు బీసీ విద్యార్థులకు స్కాలర్ షిప్ పూర్తి ఫీజురియంబర్స్ మెంట్ డిమాండ్లు పరిష్కారం కాలేదన్నారు'. బీసీ బిల్లుకు మద్దతు ఇవ్వాలని అన్ని రాజకీయ పార్టీలను కోరారు. జాతీయస్థాయి తెలుగు రాష్ట్రాలలో ఉన్న మాదిరిగా పూర్తి ఫీజుల రీయింబర్స్‌మెంట్, ప్రతి విద్యార్థికి 20వేల స్కాలర్ షిప్ పథకం పెట్టాలని డిమాండ్ చేశారు. అలాగే నాణ్యమైన విద్య కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ రెసిడెన్షియల్ పాఠశాల స్కీం, హాస్టళ్ళు మంజూరు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం 76 సంవత్సరాలుగా బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించకుండా అన్యాయం చేస్తున్నాయి. కార్యక్రమంలో నీల వెంకటేష్ గుజ్జు కృష్ణ జిల్లపల్లి అంజి, వేముల రామకృష్ణ, అనంతయ్య, నందా గోపాల్, రాజేందర్, శివకుమార్ యాదవ్, శివ ముది రాజ్, సాయియాదవ్, నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతర ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వొద్దు

### ఏజెన్సీ ప్రాంతాల్లో ఉపాధ్యాయ ప్రమోషన్లు ఆపాలి

### ప్రభుత్వానికి టిజి టిటిఎఫ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన ఉపాధ్యాయులను కాదని.. వేరే వర్గాల వారికి పదోన్నతులు ఇవ్వరాదని తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్(టిజి టిటిఎఫ్) డిమాండ్ చేసింది. ఈ మేరకు పాఠశాల విద్య శాఖ అదనపు డైరక్టర్ లింగయ్యకి సోమవారం వినతి పత్రం ఇచ్చినట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజి టిటిఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం బిచ్చ, రాష్ట్ర గౌరవ సలహాదారులు బి శంకర్, సోషల్ మీడియా కన్వీనర్ వీరు నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జి బన్సీలాల్, బి బిచ్చ పాల్గొన్నారు.

ఏజెన్సీ ప్రాంతంలో వెంటనే పదోన్నతులు ఆపాలని లక్ష్మణ్ నాయక్ డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారత రాజ్యాంగం 5, 6వ షెడ్యూల్, 10వ భాగం, ఆర్టికల్ 244(1), పెసా యాక్ట్, 1/70 యాక్ట్‌కిలోబడి షెడ్యూల్ ఏరియాలో ఉద్యోగాలు, రాజకీయ పదవులు, భూమి మీద హక్కు, టెండర్లు, చైర్మన్ పదవులన్నీ స్థానిక గిరిజనులకే దక్కుతాయని తెలిపారు.

ఆర్టికల్ 14, 15, 16, ఇంద్రసాహాని కేసుతో ఏజెన్సీ ప్రాంత చట్టాలకు ఎటువంటి సంబంధం లేదన్నారు. కానీ సుప్రీమ్ కోర్టు ఏజెన్సీ చట్టాలను పరిగణనలో తీసుకోకుండా, జిఓ 3 విషయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును కూడా పరిగణనలో తీసుకోకుండా, ఆర్టికల్ 14, 15, 16, ఇంద్రసాహాని కేసును పరిగణనలోకి తీసుకొని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏజెన్సీ చట్టాలకు అనుగుణంగా ఇచ్చిన జిఓ జిఓ3కి వ్యతిరేకంగా తీర్పు వచ్చిందని గుర్తు చేశారు. సుప్రీంకోర్టు తీర్పుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి సపోర్టింగ్ ఆర్డర్ ఇవ్వలేదని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునః సమీక్షి ంచే పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు.

70 శాతం నుంచి 80 శాతం గిరిజన జనాభా ఉన్న ఏజెన్సీ జిల్లాలలో గిరిజనుల ఏజెన్సీ హక్కులను కాదని పదోన్నతులు ఎలా నిర్వహిస్తారని లక్ష్మణ్ నాయక్ ప్రశ్నించారు. పదోన్న తులు ఆపని పక్షంలో జిల్లా స్థాయిలో పదోన్నతులు జరగనివ్వమని హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ పదోన్నతుల విషయంలో అడక్వసీ అనేది ప్రస్తుతం ఉన్న ఖాళీల సంఖ్యను బట్టి ఎవరి వాటా వారికి ఇవ్వగలరని తెలిపారు.

జనరల్ రోస్టర్ కట్ ఆఫ్ తేదీ లోపల పదోన్నతులు పొందిన ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులను జనరల్ కేటగిరీ అభ్యర్థులుగా పరిగణించాలన్నారు. డైరెక్ట్ రిక్రూట్మెంట్‌లో ఉన్న ఖాళీలలో అడక్వసీ ప్రకారం ఎవరి వాటా వారికి ఇస్తున్నట్లుగా ప్రమోషన్ రిక్రూట్‌మెంట్‌లో కూడా ఉన్న ఖాళీల నుండి ఎవరి వాటా వారికి ఇవ్వాలన్నారు. ఎన్‌సిఈఆర్‌టీ నార్మ్స్ ఆధారంగా సుప్రీంకోర్టు తీర్పుకు లోబడి టెట్ క్వాలిఫై అయిన ఉపాధ్యాయులకు మాత్రమే పదోన్న తులు కల్పించాలనే డిమాండ్‌లతో వినతి పత్రం ఇచ్చినట్టు తెలిపారు.

5-8pg10 VJA 12_5-8pg10.qxd 8/5/2025 12:12 AM Page 1



# ఉత్కంఠ పోరులో.. టీమిండియా సంచలనం



## 6 రన్స్‌తో ఇంగ్లండ్ ఓటమి
## సిరీస్ 2-2తో సమం

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో జరిగిన ఐదో టెస్టులో టీమిండియా సంచలన విజయాన్ని నమోదు చేసింది. లండన్‌లోని ఓవల్ వేదికగా సోమవారం ఇంగ్లండ్‌తో జరిగిన ఐదో టెస్టు చివరి మ్యాచ్ ఉత్కంఠ పోరులో 6 పరుగుల తేడాతో టీమిండియా హ్యాట్రిక్ విక్టరీ కొట్టింది. దీంతో ఐదు మ్యాచ్‌ల అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీని 2-2తో భారత్ సమంచేసింది. 374 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ 367 పరుగులకు ఆలౌట్ అయింది. ఆఖరి రోజు ఆటలో భారత్ స్టార్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్ అద్భుతంచేశాడు. ఇంగ్లండ్ విజయానికి 35 పరుగులు, 3 వికెట్లు అవసరం కాగా, సిరాజ్ 3వికెట్లు పడగొట్టి ఇంగ్లండ్ పతనాన్ని శాసించాడు. ఓవరాల్‌గా సిరాజ్ 5 వికెట్లుతో చెలరేగాడు. అతడితో పాటు, ప్రసిద్ధ్ కృష్ణ 4 వికెట్లతో సత్తాచాటాడు. ఇంగ్లండ్ బ్యాటర్లలో జో రూట్ (105), హ్యారీ బ్రూక్ (111) అద్భుతమైన సెంచరీతో రాణించారు. ఓ దశలో వీరిద్దరూ తమ జట్టును సునయాసంగా గెలిపించేలా కన్పించారు. కానీ ప్రత్యర్థి జట్టు వరుస క్రమంలో వికెట్లు కోల్పోవడంతో కథ తారుమారైంది.

ఇంగ్లండ్ ఓటమిపాలవ్వడంతో రూట్, బ్రూక్ సెంచరీలు వృధాఅయ్యాయి.కాగా తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 224 పరుగులకు ఆలౌట్ కాగా, ఇంగ్లండ్ తమ మొదటిఇన్నింగ్స్‌ను 247 పరుగులకు ముగించింది. ఆ తర్వాత సెకండ్ ఇన్నింగ్స్‌లో మాత్రం భారత్ అదరగొట్టింది. యశస్వి జైస్వాల్ (118) సెంచరీ, ఆకాష్ దీప్ (66), రవీంద్ర జడేజా (53), వాషింగ్టన్ సుందర్ (53) అర్థ సెంచరీలతో చెలరేగడంతో భారత్ 396పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో ఇంగ్లండ్‌కు 374 పరుగుల లక్ష్యాన్ని భారత్ నిర్దేశించింది. ఈ భారీ లక్ష్యాన్ని ఇంగ్లండ్ జట్టు ఛేదించడంలో చదికలపడింది. కాగా సిరీస్ డ్రా గా ముగియడంతో ట్రోఫీ ఇంగ్లాండ్‌లోనే ఉంటుందా లేదా టీం ఇండియాతో కలిసి భారత్‌కు వస్తుందా అనేది ప్రశ్న. సిరీస్ డ్రా అయినప్పుడు, చివరిసారి ఈ ట్రోఫీని గెలుచుకున్న జట్టుకు ట్రోఫీని అందజేస్తారు. భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య జరిగిన అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీని గతంలో పటౌడి ట్రోఫీ అని పిలిచేవారు. ఈ సిరీస్ చివరిసారిగా 2021-22 సంవత్సరంలో జరిగింది. అప్పుడు డ్రాగా ముగిసింది. గతంలో ఈ సిరీస్ 2018లో జరిగింది. అప్పుడు ఇంగ్లాండ్ 4-1తో గెలిచింది. అప్పటి నుంచి ఈ ట్రోఫీ ఇంగ్లాండ్ వద్దే ఉంది. ఈసారి కూడా సిరీస్ డ్రా కావడంతో అది ఇంగ్లాండ్ వద్దనే ఉంటుంది.




# ట్రోఫీ విజేతగా రామ్-అనిరుధ్
## భారత్ ద్వయానికి తొలి టైటిల్

**న్యూఢిల్లీ:** టెన్నిస్ లెక్సింగ్టన్ ఛాలెంజర్-2025, డబుల్స్‌టైటిల్‌ను భారత టెన్నిస్ ఆటగాళ్ళు రామ్ కుమార్- అనిరుధ్ చంద్రశేఖర్ గెలుచుకున్నారు. ఈ భారత్ ద్వయం యు హ్సియో హ్సు-రే హో హువాంగ్‌లను ఓడించి తమ తొలి ఎటిపి ఛాలెంజర్ ట్రోఫీని కైవసం చేసుకుంది. కెంటుకీలో సోమవారం జరిగిన ఈ టోర్నమెంట్‌లో భాగంగా ఫైనల్‌లో రెండవ సీడ్‌గా నిలిచిన ఈ భారత జంట చైనీస్ తైపీ ద్వయం యు హ్సియో హ్సు మరియు రే హో హువాంగ్‌లను వరుస సెట్లలో 6-4, 6-4 తేడాతో ఓడించి ఛాంపియన్ షిప్‌ను కైవసం చేసుకుంది. రామ్-అనిరుధ్ ఒక్క సర్వీస్ గేమ్‌ను కూడా వదలలేదు. ప్రతి సెట్‌లో ఒకే ఒక్క సర్వీస్ బ్రేక్‌తో, వారు కేవలం 68 నిమిషాల్లో పోటీని ముగించారు.

ఈ విజయం రామ్‌కు 11వ ఎటిపి ఛాలెంజర్ డబుల్స్ టైటిల్. ఈ విజయంతో అనిరుధ్ తన 8వ ఛాలెంజర్ ట్రోఫీని అందుకున్నాడు. డబుల్స్ ఆటగాడు రామ్‌కుమార్, సాకేత్ మైనేనితో కలిసి హాంగ్‌జౌలో జరిగిన 2023 ఆసియా క్రీడల్లో పురుషుల డబుల్స్‌లో రజతం కూడా గెలుచుకున్నాడు. అలాగే రెండు ఎటిపి 250 టైటిళ్లను 2022లో రోహన్ బోపన్నతో కలిసి గెలిచాడు. ఇక లెక్సింగ్టన్‌డ్రాలో భారత ద్వయం కొలంబి యన్లకు చెందిన నికోలస్ మెజియా-క్రిస్టియన్ రోడ్రిగ్జ్‌పై 6-3,6-2 తేడాతో విజయం సాధించారు. క్వార్టర్‌ఫైనల్స్‌లో, అమెరికన్ వైల్డ్‌కార్డ్‌లు జాచరీ ఫుచ్స్-వాలీథేన్‌లను 7-6(5), 6-3 తేడాతో ఓడిం చారు. అమెరికాకు చెందిన ప్రణవ్-ఆస్ట్రేలియాకు చెందిన పియర్సన్‌తో జరిగిన సెమీ ఫైనల్స్‌లో భారత జట్టు మ్యాచ్ టైబ్రేక్‌లో తమ పట్టుదలను నిలుపుకుని, 7-6(3),4-6,10-3తేడాతో గెలిచి ఫైనల్‌కు చేరుకుంది.

## పురుషుల ట్రిపుల్ జంప్‌లో..
# అబ్దుల్లాకు స్వర్ణం



**న్యూఢిల్లీ:** పురుషుల ట్రిపుల్ జంప్‌లో భారత్ అథ్లెట్ అబ్దుల్లా అబూబకర్ అద్భుత ప్రదర్శన చేశాడు. కజకిస్తాన్‌లోని అల్మట్టిలో సోమవారం జరిగిన 2025 కోసానోవ్ మెమోరియల్‌లో పురుషుల ట్రిపుల్ జంప్‌లో భారతదేశానికి చెందిన అబ్దుల్లా అబూబకర్ స్వర్ణం సాధించాడు. వరల్డ్ అథ్లెటిక్స్ కాంటినెంటల్ టూర్ కాంస్య స్థాయి ఈవెంట్‌లో పోటీ పడుతున్న అబూబకర్ తన మూడవ ప్రయత్నంతో పోడియంపై అగ్రస్థానంలో నిలిచేందుకు 16.08 మీటర్ల ఉత్తమ ప్రయత్నాన్ని నమోదు చేశాడు. 2025 ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌కు ప్రత్యక్ష అర్హత కోసం పోటీ పడుతున్న అబూబకర్‌కు ఇది స్వల్ప విజయం. రెండవ మరియు మూడవ స్థానాల్లో నిలిచిన దక్షి ణ కొరియన్లు యు గ్యుమిన్, కిమ్ జాంగ్వా ఇద్దరూ 16.07 మీటర్ల ఉత్తమ ప్రయత్నాన్ని నమోదు చేశారు, ఇది అబూబకర్ బంగారు పతకం గెలుచుకున్న లీపుకు కేవలం 1 సెం.మీ. దూరంలో ఉంది. యు మరియు కిమ్ వరుసగా వారి మొదటి మరియు రెండవ ప్రయత్నాలలో వారి ఉత్తమ జంప్‌లను నమోదు చేయగా, అబూబాకర్ తన మూడవ ప్రయత్నంతో మాత్రమే తన ఉత్తమ ప్రదర్శనను సాధించాడు. భారత ఆటగాడు తన మొదటి ప్రయత్నాన్ని ఫౌల్ చేశాడు మరియు అతని రెండవ ప్రయత్నానికి 15.94 మీటర్ల దూరం నమోదు చేశాడు. మూడవ రౌండ్‌లో పోటీలో ముందంజ వేసిన తర్వాత, అబూబకర్ తన నాలుగో ప్రయత్నాన్ని దాటవేసాడు. ఆ తర్వాత తన చివరి రెండు ప్రయత్నాలను కూడా ఫౌల్ చేశాడు. అదే మీట్‌లో పురుషుల ఇక లాంగ్ జంప్‌లో మురళీ శ్రీశంకర్ స్వర్ణం సాధించిన ఒక రోజు తర్వాత, కోసనోవ్ మెమోరియల్‌లో అబూబకర్ స్వర్ణం గెలుచుకున్నాడు.




## డ్యూరాండ్ కప్‌లో.. అగ్రస్థానంలో నామ్‌ధారి ఎఫ్‌సి

**న్యూఢిల్లీ:** ఒక గోల్ వెనుకబడిన నామ్‌ధారి ఫుట్‌బాల్ క్లబ్ (ఎఫ్‌సి) తిరిగి 134వ డ్యూరాండ్ కప్‌లో తమ విజయ పరుగును కొనసాగించింది. వివైబికెలో జరిగిన కీలకమైన గ్రూప్ ఎ పోరులో భారత వైమానిక దళ ఫుట్‌బాల్ జట్టుపై 4-2 తేడాతో విజయం సాధించింది. సామ్యూల్ 7వనిమిషంలో ఎయిర్‌మెన్‌కోసం స్కోరింగ్‌ను ప్రారంభించాడు. కానీ లీగ్ జట్టు క్లెడ్సన్ దసిల్వా (పెనాల్టీ, 37), అమన్‌దీప్ సింగ్ (45), ధర్మప్రీత్ సింగ్ (60), ప్రత్యామ్నాయ ఆటగాడు సీలెంతాంగ్ లోట్జెమ్ (74) రెండవ అర్ధభాగంలో గోల్స్ చేయడం ద్వారా మూడు పాయింట్లను సాధించింది. 78వ నిమిషంలో సంకిత్ చివరిగోల్ చేసినప్పటికీ, ఎయిర్‌మెన్ తిరిగి విజయం సాధించలేక పోయింది. రెండు జట్లు 4-4-2 ఫార్మేషన్‌లో దాడి చేసే ఉద్దేశ్యంతో బరిలోకి దిగాయి. భారత వైమానిక దళ కోచ్ ప్రియదర్శన్ అనుభవజ్ఞులైన సౌరవ్‌సాధుఖాన్, అమన్‌ఖాన్‌పై ఆధారపడ్డాడు. అయితే నామ్‌ధారి ఫుట్‌బాల్ క్లబ్‌ప్రధాన కోచ్ హర్‌ప్రీత్ సింగ్ బ్రెజిలియన్ స్ట్రైకర్ క్లెడ్సన్ దసిల్వా మరియు వింగర్ భూపిందర్ సింగ్ నేతృత్వంలో బలమైన 11ను రంగంలోకి దించాడు. సౌరవ్ ఇచ్చిన క్రాస్ తర్వాత మిడ్‌ఫీల్డర్ సామ్యూల్ బంతిని సద్వినియోగం చేసుకున్న 7వ నిమిషంలో ఎయిర్‌మెన్‌జట్టు మొదటగాస్కోరు చేసింది. నామ్ధారి వరుస దాడులతో 12వ, 35వ నిమిషాల్లో దసిల్వా రెండు స్పష్టమైన అవకాశాలను కోల్పోయాడు. 37వ నిమిషంలో డిఫెండర్ లామిన్ మోరోను అమన్ ఖాన్ బాక్స్‌లోపల ఫౌల్‌చేయడంతో వారిపట్టుదల ఫలించింది. దసిల్వా ముందుకు వచ్చి పెనాల్టీ కొట్టి స్కోరును సమం చేశాడు. 45వ నిమిషంలో, జస్కరన్‌ప్రీత్ సింగ్ చేసిన లాంగ్ త్రోఇన్‌ను అమన్‌దీప్ బాక్స్‌లోకి కొట్టగా, ఎయిర్ ఫోర్స్ డిఫెన్స్ దానిని అంచనా వేయలేకపోవడంతో నామ్‌ధారికి 2-1ఆధిక్యంలభించింది. 60వ నిమిషంలో ధరమ్‌ప్రీత్ 3-1కిపెంచాడు. 73వ నిమిషంలో దసిల్వా ఎయిర్‌మెన్ డిఫెన్స్‌ను ఛేదించి, బంతిని సమీప పోస్ట్‌లోకి కొట్టి 4-1తో స్కోరును సాధించాడు. నామ్ధారి విజయంతో రెండుమ్యాచ్‌ల్లో ఆరు పాయింట్లతో గ్రూప్ సునాయాసంగా అగ్రస్థానంలో నిలిచింది.

## కెనడియన్ ఓపెన్‌లో.. నెం.1 సీడ్
# గౌఫ్ సంచలన ఓటమి





**న్యూఢిల్లీ:** కెనడియన్ ఓపెన్-2025లో ప్రపంచ నెంబర్ 1 కోకో గౌఫ్ సంచలన ఓటమిని చవిచూసింది.విక్టోరియా ఎంబోకో ఓమ్నియం బాంక్ నేషనల్‌లో 6-1, 6-4 తేడాతో గౌఫ్‌ను ఓడించి సోమవారం క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకుంది. రెండవ రౌండ్ మ్యాచ్‌లో గౌఫ్‌ను మూడు సెట్లకు నెట్టింది. ఎంబోకో అపారమైన సమతుల్యతను ప్రదర్శించింది. గౌఫ్‌పై బ్రేక్ పాయింట్లను మార్చు కుంటూ, ఐదు బ్రేక్ పాయింట్లను కాపాడుకోగలిగింది. మూడు సంవత్సరాల క్రితం గౌఫ్ తర్వాత ఇక్కడ ఎలైట్ ఎనిమిదో స్థానంలో నిలిచిన అతి పిన్న వయస్కురాలుగా నిలిచింది. 2006లో స్టెఫానీ దుబోయిస్ తర్వాత కెనడియన్ ఓపెన్‌లో టాప్ సీడ్‌ను ఓడించిన ఓపెన్ ఎరాలో ఎంబోకో రెండవ వైల్డ్ కార్డ్ మాత్రమే. 2009లో ఫార్మాట్ ప్రవేశపెట్టినప్పటి నుండి డబ్ల్యూటిఎ 1000 ఈవెంట్‌లో టాప్ సీడ్‌ను ఓడించిన ఐదవ అతి పిన్న వయస్కురాలు కావడం విశేషం. పిఐఎఫ్ డబ్ల్యూటిఎ ర్యాంకింగ్స్‌లో 333వ స్థానంతో ఈ సీజన్‌ను ప్రారంభించిన ఎంబోకో, ఇప్పుడు గౌఫ్‌పై విజయంతో 53వ స్థానానికి చేరింది. ఇక మరో క్వార్టర్ ఫైనల్లో 24వ సీడ్ మార్తా కోస్ట్యుక్, 3వ సీడ్ ఎలెనా రైబాకినా కోస్ట్యుక్ 2 గంటల 35 నిమిషాల పాటు సాగిన మారథాన్‌లో 28వ సీడ్ మెక్‌కార్ట్నీ కెస్లర్‌ను 5-7, 6-3, 6-3 తేడాతో ఓడించారు. ఇదే మ్యాచ్‌లో రైబాకినా 30వ ర్యాంకర్ దయానా యాస్ట్రెంస్కాను 5-7, 6-2, 7-5 తేడాతో ఓడించారు.

# ట్రంప్ సుంకాలు భారత్ ఆర్థిక వృద్ధికి ఎఫెక్ట్!

**ముంబై, ఆగస్టు 4:** అమెరికా సుంకాలు ప్రకటించిన తర్వాత భారత్ జిడిపి తగ్గుతుందని గ్లోబల్ రేటింగ్స్, బ్రోకరేజి సంస్థలు అంచనాలు వేస్తున్నాయి. ఈ నెల నుంచే 25శాతం సుంకాలువిధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించడంతో ఈ ప్రభావం జిడిపి వృద్ధిపై పడుతుందని గ్లోబల్ బ్రోకరేజి సంస్థ గోల్డ్‌మాన్ శాక్స్ అంచనా వేసింది. ప్రపంచంలోనే అత్యధిక దిగుమతి సుంకాలు వేసే దేశం భారత్ అని, ఇకపై రష్యా ఇంధనం ముడిచమురు కొనుగోలు చేస్తే మరింతగా పెనాల్టీలు ఉంటాయని కూడా ట్రంప్ హెచ్చరించిన సంగతి తెలిసిందే. అయితే బ్రోకరేజి సంస్థలు మాత్రం తుదిదశలో టారిఫ్ కొంత తగ్గవచ్చని 15నుంచి 20శాతానికి ఉంటుందని అంచనా వేసారు. గోల్డ్‌మాన్ శాక్స్ భారత్ వాస్తవ జిడిపి వృద్ధి అంచనాలను 0.1 పర్సంటేజి పాయింట్ తగ్గుతుందని ఈ కేలండర్ సంవత్సరంలో తగ్గుదల కేవలం ట్రంప్ సుంకాల ఫలితమేనని పేర్కొంది. అలాగే 2026 కేలండర్ సంవత్సరంలో 0.2 పర్సంటేజి పాయింట్లు, ఆ తర్వాత సంవత్సరాల్లో 6.5శాతం, 6.4శాతం చొప్పున తగ్గుతుందని వెల్లడించింది. గ్రామీణ వినియోగం కొంత మేర స్థిరంగా ఉందని, వ్యవసాయ కార్యకలాపాలు పటిష్టంగా ఉన్నాయని, వేసవి పంటలసాగు నాట్లు పడుతున్నాయని, దీనివల్ల ఆహార ద్రవ్యోల్బణం తగ్గుతుందని ప్రకటించింది. ఇక సేవలరంగ పిఎంఐ పటిష్టంగా ఉందని, ఎయిర్ ప్యాసింజర్ ట్రాఫిక్ వృద్ధి కొంతమేర తగ్గుతుందని అంచనా వేసింది. ట్యారిఫ్ సంబంధిత అనిశ్చితితోపాటు ద్రవ్యోల్బణం కూడా ఒకింత కారణం అవుతుందని గోల్డ్‌మాన్ శాక్స్ వెల్లడించింది. ఆర్‌బిఐ రెపోరేట్లు మరో 25 బేసిస్ పాయింట్లు కోత విధించే అవకాశం ఉందని, ఆగస్టు భేటీలో ఆర్బీఐ యధాతథ స్థితిని ప్రకటించవచ్చన్న అంచనాలు కూడా ఉన్నాయని తెలిపింది. ద్రవ్యోల్బణం ఆధారంగా రెపోరేట్లు తగ్గిస్తే కొంతమేర వృద్ధికి దోహదకారి అవుతుందని తేలింది. అలాగే ద్రవ్యోల్బణం పరంగా కూడా గోల్డ్‌మాన్ శాక్స్ 0.2శాతం పర్సంటేజి పాయింట్లు తగ్గవచ్చిని, వార్షికపద్ధతిలో అయితే 3శాతం రావచ్చన్న అంచనాలు వేస్తోంది. కూరగాయల ధరలు తగ్గితే ద్రవ్యోల్బణం కొంతమేర మారుతుందన్నది తెలిసిందే. ఆహార ద్రవ్యోల్బణం, ఇంధన ధరలు, కూరగాయల ధరలు వంటివి తగ్గితే గ్రామీణ ప్రాంతాల్లో వినిమయ ఖర్చు తగ్గడం ద్వారా పొదుపుపెరిగి జిడిపి వాటా పెరిగేందుకు దోహదంచేస్తుందని అంచనావేస్తున్నారు. ఆగస్టు సమావేశంలో ఆర్బీఐ యధాతథ స్థితిలో ఉండవచ్చని జూన్ సమీక్షనాటికి 50 బేసిస్‌పాయింట్లు తగ్గించినందున మరింతగా తగ్గించేందుకు ఆర్బీఐ ఆసక్తి చూపించక పోవచ్చని గోల్డ్‌మాన్‌శాక్స్ అంచనా.




# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 4:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, మెటల్, ఐటి, ఆటో స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. ముఖ్యంగా జూలై నెలకు సంబంధించి అమెరికా జాబ్స్ డేటా ఊహించిన దాని కంటే తక్కువగా వచ్చింది. దీంతో అమెరికా ఫెడ్ సెప్టెంబర్‌లో వడ్డీ రేట్లలో కోత విధిస్తుందన్న అంచనాలు దేశీయ మార్కెట్లలో జోష్ నింపాయి. అమెరికాలో వడ్డీ రేట్లు తగ్గితే ఆ మేర అక్కడి బాండ్లపై రాబడి తగ్గడంతో పాటు డాలర్ కూడా బలహీన పడుతుంది. ఇది భారత్ వంటి వర్ధమాన మార్కెట్లకు లాభించే అంశం. కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.4.5 లక్షల కోట్లు పెరిగి రూ.449 లక్షల కోట్లకు చేరింది. చివరికి సెన్సెక్స్ 418.81 పాయింట్లు పెరిగి 81,018.72 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 157.40 పాయింట్లు పెరిగి 24,722.75 పాయింట్ల వద్ద నిలిచింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లు లాభాల్లో ముగిసాయి. టాటా స్టీల్ బిఇఎల్, అదానీ పోర్ట్స్, టెక్ మహీంద్రా, టిసిఎల్ వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి.





# జుకర్‌బర్గ్‌పై మస్క్ ఘాటు వ్యాఖ్యలు..

**వాషింగ్టన్, ఆగస్టు 4:** మెటా వంటి కంపెనీలు ప్రపంచవ్యాప్తంగా జరుపుతున్న టాలెంట్ వార్‌పై ఎలాన్ మస్క్ మౌనం వీడారు. సూపర్ ఇంటెలిజెన్స్ ల్యాబ్స్ ఏర్పాటు కోసం మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్ ఎఐ టాలెంట్‌వార్‌ను ప్రారంభించారు. దాదాపు చాలా టాప్ టెక్నాలజీ కంపెనీల నుంచి ఉన్నతస్థాయి ఉద్యోగులను మెటాలో నియమించుకుం టున్నారు. అందుకోసం భారీగా వేతన ప్యాకేజీలు ప్రకటిస్తున్నారు. దీనిపై ఎలాన్ మస్క్ తాజాగా వ్యాఖ్యలు చేశారు. ఎక్స్ ఎఐలో చేరిన మెటా ఇంజినీర్లను ఉద్దేశించి ఎలాన్ మస్క్ మాట్లాడుతూ, కంపెనీ ఎఐ స్టార్టప్ ఎక్స్ ఎఐలో చాలా మంది మెటా ఇంజినీర్లు చేరారు. అయితే మెటా మాదిరిగా కాకుండా, ఎక్స్ ఎఐ వారిని అనైతికంగా కంపెనీలో చేరడానికి భారీ వేతనాలు ఇవ్వడం లేదు. మెరుగైన నైపుణ్యం కలిగిన చాలా మంది మెటా ఇంజినీర్లు ఎక్స్ ఎఐలో చేరుతున్నారు. మెటా కంటే ఎక్స్ ఎఐకి చాలాఎక్కువ మార్కెట్‌కేపిటల్ వృద్ధి సామర్థ్యం ఉంది. హైపర్ మెరిట్ ఆధారంగా నియమకాలు చేపడుతున్నాం. భారీ ప్యాకేజీల ఆశ చూపడం లేదు' అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్‌ను అభివృద్ధి చేయడానికి ఉద్దేశించిన సూపర్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ (ఎంఎస్ఎల్) అనే కొత్త విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్ ఇప్పటికే ప్రకటించారు. ఈ విభాగంలో పనిచేసే మెటా ఎఐ మోడల్, ఉత్పత్తి బృందాలు ఫండమెంటల్ ఎఐరీసెర్చ్‌ను అభివృద్ధి చేస్తాయని చెప్పారు. ఎంఎస్ఎల్‌కింద కొత్త ల్యాబ్ తదుపరి తరం లార్జ్ ల్యాంగ్వేజ్ మోడళ్ల నిర్మాణంపై దృష్టిపెడుతుందని తెలిపారు.

# అనిల్ అంబానీ రుణదాతలకు ఇడి నోటీసులు!

**ముంబై, ఆగస్టు 4:** రిలయన్స్ గ్రూప్ అధిపతి అనిల్ అంబానీ కష్టాలు మరింత పెరిగాయి. ఇప్పటికే మనీలాండరింగ్ కేసులో ఆయన పాత్రపై దర్యాప్తు చేపట్టిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తాజాగా పలు బ్యాంకులకు నోటీసులు జారీ చేసి వివరాలను కోరింది. వీటిల్లో ఆయన కంపెనీలకు చెందిన రుణ మంజూరు పత్రాలు వంటివి ఉన్నాయి. మొత్తం 1213 బ్యాంకులకు దర్యాప్తు సంస్థ నుంచి నోటీసులు వెళ్లినట్లు తెలుస్తోంది. వీటిల్లో పబ్లిక్ సెక్టార్, ప్రైవేటు సెక్టార్ బ్యాంకులు ఉన్నాయి. ఇవి రిలయన్స్ హౌసింగ్ ఫైనాన్స్, రిలయన్స్ కమ్యూనికేషన్స్, రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ వంటి సంస్థలకు భారీగా అప్పులు ఇచ్చాయి. తాజాగా ఈడీ నోటీసులు అందుకొన్న జాబితాలో ఎస్‌బీఐ, యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యూకో బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, సింద్ బ్యాంక్ ఉన్నట్లు తెలిసింది. అనిల్ అంబానీ సంస్థలకు ఇచ్చిన అప్పుల్లో మొండి బకాయిలుగా మారిన కేసుల్లో కొందరు అధికారులకు ఈడీ నుంచి నోటీసులు వెళ్లాయి. వీరిని లోన్ క్లియరెన్స్‌లకు సంబంధించి అనుసరించిన ప్రాసెస్‌లను అడిగినట్లు తెలుస్తోంది. గత వారం రూ.3,000 కోట్ల రుణ మోసం కేసులో అనిల్ అంబానీ గ్రూప్‌తో సంబంధం ఉన్న పార్థసారధి బిస్వాల్‌ను అరెస్టు చేశారు. ఆయన బిస్వాల్ ట్రేడ్ లింక్ ప్రైవేట్ లిమిటెడ్‌కు ఎండీ. పీఎంఎల్‌ఏ చట్టాన్ని ఆయనపై ప్రయోగించారు. రిలయన్స్ పవర్ కోసం దాదాపు రూ.68.2 కోట్లకు తప్పుడు హామీ పత్రాలను అతడు సమర్పించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటు న్నాడు. యస్ బ్యాంక్ నుంచి రిలయన్స్ గ్రూప్ కంపెనీలకు లభించిన రూ.3,000 కోట్ల రుణంపై ఈడీ దర్యాప్తు జరుగుతోంది. ఇది 201719 మధ్యలో జారీ అయింది. ఈ కేసులో గత వారం కీలక పరిణమాలు చోటుచేసుకొన్నాయి. ఈనెల 5న తమ ఎదుట హాజరు కావాల్సిందిగా అనిల్‌కు ఈడీ సమన్లు జారీ చేసింది. ఆయన విదేశాలకు పారిపోకుండా లుకౌట్ సర్క్యులర్‌ను కూడా ఇచ్చింది. దిల్లీలోని ఈడీ ప్రధాన కార్యాలయంలో విచారణకు హాజరుకావాల్సి ఉంది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) కింద ఆయన వాంగ్మూలాన్ని నమోదుచేయనుంది. రిలయన్స్ గ్రూప్ కంపెనీలకు చెందిన కొంతమంది ఎగ్జిక్యూటివ్‌లకు కూడా రాబోయే రోజుల్లో సమన్లు జారీ చేయనున్నారు.



# ఎల్‌టిఐమైండ్‌ట్రీకి పాన్ 2.0 ప్రాజెక్ట్


**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** పాన్ 2.0 ప్రాజెక్ట్‌కు సంబంధించి కీలక ముందడుగు పడింది. ఈ ప్రాజెక్ట్ పనులను ప్రముఖ టెక్నాలజీ కన్సల్టింగ్, డిజిటల్ సొల్యూషన్స్ సంస్థ ఎల్‌టిఐమైండ్‌ట్రీకి ఆదాయపు పన్ను విభాగం అప్పగించింది. ఏడాదిన్నర తర్వాత పాన్ 2.0 సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ప్రాజెక్ట్‌లో భాగంగా పాన్, ట్యాన్ అలాట్‌మెంట్, అప్‌డేట్స్/కరెక్షన్లు, ఆధార్-పాన్ లింకింగ్, ఆన్‌లైన్ పాన్ వ్యాలిడేషన్ వంటి సేవలు ఒకేచోట లభించనున్నాయి. దీనికి సంబంధించి వివిధ పోర్టళ్లు ఏకీకృతం చేయనున్నారు. ప్రస్తుతం మూడు వేర్వేరు పోర్టళ్లు ఉన్నాయి. శాశ్వత ఖాతా సంఖ్య (పాన్)ను ప్రభుత్వ ఏజెన్సీలకు చెందిన అన్ని డిజిటల్ వ్యవస్థల్లో 'సాధారణ వ్యాపార గుర్తింపు'గా చేసేందుకు రూ.1,435 కోట్లతో పాన్ 2.0 ప్రాజెక్ట్‌ను కేంద్రం గతేడాది ప్రకటించిన విషయం విదితమే. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలోని ఆర్థిక వ్యవహారాలపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ సంఘం ఈ ప్రాజెక్ట్‌కు ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్ట్ చేపట్టేందుకు వివిధ కంపెనీలు పోటీపడగా, ఎల్‌టిఐ మైండ్‌ట్రీ విజయవంతమైన బిడ్డర్‌గా నిలిచింది.




# వాణిజ్యం

## భారత్‌లో 'విన్‌ఫాస్ట్' ప్లాంట్

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** వియత్నాం ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థ విన్‌ఫాస్ట్ భారత్ మార్కెట్లో దూకుడుగా వ్యవహరిస్తోంది. వారం రోజుల క్రితమే మనదేశంలో మొదటి షోరూమ్‌ను ఏర్పాటు చేసిన కంపెనీ సోమవారం తన తొలి తయారీ ప్లాంట్‌ను ప్రారంభించింది. తమిళనాడులో తూత్తుకుడిలో రూ.16వేల కోట్లతో దీన్ని మొదలుపెట్టింది. ఇది ప్రపంచంలోనే కంపెనీకి చెందిన మూడో ప్లాంట్ కావడం విశేషం. ప్రారంభంలో ఈ ప్లాంట్ నుంచి విన్‌ఫాస్ట్ ప్రీమియం ఎస్‌యువి మోడళ్ల విఎఫ్7, విఎఫ్6 అసెంబుల్ చేయనున్నారు. మొదటి సంవత్సరంలో 50వేల కార్లను, మార్కెట్ డిమాండ్ ఆధారంగా యేటా 1.50 లక్షల యూనిట్లను తయారు చేయాలని భావిస్తున్నట్లు విన్‌ఫాస్ట్ ఆసియా సిఇఒ ఫామ్ సాన్ చౌ అన్నారు. ప్రపంచ ఈవీ పరిశ్రమ భవిష్యత్తులో ఈ ప్లాంటు కీలకపాత్ర పోషిస్తుందని ఆశిస్తున్నాం. తూత్తుకుడిలోని ప్లాంటు అధునాతన ఆటోమేషన్, టెక్నాలజీ ద్వారా ప్రపంచ స్థాయి ప్రమాణాలతో సిద్ధంగా ఉంది. భారత వినియోగదారులకు అధిక-నాణ్యత, పోటీ ధరలకు ఎలక్ట్రిక్ వాహనాలను అందించే లక్ష్యంతో ఉన్నామని సాన్ చౌ తెలిపారు. పూర్తి సామర్థ్యంతో పనిచేస్తే ఈ ప్లాంటు 3000-3,500 ప్రత్యక్ష ఉద్యోగాలను, సరఫరాలో పరోక్షంగా మరెంతో మందికి ఉపాధిని కల్పిస్తుంది. మరోవైపు తూత్తుకుడి ప్లాంటుతో పాటు దక్షిణాదిన మరో తయారీ యూనిట్ ఏర్పాటుకోసం విన్‌ఫాస్ట్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతోంది. మరింత విస్తరణ ప్రణాళికలో భాగంగా తమిళనాడుతో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోనూ ప్లాంటు ఉండాలని భావిస్తునామని సాన్ చౌ చెప్పారు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చలు జరుపుతున్నాం. మౌలిక సదుపాయాలు, ఇతర అంశాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14